ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
విశాఖపట్నం
జిల్లా వార్తలు
శుక్రవారం 5 డిసెంబరు 2025







మన్యం బిడ్డ కరుణకుమారికి సత్కారం



అంధ మహిళల టీ20 వరల్డ్ కప్ సాధించిన భారత్ జట్టులో సభ్యురాలైన మన్యం బాలిక కరుణకుమారిని గురువారం కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సత్కరించారు. రూ.లక్ష చెక్‌ను, రాష్ట్రపతి పంపిన జ్ఞాపికను అందజేశారు. అంతకుముందు ఆమెను కలెక్టరేట్ వరకూ ఓపెన్ టాప్ వాహనంలో ఊరేగింపుగా తీసుకువెళ్లారు. -వివరాలు 8లో



విమానాశ్రయంలో సౌతాఫ్రికా ఆటగాడు క్వింటాన్ డీకాక్

నగరానికి క్రికెటర్లు

- నేడు ప్రాక్టీస్
- వన్డే మ్యాచ్ రేపు

విశాఖపట్నం స్పోర్ట్స్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో శనివారం జరగనున్న వన్డే మ్యాచ్‌లో తలపడనున్న భారత్, దక్షిణాఫ్రికా జట్ల ఆటగాళ్లు రాయ్‌పూర్ నుంచి ప్రత్యేక విమానంలో గురువారం సాయంత్రం నగరానికి చేరుకున్నారు. విమానాశ్రయం నుంచి ప్రత్యేక బస్సుల్లో రాడిసన్ బ్లూ హోటల్‌కు వెళ్లారు. శుక్రవారం ఏసీఏ-వీడీసీఏ స్టేడియం సాధన చేయనున్నారు.

విమానాశ్రయంలో భారత జట్టు ఆటగాళ్లు రోహిత్‌శర్మ, విరాట్ కోహ్లి

ఉక్కుకు తొలగని చిక్కులు

ఏడాది నుంచి ఇన్‌చార్జి సీఎండీతోనే కాలక్షేపం

ఇష్టారాజ్యంగా నిర్ణయాలు...

- స్థానిక ప్రజా ప్రతినిధుల సూచనలు బేఖాతరు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జోక్యానికి పలువురి విజ్ఞప్తి
- పర్సనల్, ఆపరేషన్స్, ఫైనాన్స్ డైరెక్టర్ పోస్టులు ఖాళీ
- పూర్తిస్థాయి సీఎండీని నియమించడంతోపాటు ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్న ప్రజా ప్రతినిధులు



విశాఖపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): **స్టీల్ ప్లాంటు విషయంలో కేంద్రం సరైన నిర్ణయాలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్లాంటుకు సుమారు రూ.12 వేల కోట్ల సాయం చేసిన కేంద్రం పూర్తిస్థాయి సీఎండీని నియమించకుండా ఇన్‌చార్జి సీఎండీతో ఏడాది నుంచి ప్లాంటును నడుపుతోంది.**

పర్సనల్, ఆపరేషన్లు, కమర్షియల్, ప్రాజెక్టులు, ఫైనాన్స్ విభాగాలకు ఐదుగురు డైరెక్టర్లు ఉండాలి. కానీ ఇక్కడ ఇద్దరే ఉన్నారు. పర్సనల్ డైరెక్టర్ పోస్టు ఖాళీగా ఉంది. ఆపరేషన్ల డైరెక్టర్ లేరు. ఆర్థిక ఇబ్బందులో ఉన్న సంస్థను గాడిలో పెట్టాల్సిన ఫైనాన్స్ డైరెక్టర్ కూడా లేరు. కమర్షియల్ డైరెక్టర్‌కే ప్రాజెక్టు విభాగం అదనంగా ఇప్పించారు. ఇది నిబంధనలకు విరుద్ధమైనా కొనసాగిస్తున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్టీల్‌ప్లాంటును గాడిలో పెట్టాలని, లాభాల బాటలోకి తీసుకురావాలని భారీసాయం చేశాయి. కానీ ఆ నిధులు సక్రమంగా సద్వినియోగం కావడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. అవసరానికి మించి భారీగా రా మెటీరియల్ ఆర్డర్ పెడుతున్నారని కార్మిక సంఘాలు విమర్శిస్తున్నాయి. ఈ క్రమంలో నాణ్యత లేని కోక్ వినియోగించడం వల్ల వైజాగ్ స్టీల్ ఉత్పత్తుల్లో ప్రమాణాలు తగ్గిపోయి, కంపెనీలకు వెళ్లిన సరకు వెనక్కి తిరిగి వస్తోంది. స్టీల్ ఉత్పత్తుల నాణ్యతను పరిశీలించాల్సిన క్వాలిటీ కంట్రోల్ హెడ్ పోస్టు కూడా చాలాకాలంగా ఖాళీగా ఉంది. దానిని కూడా భర్తీ చేయడం లేదు. ముఖ్యమైన, కీలకమైన అధికారులను నియమించడంలో ... మిగతా 6వ పేజీలో

కాంట్రాక్టర్లతో అండర్ స్టాండింగ్!

వివాదాస్పదంగా స్టాండింగ్ కమిటీ తీరు

బిల్లుల చెల్లింపునకు 12 శాతం కమీషన్ డిమాండ్ చేస్తున్నట్టు కొందరు సభ్యులపై ఆరోపణలు

- రేపు జరగనున్న సమావేశం అజెండాలో 257 అంశాలు
- ఓ కాంట్రాక్టర్ నుంచి సభ్యురాలి భర్త రూ.14 లక్షలు తీసుకున్నట్టు జీవీఎంసీలో ప్రచారం



విశాఖపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): **జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ తీరు వివాదాస్పదమవుతోంది. కమిటీ ఆమోదం పొందాల్సిన బిల్లులు, ఆశీలు వసూలు టెండర్లు అప్పగింత కోసం కొందరు సభ్యులు భారీగా కమీషన్లు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వైసీపీ హయాంలో మొదటి ఏడాది రెండు శాతం, తర్వాత రెండేళ్లు నాలుగు శాతం కమీషన్లు వసూలుచేస్తే, ఇప్పుడు ఏకంగా 12 శాతానికి పెంచేశారని కాంట్రాక్టర్లు గగ్గోలు పెడుతున్నారు.**

జీవీఎంసీ పరిధిలో రూ.50 లక్షలలోపు విలువైన పనులకు టెండర్లు పిలిచేందుకు అనుమతి ఇవ్వడం, ఆయా పనులు పూర్తయితే బిల్లు చెల్లింపునకు ఆమోదం తెలపడం, ఉద్యోగుల సర్వీసు మేటర్లకు సంబంధించిన అంశాలను అనుమతించడం, మార్కెట్లు, రోడ్డు మార్జిన్లలో ఆశీలు వసూలు, ఖాళీగా ఉన్న దుకాణాలకు వేలం నిర్వహించడం వంటి వాటికి స్టాండింగ్ కమిటీ ఆమోదం తప్పనిసరి. ఆయా అంశాలను ఆమోదించేందుకు స్టాండింగ్ కమిటీ పేరుతో కొందరు సభ్యులు వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నెల ఆరున జరగబోయే స్టాండింగ్ కమిటీ సమావేశానికి 257 అంశాలతో అజెండా తయారుచేశారు. అందులో కొన్ని మినహా మిగిలిన అంశాలన్నీ యోగాంధ్ర కార్యక్రమం కోసం చేసిన ఏర్పాట్లు, అభివృద్ధి పనులు నిర్వహించిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు, జీవీఎంసీ స్థలాలు, దుకాణాలను అద్దెకు కేటాయించడం, పారిశుధ్య నిర్వహణ కోసం తాత్కాలిక ప్రాతిపదికన నియమించిన కార్మికులకు జీతాల చెల్లింపునకు సంబంధించిన అంశాలు ఉన్నాయి. ఆయా అంశాలను ఆమోదించడం వల్ల కాంట్రాక్టర్లకు మేలు జరుగుతుంది కాబట్టి, తమ సంగతి ... మిగతా 6వ పేజీలో

కనకమ్మకు విశేష పూజలు



మార్గశిర మాసం రెండో గురువారం సందర్భంగా కనకమహాలక్ష్మి అమ్మవారికి విశేష పూజలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

ఆరు ఇండిగో విమాన సర్వీసులు రద్దు

గోపాలపట్నం (విశాఖపట్నం), డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): దేశంలోని పలు ప్రాంతాల నుంచి గురువారం విశాఖపట్నం రావాల్సిన ఆరు ఇండిగో విమాన సర్వీసులను సాంకేతిక కారణాలతో రద్దు చేశారు. వీటిలో హైదరాబాద్-విశాఖ-హైదరాబాద్, బెంగళూరు-విశాఖ-బెంగళూరు, చెన్నై-విశాఖ-ముంబై, బెంగళూరు-విశాఖ-బెంగళూరు, కోల్‌కత్తా-విశాఖ-కోల్‌కత్తా, ఢిల్లీ-విశాఖ-ఢిల్లీ విమాన సర్వీసులు ఉన్నాయని విమానాశ్రయ అధికారులు తెలిపారు.

అమరవీరులకు నివాళి



అమరవీరులకు నివాళులర్పిస్తున్న ఈఎన్‌సీ చీఫ్ సంజయ్ భల్లా

విశాఖపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): నేవీ దినోత్సవం సందర్భంగా గురువారం బీచ్‌రోడ్డులోని 'విక్టరీ ఎట్ సీ' వద్ద అమరవీరులకు తూర్పు నౌకాదళం చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా, కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీలు వేర్వేరుగా నివాళులు అర్పించారు. పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో ప్రాణాలకు తెగించి పోరాడి దేశానికి విజయం చేకూర్చిన వీరుల త్యాగాన్ని, సాహసాన్ని గుర్తుచేసుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహించారు.

ప్రజలకు చేరువగా పంచాయతీరాజ్ సేవలు

డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయ ప్రారంభోత్సవంలో కలెక్టర్ ఎం.ఎన్.హరేందిరప్రసాద్

- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై పెరగనున్న పర్యవేక్షణ




జోన్-4 కార్యాలయంలో విశాఖ డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, కలెక్టర్ హరేంధిర ప్రసాద్


విశాఖపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): **డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాల (డీడీవో) ఏర్పాటు ద్వారా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పాలన మరింత మెరుగవుతుందని, ప్రజలకు సేవలు చేరువవుతాయని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై పర్యవేక్షణ పెరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ అన్నారు.**

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా 77 డీడీవో కార్యాలయాలను ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గురువారం చిత్తూరు నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. నగరంలో సూర్యాబాగ్‌లోని జీవీఎంసీ జోన్-4 కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన డీడీవో కార్యాలయ ప్రారంభోత్సవంలో దక్షిణ ఎమ్మెల్యే సీహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలనా సౌలభ్యం కోసం గ్రామీణ ప్రాంతంలోని భీమిలి, నగరంలోని జోన్-4 కార్యాలయంలో డీడీవో కార్యాలయాలను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఈ కార్యాలయాల ... మిగతా 6వ పేజీలో

రుషికొండలో వర్చువల్ రియాల్టీ సెంటర్

- త్రీ స్టార్ హోటల్ కూడా...
- రూ.90 కోట్లతో పీపీపీ ప్రాజెక్టు
- వీఎంఆర్‌డీఏ ఆమోదం
- మూడేళ్లలో పూర్తికి ఉత్తర్వులు





వీఎంఆర్‌డీఏ చేపట్టనున్న వర్చువల్ రియాల్టీ సెంటర్ నమూనా

విశాఖపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ)లో రూ.90 కోట్ల వ్యయంతో కొత్త ప్రాజెక్టు చేపట్టడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రుషికొండలో సంస్థకు చెందిన 2.82 ఎకరాల విస్తీర్ణంలో 'వైజాగ్ ఎక్స్‌పీరియన్స్ అండ్ వర్చువల్ రియాల్టీ ఎరీనా'తో పాటు 3 స్టార్ హోటల్ నిర్మించనున్నారు. ఇందులో 360 డిగ్రీల ఇమ్మెర్సివ్ థియేటర్, మిక్స్‌డ్ రియాల్టీ ఎస్కేప్ రూమ్, థీమాటిక్ షోలు, వర్చువల్ టైమ్-ట్రావెల్ అనుభవాలు, వర్చువల్ రియాల్టీ గేమింగ్ జోన్, అక్వేరియం వంటివి యువతను ఆకట్టుకునేలా ఏర్పాటుచేస్తారు. డైవ్-ఇన్-ఫుడ్ జోన్ ప్రత్యేకంగా ఉంటుంది. అందులో యాప్ ఎనేబుల్డ్ డైనింగ్, ... మిగతా 6వ పేజీలో

నేడు మెగా పేరెంట్, టీచర్ మీటింగ్

- తరగతుల వారీగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం
- సైన్స్, క్రీడా పరికరాల ప్రదర్శన

విశాఖపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత విద్యా సంవత్సరంలో రెండోసారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల (పీటీఎం) సమావేశం జిల్లాలోని 576 ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు, పదికిపైగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో శుక్రవారం నిర్వహించనున్నారు. ఈ పర్యాయం ప్రైవేటు విద్యాసంస్థలను మినహాయించారు. శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రతి పాఠశాలలో సమావేశం ప్రారంభం కానున్నది. 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు తరగతి వారీగా విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశమవుతారు. విద్యార్థుల చదువు, హాజరు తదితర వివరాలను తల్లిదండ్రులకు వివరించి ప్రోగ్రెస్ కార్డు అందజేస్తారు. ప్రతి విద్యార్థికి సంబంధించిన అసెస్‌మెంట్ బుక్స్‌తోపాటు జవాబుపత్రాలు అందజేసి వాటి గురించి తల్లిదండ్రులకు వివరించి సూచనలు చేస్తారు. ప్రతి తరగతి గదిలో ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, విద్యార్థులకు సంబంధించి కొత్త టెక్నాలజీ, బాలికల రక్షణ, స్కిల్ డెవలప్‌మెంట్‌పై వీడియోలు ప్రదర్శిస్తారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ... మిగతా 6వ పేజీలో

గవర్నర్ రాక రేపు



గవర్నర్ అబ్దుల్ నజీర్

వన్డే మ్యాచ్‌ను వీక్షించనున్న అబ్దుల్ నజీర్

విశాఖపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఈనెల ఆరో తేదీన నగరానికి వస్తున్నారు. ఆయన శనివారం ఉదయం విజయవాడ నుంచి విమానంలో విశాఖ పట్నం చేరుకుంటారు. ఎయిర్‌పోర్టు నుంచి నోవాటెల్ హోటల్‌కు వెళ్లి బస చేస్తారు. మధ్యాహ్నం 12.45 గంటలకు హోటల్ నుంచి బయలుదేరి పీఎం పాలెం స్టేడియానికి చేరుకుని, ఇండియా-దక్షిణాఫ్రికా మధ్య వన్‌డే మ్యాచ్‌ను వీక్షిస్తారు. రాత్రి 10 గంటలకు తిరిగి హోటల్‌కు వెళతారు. ఆదివారం మధ్యాహ్నం 1.45 గంటలకు ఎయిర్‌పోర్టు నుంచి విజయవాడ బయలుదేరి వెళతారు.

మంత్రి నారా లోకేశ్‌కు ఘన స్వాగతం



గోపాలపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పార్వతీపురం మన్యం జిల్లాలో శుక్రవారం జరగనున్న మెగా పేరెంట్, టీచర్ మీటింగ్‌కు హాజరయ్యేందుకుగాను గురువారం నగరానికి చేరుకున్న రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రి నారా లోకేశ్‌కు విమానాశ్రయంలో ఉమ్మడి జిల్లా నేతలు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఆయనకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు పి.గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, బండారు సత్యనారాయణమూర్తి, కోండ్రు మురళి, టీడీపీ విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు గండి బాబ్జీ, సీనియర్ నేతలు దాడి వీరభద్రరావు, దువ్వారపు రామారావు, బుద్దా నాగజగదీశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, కోరాడ రాజబాబు, పీవీజీ కుమార్, మహ్మద్ నజీర్, లొడగల కృష్ణ, మళ్ల సురేంద్ర, పుచ్చా విజయకుమార్ తదితరులు స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టు లాంజ్ నుంచి బయటకు వచ్చిన తరువాత పలువురు సందర్శకులు లోకేశ్‌ను కలిసి ఫొటోలు దిగారు. మరికొందరు సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. అనంతరం ఆయన రోడ్డు మార్గంలో పార్వతీపురం మన్యం జిల్లా భామిని బయలుదేరి వెళ్లారు.



పారాయణలు చేస్తున్న వైదికులు

ముగిసిన తిరునక్షత్ర పూజలు

సింహాచలం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : అప్పన్న సన్నిధిలో నాలుగు రోజులుగా జరుగుతున్న తిరుమంగై ఆళ్వార్ తిరు నక్షత్ర పూజలు గురువారంతో పరిసమాప్తమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ప్రభాతారాధనలు తరువాత ఆస్థాన మండపంలో స్వామి వారి ఉత్సవమూర్తిని ఉభయ దేవేరులతో అధిష్ఠింపజేసి షోడశోపచారాలు పూజలు చేశారు. నాలాయిర దివ్యప్రబంధంలోని నాలుగు వేల పాశురాలను అనుసంధానం చేశారు. చివరి రోజు ఉపచారాలు సమర్పించిన తరువాత ప్రత్యేక పూజలు చేసి, నాలాయిర ప్రబంధ చాత్తు పారాయణ జరిపారు. కార్యక్రమంలో దేవస్థానం ఈఓ ఎస్. సుజాత, ఏఈఓ కె. తిరుమలేశ్వరరావు, వీబీ రమణమూర్తి, పర్యవేక్షణాధికారి మూర్తి, సత్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పలు పోటీల్లో అడివివరం విద్యార్థుల ప్రతిభ

సింహాచలం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల్లోని ప్రతిభను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కౌశల్-2025లో పోటీల్లో అడివివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌లో 8వ తరగతి బాలిక పి. చాందిని ప్రథమ స్థానంలో నిలవగా, 9వ తరగతి విద్యార్థి హవీస్, 8వ తరగతి విద్యార్థిని కల్యాణి క్విజ్ పోటీలో ద్వితీయ స్థానం పొందారు. ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు నిర్వాహకులు ప్రకటించారు. హెచ్ఎం ఇమంది పైడిరాజు విద్యార్థులను అభినందించారు.

స్వర్ణభారతి నగర్‌లో ఉచిత వైద్య శిబిరం

సాగర్‌నగర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : వైద్య విద్యార్థులకు ప్రజారోగ్యం పట్ల బాధ్యత, అవగాహన పెంచడానికి నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) ఆదేశాల మేరకు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) వైద్య కళాశాలలో ఈ ఏడాది కొత్తగా చేరిన ఎంబీబీఎస్ విద్యార్థులకు ఫ్యామిలీ అడాప్షన్ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈమేరకు స్వర్ణభారతినగర్‌లో 450 కుటుంబాలను 150 మంది విద్యార్థులు దత్తత తీసుకున్నారు. మూడేళ్ల పాటు ఆయా కుటుంబాల ఆరోగ్య పరిస్థితులను విద్యార్థులు పర్యవేక్షించనున్నారు. ఈ సందర్భంగా ఎండాడ మాజీ సర్పంచ్ చెన్నాదాసు మాట్లాడుతూ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి, రోగులకు పరీక్షలు చేశారు. కార్యక్రమంలో జిమ్సర్ సామాజిక వైద్య విభాగం ప్రొఫెసర్ డాక్టర్ బి. శ్రీవిద్య, జిమ్సర్ ఆపరేషన్స్ విభాగం అధిపతి డాక్టర్ బి. కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

తగరపువలసలో అంబలం పూజ



పూజలో పాల్గొన్న మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

తగరపువలస, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) :స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం రాత్రి భారీ ఎత్తున అయ్యప్ప స్వామి అంబలం పూజ నిర్వహించారు. కేరళకు చెందిన ప్రవీణ్‌కుమార్ నంబూద్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

భక్తుల సేవలో కనక మహాలక్ష్మి బ్యాంకు



మజ్జిగ, చిల్లర నాణేలను పంపిణీ చేస్తున్న బ్యాంక్ సిబ్బంది

మహారాణిపేట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : వన్‌టౌన్‌లో ఉన్న కనక మహాలక్ష్మీ అమ్మవారి ఆలయానికి వచ్చిన భక్తులకు కనక మహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ సిబ్బంది గురువారం మజ్జిగ, చిల్లర నాణేలు పంపిణీ చేశారు. వన్‌టౌన్ టౌన్ కొత్త రోడ్డు ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేసిన కనక మహాలక్ష్మి కో- ఆపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. బ్రాంచ్ మేనేజర్ కె. విశ్వనాథం, డిప్యూటీ మేనేజర్ జె. శంకర్, సిబ్బంది స్వయంగా భక్తులకు మజ్జిగ అందించారు. అలాగే చుట్టు పక్కల ఉన్న వ్యాపారులు రూ. 5, రూ. 10, రూ. 20 చిల్లర నాణేలను రూ. 35 వేలు వరకు తీసుకున్నారు.

ప్రైవేటు లేఅవుట్‌కు ప్రభుత్వ రహదారి

- రోడ్డును ఆధీనంలోకి తీసుకుని అభివృద్ధి
- పీఆర్ అధికారులకు తెలియకుండానే పనులు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికుల ఆవేదన



లేఅవుట్‌కు ప్రైవేటు వ్యక్తులు నిర్మిస్తున్న రహదారి

భీమునిపట్నం (రూరల్), డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : వంద ఎకరాల్లో వేసిన లే అవుట్ కోసం ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వ రహదారిని కబ్జా చేసి, అభివృద్ధి పనులు చేపడుతున్నారు. దీనిపై పంచాయతీరాజ్ అధికారులకు సమాచారం కూడా ఇవ్వలేదని తెలిసింది. రెండు జిల్లాల పరిధిలో లేఅవుట్ ఉండడంతో విజయనగరం జిల్లా డెంకాడ మండల పరిధిలోకి వచ్చే రోడ్డును తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. దీనిపై స్థానికులు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి...

భీమిలి మండలం సింగనబంద గ్రామ సమీపంలో రెండేళ్ల కిందట గుంటూరుకు చెందిన ఓ వైసీపీ మాజీ ఎమ్మెల్యే సుమారు వంద ఎకరాల్లో లేఅవుట్ వేశారు. లేఅవుట్‌లోకి వెళ్లేందుకు రహదారి సౌకర్యం లేకపోవడంతో ఇక్కడ ప్లాట్లు కొనుగోలు చేసేందుకు ఎవరూ ముందుకురాలేదు. ఈ నేపథ్యంలో లేఅవుట్ మీదుగా వెళ్తున్న ప్రభుత్వ రహదారిపై వారి కన్ను పడింది. దాన్ని అనుకూలంగా మార్చుకుంటే లేఅవుట్‌కు రోడ్డు సమస్య తీరుతుందని భావించారు. అనుకున్నదే తడవుగా రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఇరువైపులా వెడల్పు చేసి, తారు రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. అయితే లేఅవుట్ విశాఖ జిల్లా పరిధిలో ఉండగా విజయనగరం జిల్లా డెంకాడ మండలం మొదవలస నుంచి ప్రారంభమైన పది అడుగుల రహదారిని అభివృద్ధి చేస్తున్నారు. ఈ రహదారి భీమిలి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం పరిధిలో ఉంది. కానీ అక్కడి అధికారులకు సమాచారం ఇవ్వకుండానే పనులు చేస్తున్నారు.

వినియోగానికి దూరంగా ...

లేఅవుట్‌ను కలుపుతూ సింగనబంద గ్రామానికి ఉన్న ఈ రోడ్డును పరిసర గ్రామాల ప్రజలు తక్కువగా వినియోగిస్తుంటారు. ఇది గ్రామస్థులకు అందుబాటులో కూడా లేదు. కానీ లేఅవుట్‌కు నేరుగా వెళ్లేందుకు వీలుంది. దీంతో ఆగమేఘాలపై పనులు చేపట్టారు. ఈ నేపథ్యంలో గుంతలు పడిన రోడ్డుకు మరమ్మతులు చేస్తున్నారు. ఈ రహదారిని ఆనుకుని కొన్ని గృహాలు ఉండడంతో వాటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా విస్తరిస్తున్నారు. దీనిపై సింగనబంద గ్రామస్థులు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు ఫిర్యాదు చేయగా తమ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు కాదని తేల్చేశారు. గ్రామ సర్పంచి జి. వెంకటనారాయణ పరిశీలించాలని సూచించారు. దీనిపై భీమిలి జడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు మాట్లాడుతూ ప్రైవేటు వ్యక్తులు రోడ్డు వేసేందుకు అయ్యే వ్యయాన్ని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు చెల్లిస్తే, పరిశీలించి, వారి ఆధ్వర్యంలో నిర్మిస్తారన్నారు.డీపీస్ యాజమాన్యం ఈ ప్రాంతంలో అనేక రహదారులను నిర్మించిందని, అయితే ప్రభుత్వానికి డబ్బు జమచేసి సంబంధిత ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో పనులు చేపడుతోందన్నారు. ఫిర్యాదు చేసినా అధికారులు రోడ్డు పనులు అడ్డుకునే ప్రయత్నం చేయకపోవడంపై గ్రామస్థులు నిరసన తెలుపుతున్నారు.

భీమిలిలో డీడీఓ కార్యాలయం ప్రారంభం



కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర, తదితరులు

భీమునిపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన డివిజినల్ అభివృద్ధి అధికారి (డీడీఓ) కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 77 కార్యాలయాలను తిరుపతి నుంచి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. భీమిలిలో జరిగిన కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆమె డీడీఓ ఛాంబర్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటుపై భీమిలి డివిజినల్ అభివృద్ధి అధికారి కార్యాలయం ద్వారా డివిజన్‌లో పంచాయతీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలన్నీ జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డీడీఓ నిర్మలాదేవి, జిల్లా పంచాయతీ అధికారి ఎం. శ్రీనివాసరావు, భీమిలి, ఆనందపురం, పద్మనాభం ఎంపీడీవోలు నరసింహారావు, జానకి, నగేశ్, ఉపాధి హామీ పథకం ఏపీడీ ఆంజనేయులు, ఈవోపీఆర్డీ రమేశ్‌నాయుడు, ఎంఈవోలు శివరాణి, జయప్రద, ఏఈ పట్నాయక్, డిప్యూటీ ఎంపీడీవోలు, కార్యదర్శులు పాల్గొన్నారు.



అలంకరణలో లక్ష్మీనారాయణులు

అష్టలక్ష్మీ దేవాలయంలో ప్రత్యేక పూజలు

కొమ్మాది, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : స్థానిక అష్టలక్ష్మీ దేవాలయంలో మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా గురువారం పౌర్ణమి పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తొలుత సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి పూజలు, అభిషేకాలు జరిపారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు చామర్తి శ్రీధరస్వామి ఆధ్వర్యంలో 200 మంది మహిళలు సామూహికంగా పారాయణలు జరిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ధర్మకర్తలు అన్నంరాజు సత్యనారాయణ, రమాదేవి దంపతులు ఏర్పాట్లు చేశారు.

ఘంటసాల జయంతి

సింహాచలం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : వేలాది పాటలు పాడి తెలుగు శ్రోతల మదిలో సుస్థిర స్థానం పొందిన గాన గంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు అని పలువురు పేర్కొన్నారు. ప్రహ్లాదపురానికి చెందిన మోహన మురళీ నాద నీరాజనం సంస్థ ఆధ్వర్యంలో సింహాచలం దేవస్థానం విశ్రాంత ఉద్యోగులు ఘంటసాల జయంతి గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఘంటసాల పాడిన అనేక పాటలను గాయకులు పాడి శ్రోతలను అలరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం విశ్రాంత ఏఈఓ రాఘవకుమార్, టీపీఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సూత్రాలపై అవగాహన



కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు, విద్యార్థులు

ఆనందపురం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బోయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. విశాఖ అకాడమీ ఆఫ్ ఫిజియో మెడికల్ సైన్సెస్ కళాశాలకు చెందిన వైద్యులు, 60 మంది సిబ్బంది పాల్గొని విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలను వివరించారు. వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రతిఒక్కరికి న్యూట్రీషన్ ఆహారం అవసరమని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం యూవీవీ ప్రసాద్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రత్యూష రెడ్డి, అసిస్టెంట్ ప్రోగ్రామ్ అధికారి రామ తులసి పాల్గొన్నారు.

ఆనందపురంలో అగ్నిగుండం తొక్కిన భక్తులు

ఆనందపురం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఆనందపురం పంచాయతీలోని శివాలయం ఆవరణలో భవానీ భక్తులు గురువారం అగ్నిగుండం తొక్కారు. గురుభవానీలు ధనియాల అప్పన్న, సూరిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చుట్టు పక్కల గ్రామాల నుంచి సుమారు అయిదు వందల మంది భవానీలు హాజరై అగ్ని గుండంలో నడిచారు. దుర్గమ్మ నామస్మరణతో ఆ ప్రాంతం మార్మోగింది. అనంతరం నిర్వాహకులు అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

'స్నేహ' మ్యాక్స్ వ్యవస్థాపకుడు శివభాగ్యారావుపై మరో కేసు

మహారాణిపేట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : స్నేహ మ్యాక్స్ సంస్థ పేరుతో డిపాజిట్‌దారుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి, మోసం చేసిన శివభాగ్యారావుపై టూ టౌన్ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. అల్లిపురంనకు చెందిన సయ్యాది పెంటారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. శివభాగ్యారావు స్నేహ మ్యాక్స్ సొసైటీ పేరుతో పలువురి నుంచి రూ.3.13 కోట్లు డిపాజిట్లు సేకరించి, మోసం చేశారు. ఈమేరకు గోపాలపట్నం పోలీసులు బుధవారం ఉదయం ఆయన్ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

భీమునిపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులకు వాసవ్య మహిళా మండలి, కుషాల్ మెటర్నల్ మెంటల్ హెల్త్ ప్రాజెక్టు సంయుక్త ఆధ్వర్యంలో పోషకాహారం, ఈవ్ టీజింగ్, మానసిక ప్రశాంతత తదితర విషయాలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు సరైన ఆహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. పాలు, పెరుగు, గుడ్లు, పప్పులు, వేరు శెనగ, ఆకు కూరలు, రాగి, జొన్నలు, తదితర ఆహారం తీసుకుంటే పౌష్టికాహారం లభిస్తుందన్నారు. అనంతరం ఈవ్ టీజింగ్, లైంగిక వేధింపుల చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

గాయకుడు అడిదంకు నివాళి

భీమునిపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) :అయ్యప్ప స్వామి భజన పాటల ద్వారా ఖ్యాతి పొందిన స్థానిక గాయకుడు అడిదం సన్యాసిరాజు సంస్మరణ సభ గురువారం జరిగింది. వెల్చేరు కళా వేదిక, ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి, ఏఎస్ఆర్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ రచయిత వెల్చేర్ చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ కార్యదర్శి గాడు తాతినాయుడు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల్లో అయ్యప్ప భజనలతో సన్యాసిరాజు పాడిన పాటలు భక్తులకు చిరస్థాయిగా గుర్తుంటాయన్నారు. చిట్టివలస సత్యసాయి సేవా సమితి కన్వీనరు గొట్టిపల్లి సత్యనారాయణ,హిందూ ధర్మ పరిరక్షణ సమితి కన్వీనరు షైలపల్లి షణ్ముఖరావు, ప్రజా నాయకుడు గంటా నూకరాజు మాట్లాడుతూ సన్యాసిరాజు అయ్యప్ప పాటలకే కాకుండా సొంతంగా ఎస్ఎస్ఎన్ ఆర్కెస్ట్రాను కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. తొలుత పలువురు సన్యాసిరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

ఆనందపురం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మామిడిలోవ,గండిగుండం గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తున్న ఇద్దరిని గురువారం అరెస్టు చేసినట్టు సీఐ భాస్కరరావు తెలిపారు. ముందుగా వచ్చిన సమాచారం మేరకు సీఐ భాస్కరరావు, ఎస్ఐ శివ, సిబ్బంది ఆయా గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. మామిడిలోవలో జి. నాగరాజు, గండిగుండంలో కె. గంగరాజు బెల్టు షాపులు నిర్వహిస్తున్నట్టు గుర్తించారు.వారిని అదుపులోకి తీసుకుని మామిడిలోవలో 95, గండిగుండంలో 211 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

సీసీ కాలువ పనులకు భూమి పూజ

పద్మనాభం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) :పద్మనాభంలోని ఎస్టీ కాలనీలో సీసీ కాలువ పనులకు ఎంపీపీ కె. రాంబాబు గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ నిధులు రూ. 5 లక్షలతో ఈ పనులు చేపట్టనున్నట్టు తెలిపారు. కాలువ నిర్మాణంతో ఈ ప్రాంతంలో రోడ్లపై మురుగునీటి ప్రవాహాన్ని నివారించడంతో పాటు అనంతుని గిరిమెట్ల మార్గం ద్వారా కొండపైకి వెళ్లే వారికి కూడా సౌలభ్యంగా ఉంటుందన్నారు. అలాగే 11 పంచాయతీల్లో అంగన్వాడీ కేంద్రాల మరమ్మతులకు రూ. 13 లక్షల మండల పరిషత్ నిధులు మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కె. లక్ష్మి, టీడీపీ నాయకుడు కె. ఎర్నాయుడు, వైసీపీ నాయకుడు టి. పద్దు తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై వ్యవసాయ పరికరాలు

పద్మనాభం రూరల్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : బిందు, తుంపర్ల సేద్యం పరికరాలను రైతులకు రాయితీపై అందించనున్నట్టు ఏపీ పీడీ కె. మన్మథరావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బిందు సేద్యం చేసే ఎస్సీ ఎస్టీ రైతులకు ఐదు ఎకరాలు మించకుండా ఉన్న వారికి నూరు శాతం రాయితీ, చిన్న. సన్నకారు రైతులకు 90 శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. అలాగే 5 నుంచి 10 ఎకరాల్లోపు ఉన్న వారికి డ్రిప్ పరికరాలు 70 శాతం రాయితీపై, 10 నుంచి 12 ఎకరాలు ఉన్న వారికి 50 శాతం రాయితీపై పంపిణీ చేస్తామని చెప్పారు. తుంపర్ల సేద్యం పరికరాలను 1 నుంచి 5 ఎకరాలు కలిగిన రైతులకు 50 శాతం రాయితీపై అందిస్తామన్నారు. అర్హులైన సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రుషికొండలో వర్చువల్ రియాల్టీ సెంటర్

... 5వ పేజీ తరువాయి

కేఫ్‌లు, ఫుడ్ కోర్టు, ఫైన్-డైనింగ్ వంటివి ఉంటాయి. వీటికి అదనంగా 3 స్టార్ సదుపాయాలతో బడ్జెట్ హోటల్ కూడా నిర్మిస్తారని చైర్మన్ ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ ఎస్.తేజ్ భరత్‌లు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ కూడా ఇచ్చినట్టు తెలిపారు. మూడేళ్లలో పూర్తి చేయాలనే గడువుతో ఈ ప్రాజెక్టు చేపడుతున్నామని, ఇది విశాఖ ప్రజలకు, పర్యాటకులకు ఆకర్షణగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.



పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కరుణకుమారి

క్రికెటర్ కరుణకుమారికి సత్కారం

సాగర్‌నగర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : అంధ మహిళల టి-20 వరల్డ్ కప్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన పాంగి కరుణకుమారికి సాగర్‌నగర్ ప్రభుత్వ అంధ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఘన స్వాగతం లభించింది. గురువారం ఆమె తాను చదువుతున్న పాఠశాలకు వచ్చారు. ప్రిన్సిపాల్ విజయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆమెకు స్వాగతం పలికి సత్కరించారు.

ఉక్కుకు తొలగని చిక్కులు

... 5వ పేజీ తరువాయి

తీవ్ర జాప్యం చేయడం వల్ల ప్లాంటుకు నష్టం జరుగుతోంది. తాము చెప్పిన మాట వినడం లేదని అత్యంత ముఖ్యమైన అధికారులను సైతం యాజమాన్యం సస్పెండ్ చేసి పక్కన పెడుతోంది. అర్హత, అనుభవం లేని వారికి బ్లాస్ట్ ఫర్నేస్ వంటి కీలక విభాగాలు అప్పగిస్తోంది.

కల్పించుకోవాలని కోరుతున్న ఎమ్మెల్యే

ప్లాంటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా జోక్యం చేసుకోవాలని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అసెంబ్లీలోనే కోరారు. డబ్బులు అయితే ఇప్పించగలం కానీ, రోజువారీ వ్యవహారాలు యాజమాన్యమే చూసుకోవాలని, ఉద్యోగులు దానికి సహకరించాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మొదట్లో సూచించారు. కానీ ప్రస్తుత యాజమాన్యం...ప్రజా ప్రతినిధుల సూచనలు పరిగణనలోకి తీసుకోకుండా నచ్చినట్టు వ్యవహరిస్తుండడంతో ఇబ్బందులు అధికమయ్యాయి. ఎంపీ చెప్పినా, ఎమ్మెల్యే చెప్పినా కాంట్రాక్టు వర్కర్ల తొలగింపు ప్రక్రియ ఆగడం లేదు. నిర్వాసితులను సైతం పక్కన పెడుతున్నారు. ఈ నేపథ్యంలో విశాఖ ఎంపీ శ్రీభరత్ బుధవారం కేంద్ర ఉక్కు శాఖ మంత్రిని ఢిల్లీలో కలిసి స్టీల్ ప్లాంటులో నిర్ణయాలు వేగవంతంగా తీసుకొని, అమలు చేయడానికి పూర్తిస్థాయి సీఎండీని నియమించాలని కోరడం గమనార్హం. ప్రస్తుతం ఇన్‌చార్జి సీఎండీగా ఉన్న సక్సేనా పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగిసిపోతుంది. ఇక్కడే కొనసాగడానికి ఆయన యత్నిస్తున్నట్టు సమాచారం. అది సరైన నిర్ణయం కాబోదని, ఆయనను మార్చడంతో పాటు ఖాళీగా ఉన్న డైరెక్టర్ పోస్టులను కూడా భర్తీచేయాలని ఇక్కడి బీజేపీ నాయకులు కూడా కేంద్రాన్ని కోరడం విశేషం.

కేంద్ర మంత్రి పర్యటన రద్దు

ఉత్తరాంధ్రలోని ఫెర్రో అల్లాయిస్ కంపెనీల ప్రతినిధులతో నోవాటెల్ హోటల్‌లో గురువారం ఒక సమావేశాన్ని ఎంఐఎల్ సీఎండీ హోదాలో సక్సేనా నిర్వహించాలని అనుకున్నారు. దీనికి కేంద్ర ఉక్కు శాఖా మంత్రి కుమారస్వామిని ఆహ్వానించారు. అయితే ఏ కారణాలతోనే మంత్రి రాలేదు. దాంతో సమావేశం రద్దయినట్టు తెలిసింది. దీనిపై అధికారులు పెదవి విప్పడం లేదు.

కాంట్రాక్టర్లతో అండర్ స్టాండింగ్!

... 5వ పేజీ తరువాయి

ఏమిటని స్టాండింగ్ కమిటీ సభ్యులు కొంతమంది...అధికారులను ప్రశ్నించినట్టు తెలిసింది. ఆయా అధికారులు సంబంధిత కాంట్రాక్టర్లను పిలిచి 'మీ అంశాలను స్టాండింగ్ కమిటీ ఆమోదానికి పెట్టాం. అక్కడ ఆమోదం పొందాలంటే స్టాండింగ్ కమిటీ సభ్యులను కలిసి మాట్లాడుకోండి' అని సూచించినట్టు సమాచారం. దీంతో ఆయా కాంట్రాక్టర్లు ప్రస్తుత స్టాండింగ్ కమిటీ వ్యవహారాలను చక్కబెట్టడంలో కీలకంగా వ్యవహరిస్తున్న ఒక సభ్యుడితోపాటు మరో సభ్యురాలి భర్తను కలిసి తమ అంశాలను కమిటీ సమావేశంలో ఆమోదించాలని కోరారు. దీనికి స్టాండింగ్ కమిటీ సభ్యుడు, మరో సభ్యురాలి భర్త తమకు 12 శాతం కమీషన్ ఇవ్వాలని డిమాండ్ చేసినట్టు కొందరు కాంట్రాక్టర్లు చెబుతున్నారు. గత సమావేశంలో పది శాతం కమీషన్ ఉండేది కదా?...అని సంబంధిత కాంట్రాక్టర్లు ప్రశ్నించగా, మరో మూడు నెలల్లో తమ పదవీకాలం అయిపోతుందని, స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో తాము ఒక్కొక్కరం రూ.ఐదేసి లక్షలు ఖర్చుపెట్టామని, ఆ డబ్బులు తిరిగి రాబట్టుకోకపోతే ఎలా?...అని ఎదురు ప్రశ్నించినట్టు ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ఇప్పుడు తాము తిరస్కరిస్తే మరో రెండు నెలల వరకు అజెండాలోకి రాదని పరోక్షంగా బెదిరించడంతో ఆయా కాంట్రాక్టర్లు 12 శాతం కమీషన్ ఇచ్చేందుకు అంగీకరించినట్టు తెలిసింది. యోగాంధ్ర కోసం రోడ్లు, ఫుట్‌పాత్‌ల మరమ్మతు పనులు చేసిన కాంట్రాక్టర్ ఒకరికి రూ.1.2 కోట్లు బిల్లు చెల్లించాల్సి ఉండడంతో...అతని వద్ద స్టాండింగ్ కమిటీ సభ్యురాలి భర్త రూ.14 లక్షలు తీసుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. స్టాండింగ్ కమిటీలోని 257 అంశాల అజెండాకు సంబంధించి గురువారం నాటికి రూ.15 లక్షలు వసూలుకాగా, శుక్రవారం నాటికి మరో రూ.పది లక్షలు వరకు వసూలవుతుందని సభ్యులు అంచనా వేస్తున్నట్టు కార్పొరేటర్లు కొందరు చెబుతున్నారు. ఇదికాకుండా జీవీఎంసీలో కీలక ప్రజా ప్రతినిధి పేరుతో ప్రైవేటు వ్యక్తి ఒకరు అదనంగా వసూళ్లకు పాల్పడుతున్నట్టు కాంట్రాక్టర్లు గగ్గోలుపెడుతున్నారు. స్టాండింగ్ కమిటీ పేరుతో 12 శాతం కమీషన్ తీసుకున్నారని చెబితే, దాంతో తమకు సంబంధం లేదని సమాధానం అంటున్నారని, బిల్లులు రాకపోతే వడ్డీల భారం పెరిగిపోతుంది కాబట్టి, ఎందుకొచ్చిన తలనొప్పి అనే భావనతో అడిగినంత ఇచ్చేస్తున్నామని కాంట్రాక్టర్లు వాపోతున్నారు.

ప్రజలకు చేరువగా పంచాయతీరాజ్ సేవలు

... 5వ పేజీ తరువాయి

ద్వారా గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఇతర పథకాల అమలుపై పర్యవేక్షణకు మరింత వెసులుబాటు కలుగుతుందన్నారు. ఈ సంస్కరణల వల్ల పంచాయతీరాజ్ విభాగంలో ఎప్పుడు లేని విధంగా వేల సంఖ్యలో పదోన్నతులు లభించాయన్నారు. దీంతో వారంతా ఉత్సాహంతో ప్రజలకు సేవచేసే అవకాశం లభించిందన్నారు. విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవ తీసుకుని పంచాయతీరాజ్‌లో పెను మార్పులు తీసుకువచ్చారని, దీనివల్ల ఉద్యోగులకు అనేక ప్రయోజనాలు లభించాయన్నారు. కొత్తగా ఏర్పాటుచేసిన డీడీవో వ్యవస్థ వల్ల పది వేల మంది ఉద్యోగులు/అధికారులకు పదోన్నతులు లభించాయన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో రాజ్‌కుమార్, విశాఖ డీడీవో ఉషారాణి, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాసరావు, ఇతర అధికారులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు మెగా పేరెంట్, టీచర్ మీటింగ్

... 5వ పేజీ తరువాయి

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్, సభ్యులు, దాతలు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారు. తొలుత ప్రధానోపాధ్యాయుడు పాఠశాల ప్రగతి నివేదిక సమర్పిస్తారు. విలువలతో కూడిన విద్యపై ఇద్దరు, ముగ్గురు విద్యార్థులతో నీతి కథలు, పద్యాలు చెప్పిస్తారు. అనంతరం తల్లిదండ్రులకు ఏమైనా సందేహాలుంటే నివృత్తి చేసుకోవచ్చు. ఈ సందర్భంగా ప్రతి పాఠశాలలో సైన్స్, క్రీడా పరికరాలలు, లైబ్రరీ పుస్తకాలు, విద్యార్థులు తయారుచేసిన చార్టులతో ఎగ్జిబిషన్ ఏర్పాటుచేస్తారు. అనంతరం మధ్యాహ్న భోజనం అందించడంతో కార్యక్రమం ముగుస్తుంది. పేరెంట్, టీచర్ సమావేశాల నిర్వహణపై అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఇప్పటికే తల్లిదండ్రులు, దాతలు, పాఠశాల పరిధిలో ప్రజాప్రతినిధులు, అభివృద్ధికమిటీల ప్రతినిధులకు సమాచారం అందించామన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు హాజరై పిల్లల పురోగతిని తెలుసుకోవాలని, అప్పుడే వారంతా మంచి పౌరులుగా ఎదుగుతారని అన్నారు.

నిత్యాన్న ప్రసాద పథకానికి రూ. లక్ష విరాళం

సింహాచలం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్న ప్రసాద పథకానికి గాజువాక ప్రాంతానికి చెందిన డా. జె. రమణ ప్రసాద్ రూ. లక్ష విరాళంగా సమర్పించారు. విరాళాన్ని చెక్ రూపంలో దేవస్థానం అన్నప్రసాద విభాగం పర్యవేక్షణాధికారి పాలూరి నరసింగరావుకు గురువారం ఆయన అందజేశారు.

ఆర్గానిక్ ఉత్పత్తులతో ఆరోగ్యం

» బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

మద్దిలపాలెం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) సంపూర్ణ ఆరోగ్యానికి ఆర్గానిక్ ఉత్పత్తులు మేలు చేస్తాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఆర్గానిక్ మేళాను గురువారం ఆయన ప్రారంభించారు. దీనిని ఏపీ వ్యవసాయ, ఉద్యానవన శాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, వారాహి ఫెడరేషన్, హలో వైజాగ్, టెర్రస్‌గార్డెన్ గ్రూప్‌లు, గ్రీన్ క్లైమేట్, అగ్రి డీఎస్‌ఏ వెంచర్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.ప్రకృతి ఆధారంగా పండే పంటలుఆరోగ్యానికి మేలు చేస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ మిద్దె తోటలు పెంచాలని పిలుపునిచ్చారు.

రైతు సాధికారిత సంస్థ ఉత్తరాంధ్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబూరావునాయుడు మాట్లాడుతూ తమ సంస్థ ప్రకృతి ఆధారంగా పంటలు పండించడానికి రైతులతో కలిసి పనిచేస్తోందన్నారు. మేళాలో ఏర్పాటు చేసిన కట్టె గానుగ, బుద్ధుడు, అల్లూరి సీతారామరాజు, బిర్సా ముండా విగ్రహాలు, పుంగనూరు ఆవులు, కుమ్మరి సారె ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గిరిజనుల థింసా నృత్యం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ రమణమూర్తి, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పేరి రామకృష్ణ, భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ కార్యదర్శి జలగం కుమారస్వామి, నిర్వాహకులు దాట్ల సుబ్రహ్మణ్యవర్మ, జేవీ రత్నం, రైతులు పాల్గొన్నారు.



ఆర్గానిక్ ఉత్పత్తులను పరిశీలిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్



పండ్లు, కూరగాయలు, ఔషధాల స్టాల్ వద్ద కొనుగోలుదారులు

గ్రీన్‌బెల్ట్ ఆక్రమణ

» చెట్లు తొలగించి వ్యాపారాలకు మార్గం
» కనిపించకుండా ఏర్పాటు చేసిన బోర్డు



కనిపించకుండా ఏర్పాటు చేసిన జీవీఎంసీ గ్రీన్‌బెల్ట్ బోర్డు



గ్రీన్ బెల్ట్ ఆక్రమించి దుకాణాల ముందు నిర్మించిన ఫ్లాట్‌ఫాం

మద్దిలపాలెం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : మద్దిలపాలెం వద్ద జాతీయ రహదారిపై ఉన్న గ్రీన్‌బెల్ట్ ఆక్రమణలకు గురవుతోంది. పచ్చని చెట్లు తొలగించి కొందరు ఎంచక్కా వ్యాపారాలకు రహదారులుగా వినియోగిస్తున్నారు. వ్యాపారులు బహిరంగంగా గ్రీన్‌బెల్ట్ తొలగించి వాడుకుంటున్నా జీవీఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదు. గత నెల 21న మద్దిలపాలెం జాతీయ రహదారి ఆటోమోటివ్ దరి వంశీ ఫంక్షన్ హాలు భవనంలో భారీ అగ్ని ప్రమాదం జరిగిన విషయం విదితమే. ఇక్కడి ఐదు అంతస్తుల ఈ కమర్షియల్ భవనం జాతీయ రహదారికి ఆనుకుని ఉంది. భవనానికి ముందు గ్రీన్‌బెల్ట్ కూడా ఉంది. గ్రీన్ బెల్ట్‌ను తొలగించి భవన నిర్వాహకులు తమ వ్యాపారాలకు వినియోగించుకుంటున్నారు. పచ్చని చెట్లు తొలగించి భవనంలోని షోరూమ్‌లకు రహదారులు ఏర్పాటు చేసుకున్నారు. దాదాపు వంద మీటర్లున్న గ్రీన్‌బెల్ట్‌ను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారు.

ప్రోటోకాల్ వెహికల్స్‌కు తలనొప్పి..

వంశీ ఫంక్షన్ భవనం ఎదురుగా గ్రీన్‌బెల్ట్ తొలగించడం ట్రాఫిక్ పోలీసులకు ఇబ్బందిగా మారింది. ప్రోటోకాల్ వాహనాలు వచ్చినప్పుడు ట్రాఫిక్‌ను నిలిపివేస్తున్నారు. అటువంటిసమయంలో వంశీ ఫంక్షన్ హాలు భవనం నుంచి వాహనాలు హఠాత్తుగా హైవే మీదకు వచ్చేస్తున్నాయి. వీఐపీల కాన్వాయ్ వెళ్తున్నప్పుడు ఇక్కడ వాహనాలు అడ్డంగా రావడంతో ట్రాఫిక్ పోలీసులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రీన్‌బెల్ట్ ఓపెన్ చేసి రహదారి ఎందుకు వేశారని పోలీసులు ప్రశ్నిస్తే.. జీవీఎంసీ వారే వేసుకోమన్నారని సమాధానమిచ్చారని ఫంక్షన్ హాలు నిర్వాహకులు చెబుతున్నట్టు తెలిసింది. అలాగే తొలగించిన గ్రీన్‌బెల్ట్ ప్రాంతం వద్ద 'జీవీఎంసీ గ్రీన్‌బెల్ట్' అని చిన్న బోర్డు కూడా ఏర్పాటు చేశారు. అయితే, ఈ బోర్డు ఎవరికీ కనిపించదు. అందుకే భవనం ముందు గ్రీన్‌బెల్ట్ ఉన్నట్టు కూడా తెలియడం లేదు. దగ్గరకు వెళ్లి పరిశీలనగా చూస్తే గాని గ్రీన్‌బెల్ట్ అని ఎవరికీ అర్థం కాదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇటువంటి లోపాలను చక్కదిద్దాలని పలువురు కోరుతున్నారు.

పాలిథిన్ కవర్లు వినియోగిస్తే కఠిన చర్యలు

» పాన్ షాప్ యజమానికి రూ.2 వేల జరిమానా

వెంకోజీపాలెం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : దుకాణాల వద్ద డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయకున్నా, పాలిథిన్ కవర్లను వినియోగించినా కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా భారీ జరిమానాలు విధించనున్నట్టు 23వ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం ఎంవీపీ కాలనీ త్రిమూర్తిక వేంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో దుకాణాల వద్ద డస్ట్‌బిన్ ఉపయోగించకపోవడమే కాకుండా పాలిథిన్ కవర్లను వినియోగిస్తున్న పాన్ షాప్ యజమానికి అపరాధ రుసుం రూ.2 వేలు విధించారు. మరోసారి వినియోగిస్తే దుకాణం మూసివేతకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కనకమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆరిలోవ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఆరిలోవలోని ఎస్కేఎంఎల్ నగర్‌లోని శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవాలయం గురువారం వేకువ జాము నాలుగు గంటల నుంచి మహిళ భక్తులతో కిటకిటలాడింది.ఈ సందర్భంగా మహిళలు వేకువ జామున కలశాలతో అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని పసుపు, కుంకుమతో ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.

ఆదమరిస్తే.. అంతే సంగతులు

» కుంగిపోవడంతో ప్రమాదకరంగా బీచ్‌రోడ్డు
» నెల రోజులు కావస్తున్నా పూడ్చని జీవీఎంసీ యంత్రాంగం



కుంగిపోయిన రోడ్డు

విశాఖపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : బీచ్‌రోడ్డులో సీహారియర్ మ్యూజియం ఎదురుగా రోడ్డు కుంగిపోయి పెద్దగొయ్యి ఏర్పడింది. నెల రోజులకు పైనే గడుస్తున్నా జీవీఎంసీ అధికారులు దీనికి మరమ్మతు చేయకపోవడంతో అలాగే ఉండిపోయింది. వాహన చోదకులు ఆ గొయ్యిని గమనించకుండా వాహనంనడిపితే ప్రమాదానికి గురవుతారని గుర్తించిన పోలీసులు గొయ్యి చుట్టూ స్టాపర్లను ఏర్పాటు చేశారు. వాహనచోదకులు స్టాపర్‌లను గమనించి దూరం నుంచి వాహనం నడపడం ద్వారా ప్రమాదాల బారిన పడకుండా ఉంటారనేది పోలీసులు భావన. అయితే గొయ్యిని శాశ్వతంగా పూడ్చడంపై జీవీఎంసీ అధికారులు దృష్టిసారించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు



ఈస్టు పాయింట్ కాలనీ రహదారిలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లు

పెదవాల్తేరు, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 20వ వార్డు ఈస్టు పాయింట్ కాలనీ డివైడర్‌పై ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు ఉన్నాయి. చినవాల్తేరులోని ప్రభుత్వ మానసిక ఆస్పత్రి నుంచి వుడా పార్కు వెళ్లే రహదారి మధ్యలోని కేడీపీఎం హైస్కూల్‌కు వేళ్లే రహదారిలో డివైడర్‌పై ఈ విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ దారిలోని ప్రతి రోజు కేడీపీఎం స్కూల్‌కు వేళ్లే విద్యార్థులు, ఈస్టు షిర్డీ సాయిబాబా ఆలయానికి వేళ్లే భక్తులు, వాహనదారులు, బాటసారులు ఈ రహదారుల్లోనే వెళుతుంటారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వీరంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికెనా అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకముందే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్ల విస్తరణకు చర్యలు చేపట్టాలి

» జీవీఎంసీ అధికారులకు ఎమ్మెల్యే వెలగపూడి ఆదేశం



పెదగదిలి-తోటగరువు ప్రధాన రోడ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి, పాల్గొన్న టీడీపీ నేత ఒమ్మి సన్యాసిరావు తదితరులు

ఆరిలోవ డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : పెదగదిలి నుంచి తోటగరువు వరకు ప్రధాన రోడ్లు 80 అడుగుకు విస్తరణ చేపట్టాలని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పేర్కొన్నారు. గురువారం ఆయన పెదగదిలి నుంచి తోటగరువు వరకు క్షేత్ర పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటగరువు వరకూ ప్రధాన రోడ్లలో రైతుబజార్, కల్యాణ మండపం, హైస్కూల్, దేవాలయాలు, ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు అంతర్జాతీయ షటిల్ బ్యాడ్మింటన్ అకాడమీ వంటివి ఉండటం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయని, సాయంత్రం ముగిసన చీకటి అయ్యేసరికి ఈ మార్గంలో అధికంగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. అందుకు ఈ రోడ్డును సుమారు 80 అడుగులకు విస్తరించి, రెండు లైన్లుగా ఏర్పాటు చేసి సెంటర్ లైటింగ్, మధ్య డివైడర్‌లో అందమైన చెట్లతో పాదచారులకు ఫుట్‌పాత్‌తో పాటు వెంటనే నిర్మాణం చేపట్టాలని జీవీఎంసీ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో జీవీఎంసీ డీఈ వెంకటరావు, ఎలక్ట్రికల్ డీఈ అన్నం నాయుడు, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి ఒమ్మి సన్యాసిరావు, కార్పొరేటర్ మద్దిల రామకృష్ణ, నాయకులు ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, ముగడ రాజారావు, బుడుమూరు గోవింద్, ఒమ్మి పోలారావు, మద్దిల రాజేష్, క్యాటరింగ్ రాజు, వేముల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

శివాజీ పార్కు వద్ద చెత్తాచెదారం



శివాజీ పార్కు తూర్పు గేటు వద్ద డంపింగ్ యార్డును తలపిస్తున్న చెత్త

ఎంవీపీ కాలనీ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఇదేమీ డంపింగ్ యార్డు కాదు. శివాజీ పార్కు తూర్పు గేటు వద్ద నివాస కాలనీని ఆనుకుని ఉన్న చెత్తాచెదారం.ఎప్పటి నుంచి పోగయ్యిందో గాని, భారీ కుప్పగా ఉంది. ఎండిన కొమ్మలు, ఇతరత్రా చెత్తా చెదారంతో ఉన్న ఈ గుట్టకు చిన్న నిప్పు రవ్వ తగిలితే పెద్ద ప్రమాదమే అనడంలో సందేహం లేదు. ఈ గేటును ఆనుకుని నివాసాలు ఉన్నాయి.

అధికారులు తక్షణం ఈ వ్యర్థాల తరలింపునకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతీయులు, పార్కు లోపల ఈ పరిస్థితిని చూసిన సందర్శకులు కోరుతున్నారు.

గీత కులాల అభివృద్ధికి ఐక్యత అవసరం

» రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



వనసమారాధన పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

ఎంవీపీ కాలనీ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : గీత కులాల అభివృద్ధి కోసం అంతా ఐక్యంగా కలిసి ముందుకు సాగాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. ఎంవీపీ కాలనీలోని గురువారం వీఎమ్మార్డీఏ కల్యాణ మండపంలో విశాఖ అర్బన్ గీత కులాల సంఘం ఏర్పాటు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 శాతం గీత కులాల వారు ఉన్నారని, అయితే మరింత ఐక్యత కోసం అందరూ కలసి నడవాల్సిన అవసరం ఉందన్నారు. జనవరి నాలుగున ముడసర్లోవలో నిర్వహించనున్న గీత కులాల వన సమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంత్రి సుభాష్ విడుదల చేశారు. కార్యక్రమంలో కార్పొరేటరు అప్పారి శ్రీవిద్య, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘంటసాల సేవలు అమోఘం

» జయంతి సందర్భంగా పలువురి నివాళి



ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్వర్యంలో నివాళులు అర్పిస్తున్న కొణతాల రాజు, ఎ.కిశోర్‌కుమార్, చెన్నా తిరుమలరావు తదితరులు

పెదవాల్తేరు, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : అమర గాయకుడు ఘంటసాల చిత్ర సీమకు అందించిన సేవలు చిరస్మరణీయమైనవని పలువురు వక్తలు ప్రశంసించారు. ఘంటసాల 92వ జయంతి సందర్భంగా ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్వర్యంలో గురువారం ఆర్కే బీచ్ రోడ్డులోని ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విశాఖ సకల కళాకారుల సంఘం గౌరవాధ్యక్షుడు కొణతాల రాజు మాట్లాడుతూఘంటసాల గాయకుడిగా, సంగీత దర్శకుడిగా, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడి జైలుకు వెళ్లిన దేశభక్తుడిగా అందరికీ గుర్తుండిపోతారన్నారు. కర్షక దేవోభవ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆడారి కిశోర్‌కుమార్ మాట్లాడుతూ ఘంటసాలకు భారతరత్న ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు, ప్రతినిధులు జి.త్యాగరాజు, మెలోడి సత్యనారాయణ, ఎంవీఆర్ నాగేశ్వరరావు, మను పల్లా, సీఎన్ తిలక్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలు చట్టాల గురించి అవగాహన పెంచుకోవాలి

సీతంపేట, డిసెంబర్ 3 (ఆంధ్రజ్యోతి) : మహిళలందరూ బాలికలు చట్టాల గురించి అవగాహన పెంచుకోవాలని విశాఖ జిల్లా సెక్రటరీ లీగల్ సర్వీస్ ఆథారిటీ అండ్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసినాయుడు పేర్కొన్నారు. గురువారం ద్వారకా నగర్‌లోని బాబాపు సేవా సంఘం ఆధ్వర్యంలో మహిళలు, బాలికల కోసం లీగల్ అవేర్నెస్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమానికి సేవా సంఘం అధ్యక్షురాలు పి.అంతర్వేది, ప్రధాన కార్యదర్శి వై.రమణి పాల్గొన్నారు.

సినిమా గైడ్

● **ఆంధ్రా కింగ్ తాలూకా** : శరత్, మెలోడి, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీ కన్య (గాజువాక), ఎస్.వి.సి. లిఖిత (శ్రీహరిపురం),
● **ప్రేమంటే** : సంగమ్, కామేశ్వరి (మద్దిలపాలెం), శ్రీవెంకటేశ్వర-1, ఎస్.వి.సి. గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి).
● **12ఎ రైల్వే కాలనీ** : లీలామహల్, రామ, నటరాజ్ (పెందుర్తి). మిని మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ),
● **రాజు వెడ్స్ రాంబాయి / మఫ్టీపోలీసు** : జగదాంబ
● **శిసు / రాజు వెడ్స్ రాంబాయి** : శారదా
● **పాంచ్‌మినార్ / ఇట్లు మీ ఎదవ** : రమాదేవి
● **ది గర్ల్ ఫ్రండ్** : శ్రీకన్య కిన్నెర (మద్దిలపాలెం), నటరాజ్-2 (పెందుర్తి).

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 19, టమాటా 45, వంకాయలు (తెలుపు) 44, వంకాయలు (నలుపు) 64, బెండకాయలు 52, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 48, బీరకాయలు 44, ఆనపకాయ 24, కాలీఫ్లవర్ 34, క్యాబేజి 20, క్యారెట్ 54, దొండకాయలు 32, బంగాళ దుంపలు 18, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది) 62, బరబాటి 46, ముల్లంగి 30,ఖిరి, నిమ్మకాయలు (కిలో) 50, బద్దచిక్కుడు 56, దోస కాయలు 22, వెల్లుల్లి (పెద్దవి) 64, కొబ్బరికాయ (పెద్దది) 30, బీన్స్ (పెన్సిల్) 50, కీరదోస 22, కాప్సికమ్ 68, పొట్లకాయ (పెద్దది) 26, చేమదుంపలు 26, చిలగడదుంపలు 32, కంద 50, దేముడు చిక్కుడు 56, గోరు చిక్కుడు 54, కూర పెండలం 36, బ్రకోలి 45, పనస పొట్టు 180, కొండఉసిరి 70, కరివేపాకు (కిలో) 70, కొత్తిమీర (పెద్దకట్ట) 25, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 60, బూడిద గుమ్మడికాయ 20, కర్రపెండలం 20, మామిడి అల్లం 64, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 50.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	640
విజయనగరం	644
శ్రీకాకుళం	644

చికెన్ ధరలు (బ్రాయిలర్)	
రైతు ధర	118
లైవ్ ధర	138
విత్ స్కిన్	246
స్కిన్‌లెస్	256

రైతుబజార్‌లో బినామీలదే హవా

» స్టాల్ ఒకరిది.. నిర్వాహకులు వేరొకరు
» ఒకపూటకు అద్దె చెల్లిస్తూ.. రెండు పూటలా వ్యాపారం
» అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఆరోపణలు



పెదవాల్తేరు, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : 'పేరు గొప్ప ఊరు దిబ్బ' చందంగా ఉంది పెదవాల్తేరు రైతుబజార్ పరిస్థితి. తరచూ వివాదాలకు కేంద్రంగా మారుతోంది. నిర్ధారిత ధరల కంటే అధికంగా కూరగాయలు విక్రయించడం, ఒకరికి బదులు మరొకరు స్టాల్స్‌లో విక్రయాలు చేయడం, ఎవరైనా ప్రశ్నిస్తే వినియోదారులపై తిరగబడటం ఇక్కడ పరిపాటిగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా అనధికారిక దందాలు చేయడం, పెద్ద మొత్తంలో కూరగాయలను ఉదయం వేళల్లో బయట హోల్‌సేల్ వాపారులకు, హోటళ్ల నిర్వాహకులకు విక్రయించడం ఇక్కడ నిత్యకృత్యమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

తాజాగా.. ఈ రైతుబజార్లో దుకాణాలను అద్దె తీసుకున్న వారి వ్యవహార శైలి వివాదాస్పదంగా మారుతోంది. రైతుబజార్లో విక్రయాలు జరిపే రైతులంతా తమ దుకాణాలకు నిర్ణీత అద్దెను చెల్లించాల్సి ఉంటుంది. సాధారణంగా ఉదయం, సాయంత్రం వేళల్లో విక్రయాలు జరపడానికి ఒక్కో దుకాణానికి రూ.9 వేలు అద్దె రూపంలోచెల్లించాల్సి ఉంటుంది. ఉదయం వేళల్లో విక్రయానికి రూ.6 వేలు, సాయంత్రం వేళల్లో విక్రయాలు చేసేవారు రూ.3 వేలు చొప్పున చెల్లించాలి. దీన్ని కొంత మంది కచ్చితంగా పాటిస్తుంటే, మరి కొందరు తమకు అనుకూలంగా దీన్ని మార్చుకుంటున్నారు. ఒక పూటకు అద్దె చెల్లిస్తూ రెండు పూటలా విక్రయాలు చేపడుతున్నారు. ఇటువంటి వారిని రైతుబజార్ అధికారులు, సిబ్బంది చూసీచూడనట్టు వదిలేస్తున్నారు. దీంతో వీరు యధేచ్ఛగా తమ వ్యాపారాలను సాగిస్తున్నారు. రైతు బజార్ అధికారులు సైతం దీనిపై పూర్తి స్థాయిలో దృష్టి సారించకపోవడం, వీరి పట్ల ఉదాసీనంగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది, ఇటువంటి అనధికారిక వ్యాపారులకు లోపాయికారిగా అధికారుల సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో నిబంధనల ప్రకారం అద్దెలు చెల్లిస్తున్న రైతులు నష్టపోతున్నారు. ఇటువంటి అడ్డగోలు వ్యాపారులను నిలువరించాలని రైతులు కోరుతున్నారు. జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారులు పూర్తి స్థాయిలో ఈ రైతు బజార్‌పై దృష్టి సారించి అర్హులను మాత్రమే రైతుబజార్‌లో స్టాళ్ల నిర్వహణకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. అప్పుడే తమకు పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందని పలువురు రైతులు పేర్కొంటున్నారు.

ఈ విషయమై ఎస్టేట్ అధికారి చినబాబును అడగ్గా.. రైతుబజార్‌లోని శన్నిబాబుకు అనారోగ్యం పాలై శస్త్రచికిత్స జరగడంతో ఆయన కుటుంబ సభ్యులకు 45 రోజుల పాటు స్టాల్ నిర్వహణకు మార్కెటింగ్ శాఖ డీడీ శ్రీనివాసరావు అనుమతితో అవకాశం కల్పించినట్టు చెప్పారు. ఉదయం, సాయంత్రం రెండు పూటలా రెండు పండ్ల దుకాణాలు తెరవడంతో గురువారం మార్కెటింగ్ శాఖ డీడీ శ్రీనివాసరావు, ఏడీ హెచ్ శ్యామల రైతు బజార్‌ను పర్యవేక్షించి దుకాణ నిర్వాహకులతో మాట్లాడి రెండు పూటలకు సంబంధించి అద్దె కడితేనే దుకాణాలు ఉదయం, సాయంత్రం తెరవాలని స్పష్టం చేసినట్టు ఈవో చెప్పారు. రైతుబజార్‌లో బినామీలకు స్థానం లేదన్నారు.

ఆసక్తికరంగా ఆలిండియా రైల్వే వెయిట్ లిఫ్టింగ్ టోర్నీ



86 కిలోల విభాగంలో విజేతలతో స్పోర్ట్స్ ఆఫీసర్ హరినాథ్, ప్రధానకార్యదర్శి ఉష

విశాఖపట్నం, స్పోర్ట్స్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : వాల్తేరు రైల్వే ఇండోర్ స్పోర్ట్స్ ఎన్‌క్లేవ్‌లో జరుగుతున్న అఖిల భారత రైల్వే పురుషుల మహిళల వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ టోర్నీ ఆసక్తికరంగా కొనసాగుతోంది. గురువారం జరిగిన పురుషుల 65 కిలోల విభాగంలో ఎం.రాజ (ఐసీఎఫ్), ఎస్.సౌరభ్ (ఐసీఎఫ్), రుద్రేశ్వర్ (ఎస్ఆర్); 71 కిలోల కేటగిరిలో టి.మాధవన్ (ఎన్ఆర్), ఎన్.అనిరుధ్ (ఎస్ఆర్), మంజునాథ్ (ఎస్‌డబ్ల్యూఆర్); మహిళల 69 కిలోల విభాగంలో రాఖీ హాల్దర్ (ఎస్ఆర్), భావన (ఎన్ఈఆర్), ఎల్.కౌషిక (ఈఆర్) స్వర్ణ, రజత, కాంస్య పతకాలు సాధించారు.

మతి స్థిమితం లేని వ్యక్తి అదృశ్యం

కంచరపాలెం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : మానసిక స్థితి సరిగా లేని వ్యక్తి అదృశ్యంపై కంచరపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు అందింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

ఐటీఐ జంక్షన్ శ్రీరామ్‌నగర్‌లో నివాసం ఉంటున్న సీహెచ్ గురుమూర్తి (42)కి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆటో నడుపుతు గురుమూర్తి జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలం అతడి మానసిక స్థితిసరిగా లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ తరుణంలో గత నెల 27న ఇంటి నుంచి బయటకు వెళ్లిన గురుమూర్తి తిరిగిరాలేదు. దీంతో కుటుంబ సభ్యులు అతడి కోసం ఇంటి ఇంటి చుట్టు పక్కలా, బంధువులకు ఆరా తీశారు. ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గురుస్వాములకు సత్కారం

సీతంపేట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 25వ వార్డు సీతంపేటలో శ్రీ అయ్యప్పస్వామి పీఠాధిపతులు 37వ సారి శబరిమల యాత్రకు 67 మంది స్వామిభక్తులు బయలుదేరారు. గురుస్వాములు పిఠాపురపు గిరిస్వామి 37వ యాత్ర చేస్తున్న నేపథ్యంలో గురుస్వామిని శాలువాతో టీడీపీ 25వ వార్డు అధ్యక్షుడు ఇసరపు వాసు సత్కరించారు.

యూజీడీ తవ్వకాలతో అవస్థలు

- ఛిద్రమవుతున్న రోడ్లు
- వాహనాల రాకపోకలకు ఇబ్బందులు

మాధవధార, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : విశాఖ ఉత్తరంలోని మాధవధార, మురళీనగర్ మెయిన్‌రోడ్లపై భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ (యూజీడీ) పనులు నిరంతరంగా సాగుతూనే ఉన్నాయి. ఏళ్లగా ఇక్కడి రోడ్లను ఈ పనుల కోసం పదేపదే తవ్వడంతో కొత్తగా వేసిన రోడ్లు కూడా నామరూపాల్లేకుండా తయారవుతున్నాయి. తాజాగా మాధవధార తెన్నేటినగర్ నివాసిత ప్రాంతానికి ఎదురుగా బ్యాంక్ ఇండియా వద్ద ప్రధాన రహదారిలో యూజీడీ ప్రధాన పైపు లైన్ల నుంచి నివాసితుల ఇళ్లకు కనెక్షన్లు కలిపేందుకు రహదారిలో తవ్వకాలు జరిపి వదిలేశారు. పనుల కోసం తవ్విన రోడ్డులో కనీస మరమ్మతులు లేకుండా అలాగే వదిలిపోతున్నారు.

పైపులైన్ల అమరిక పనులు ముగిశాక నెలల తరబడి ఇలాగే ఉండడంతో కొత్తగా కోట్లాది ప్రజాధనం వెచ్చించి వేసిన తారు రోడ్లు అధ్వానంగా తయారవుతున్నాయి. వాహనాలతో రాకపోకలు సాగించలేక స్థానికులకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ అవస్థల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలని నివాసితులు, ఈ దారుల్లో నిత్యం ప్రయాణించే వారు కోరుకుంటున్నారు.



తవ్వకాల అనంతరం అరకొరగా మరమ్మతులు చేపట్టిన మురళీనగర్ మెయిన్‌రోడ్

నేటి మెగా పేరెంట్స్ సమావేశాలకు ఏర్పాట్లు పూర్తి

కంచరపాలెం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : నగరంలో గల ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం మెగా పేరెంట్స్ సమావేశాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సమావేశాలను ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించనున్నారు. విద్యార్థులు. తల్లిదండ్రులు పాల్గొననున్నారు. విద్య కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వివరణ, విద్యార్థి ప్రగతి, పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు తదితర అంశాలపై చర్చిస్తారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులకు పలు పోటీలను కూడా నిర్వహించనున్నారు. కప్పరాడ, ఆర్పీపేట, కంచరపాలెం, రాంజీ ఎస్టేట్, బర్మా కాలనీ, కె.కాలనీ, మర్రిపాలెం, సుభాష్ నగర్, తిక్కవానిపాలెం, ధర్మానగర్ తదితర పాఠశాలల్లో సమావేశాలను నిర్వహించనున్నారు.

అక్కయపాలెం : గ్రేటర్ విశాఖ 26వ వార్డు ఎన్జీజీవోస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించనున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయంతి రాధాకుమారి తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, అతిథులు, దాతలు పాల్గొంటారన్నారు. అలాగే లయన్స్ క్యాన్సర్, జనరల్ ఆస్పత్రి, విశాఖపట్నం ద్వారకానగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ అవగాహన శిబిరం జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా హాజరవ్వాలని కోరారు.

ఘనంగా శ్రీజగన్మాతక కళా సంక్షేమ సేవా సంఘం స్వర్ణోత్సవం

- వివిధ రంగాలకు చెందిన విశిష్ట వ్యక్తులకు సన్మానం

సీతంపేట, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో శ్రీజగన్మాతక కళా సంక్షేమ సేవా సంఘం స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వ్యవస్థాపకుడు వియ్యపు చిన్నారావు సారథ్యంలో వివిధ రంగాల్లో సేవలు అందించిన వారిని గుర్తించి ఘనంగా సన్మానించారు. ఈ స్వర్ణోత్సవంలో భాగంగా విశాఖలో గత 36 సంవత్సరాలపైగా ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవీ రాజశేఖర్‌ను ముఖ్య అతిథిగా విచ్చేసిన నగర మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, డాక్టర్ కేవీఎస్ మూర్తి, సాహితీవేత్త డీవీ సూర్యారావు చేతులమీదుగా ఘనంగా సన్మానించి ఆధ్యాత్మిక సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా మేడా మస్తాన్‌రెడ్డి, వర్రె నాంచారయ్య వ్యవహరించారు. కార్యక్రమానికి ముందు 'యాదవుడే మాధవుడు' చలన చిత్రాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో దర్శకులు గీతాప్రసాద్, రంగ స్థలం నటి శివజ్యోతి, వైకే రాజు, సన్‌మూర్తి, ఐమంది ఈశ్వరరావు కె.రంగారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై లోకో రన్నింగ్ సిబ్బంది నిరాహార దీక్ష

విశాఖపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : అఖిల భారత లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ పిలుపు మేరకు వాల్తేరు రైల్వే సిబ్బంది గురువారం పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం 48 గంటల నిరాహార దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు పాణికుమార్, వర్మ, ఆర్సీ సాహు, సంపత్ మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్స్‌ను ఉపసంహరించుకోవాలని, కిలోమీటర్ భత్యాన్ని 25 శాతం పెంచాలని, కిలోమీటర్ అలెవెన్స్‌లో 70 శాతాన్ని ఆదాయ పన్ను నుంచి మినహాయించాలని, అసిస్టెంట్ లోకో పైలట్ల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని, పిరియాడికల్ విశ్రాంతి 46 గంటలు ఉండాలని, లోకో క్యాబ్‌లో టూల్ బాక్స్, ఎఫ్ఎస్‌డీ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే లోకో పైలట్‌తో పాటుఅసిస్టెంట్ లోకో పైలట్‌కు రిలీఫ్ ఇవ్వాలనితదితర పలు సమస్యలపై యాజమాన్యం స్పందించి చర్యలు చేపట్టాలన్నారు.

లయన్స్ క్యాన్సర్ ఆస్పత్రికి రూ.1.5 లక్షల విరాళం

సీతంపేట, డిసెంబర్ 3 (ఆంధ్రజ్యోతి) : విశాఖలోని లయన్స్ క్యాన్సర్, జనరల్ హాస్పటల్ అభివృద్ధి కోసం లయన్ కామ్రేడ్ కొసరాజు స్వతంత్రకుమార్ తన తల్లిదండ్రులైన దివంగత కొసరాజు వెంకటేశ్వరరావు,సీతామహాలో జ్ఞాపకార్థం రూ.1,50,000 ఉదారంగా విరాళం ఇచ్చారు.గురువారం ఆస్పత్రి మేనేజింగ్ ట్రస్టీ వెలగపూడి ఉమామహేశ్వరరావును కలిసి విరాళం అందించారు. లయన్ కామ్రేడ్ కొసరాజు స్వతంత్ర్యకుమార్ సేవా తత్పరతను కొనియాడుతూ ఆస్పత్రి అభివృద్ధిలో వారి సహకారానికి ట్రస్టీ వెలగపూడి ధన్యవాదాలు తెలియజేశారు.

మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్‌లో ఏడీఆర్‌ఎం తనిఖీలు

విశాఖపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : విశాఖ-మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో వాల్తేరు రైల్వే అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ (ఆపరేషన్స్) కె.రామారావు ఆకస్మిక తనిఖీలు చేశారు. రైళ్లలో ఆన్‌బోర్డు హౌస్ కీపింగ్ చేపట్టే పారిశుధ్య నిర్వహణ పనులతో పాటు ప్రయాణికుల సరఫరా చేసే లినెన్ బెడ్‌షీట్స్, తలగడల పరిశుభ్రతను పరిశీలించారు.

అనంతరం ఆన్‌బోర్డు హౌస్ కీపింగ్ సిబ్బందికి కౌన్సెలింగ్ నిర్వహించి చిత్తశుద్ధితో పరిశుభ్రత పనులు నిర్వహించంతో పాటు ప్రయాణికులతో మర్యాదగా మాట్లాడాలని, అలాగే ప్రయాణికుల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని సూచించారు. విధుల నిర్వహణలో ఎంతమాత్రం నిర్లక్ష్యం వహించవద్దన్నారు.



హౌస్ కీపింగ్ సిబ్బందికి కౌన్సెలింగ్ ఇస్తున్న ఏడీఆర్‌ఎం రామారావు

'స్నేహ' మ్యాక్స్ శివభాగ్యారావుపై మరో కేసు నమోదు

మహారాణిపేట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : స్నేహ మ్యాక్స్ సంస్థ పేరుతో డిపాజిట్‌దారుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి, మోసం చేసిన శివభాగ్యారావుపై టూ టౌన్ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. అల్లిపురంనకు చెందిన సయ్యాది పెంటారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. శివభాగ్యారావు స్నేహ మ్యాక్స్ సొసైటీ పేరుతో పలువురి నుంచి రూ.3.13 కోట్లు డిపాజిట్లు సేకరించి, మోసం చేశారు. ఈమేరకు గోపాలపట్నం పోలీసులు బుధవారం ఉదయం ఆయన్ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

'అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ విమర్శలు'

సీతంపేట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక వైసీపీ విమర్శలు చేస్తుందని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. గురువారం ఆయన ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి లేదని, కూల్చివేతలే ఉన్నాయని చెప్పారు. తమ ప్రభుత్వంలో ఎటువంటి కక్ష సాధింపులు లేవని, ఆ పార్టీ మహిళలకు గౌరవం ఇస్తున్నామని తెలిపారు. అంబటి రాంబాబు వివరణలన్నీ అయిపోయాయని, జాగ్రత్తగా మాట్లాడాలన్నారు. మంత్రి పదవిలో పని చేసిన వ్యక్తి హుందాగా ప్రవర్తించాలని, 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు ద్వారా ఏం నేర్చుకున్నారని ఆయన ప్రశ్నించారు.

రుషికొండలో వర్చువల్ రియాల్టీ సెంటర్

... 5వ పేజీ తరువాయి

కేఫ్‌లు, ఫుడ్ కోర్టు, ఫైన్-డైనింగ్ వంటివి ఉంటాయి. వీటికి అదనంగా 3 స్టార్ సదుపాయాలతో బడ్జెట్ హోటల్ కూడా నిర్మిస్తారని ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్‌లు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ కూడా ఇచ్చినట్టు తెలిపారు. మూడేళ్లలో పూర్తి చేయాలనే గడువుతో ఈ ప్రాజెక్టు చేపడుతున్నామని, ఇది విశాఖపట్నం ప్రజలకు, పర్యాటకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

ప్రజలకు చేరువగా పంచాయతీరాజ్ సేవలు

... 5వ పేజీ తరువాయి

ద్వారా గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఇతర పథకాల అమలుపై పర్యవేక్షణకు మరింత వెసులుబాటు కలుగుతుందన్నారు. ఈ సంస్కరణల వల్ల పంచాయతీరాజ్ విభాగంలో ఎప్పుడు లేని విధంగా వేల సంఖ్యలో పదోన్నతులు లభించాయన్నారు. దీంతో వారంతా ఉత్సాహంతో ప్రజలకు సేవచేసే అవకాశం లభించిందన్నారు. విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవ తీసుకుని పంచాయతీరాజ్‌లో పెనుమార్పులు తీసుకువచ్చారని, దీనివల్ల ఉద్యోగులకు అనేక ప్రయోజనాలు లభించాయన్నారు. కొత్తగా ఏర్పాటుచేసిన డీడీవో వ్యవస్థ వల్ల పది వేల మంది ఉద్యోగులు/అధికారులకు పదోన్నతులు లభించాయన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో రాజ్‌కుమార్, విశాఖ డీడీవో ఉషారాణి, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాసరావు, ఇతర అధికారులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు మెగా పేరెంట్, టీచర్ మీటింగ్

... 5వ పేజీ తరువాయి

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్, సభ్యులు, దాతలు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారు. తొలుత ప్రధానోపాధ్యాయుడు పాఠశాల ప్రగతి నివేదిక సమర్పిస్తారు. విలువలతో కూడిన విద్యపై ఇద్దరు, ముగ్గురు విద్యార్థులతో నీతి కథలు, పద్యాలు చెప్పిస్తారు. అనంతరం తల్లిదండ్రులకు ఏమైనా సందేహాలుంటే నివృత్తి చేసుకోవచ్చు. ఈ సందర్భంగా ప్రతి పాఠశాలలో సైన్స్, క్రీడా పరికరాలలు, లైబ్రరీ పుస్తకాలు, విద్యార్థులు తయారుచేసిన చార్టులతో ఎగ్జిబిషన్ ఏర్పాటుచేస్తారు. అనంతరం మధ్యాహ్న భోజనం అందించడంతో కార్యక్రమం ముగుస్తుంది. పేరెంట్, టీచర్ సమావేశాల నిర్వహణపై అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఇప్పటికే తల్లిదండ్రులు, దాతలు, పాఠశాల పరిధిలో ప్రజాప్రతినిధులు, అభివృద్ధికమిటీల ప్రతినిధులకు సమాచారం అందించామన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు హాజరై పిల్లల పురోగతిని తెలుసుకోవాలని, అప్పుడే వారంతా మంచి పౌరులగా ఎదుగుతారని అన్నారు.

కాంట్రాక్టర్లతో అండర్ స్టాండింగ్!

... 5వ పేజీ తరువాయి

ఏమిటని స్టాండింగ్ కమిటీ సభ్యులు కొంతమంది...అధికారులను ప్రశ్నించినట్టు తెలిసింది. ఆయా అధికారులు సంబంధిత కాంట్రాక్టర్లను పిలిచి 'మీ అంశాలను స్టాండింగ్ కమిటీ ఆమోదానికి పెట్టాం. అక్కడ ఆమోదం పొందాలంటే స్టాండింగ్ కమిటీ సభ్యులను కలిసి మాట్లాడుకోండి' అని సూచించినట్టు సమాచారం. దీంతో ఆయా కాంట్రాక్టర్లు ప్రస్తుత స్టాండింగ్ కమిటీ వ్యవహారాలను చక్కబెట్టడంలో కీలకంగా వ్యవహరిస్తున్న ఒక సభ్యుడితోపాటు మరో సభ్యురాలి భర్తను కలిసి తమ అంశాలను కమిటీ సమావేశంలో ఆమోదించాలని కోరారు. దీనికి స్టాండింగ్ కమిటీ సభ్యుడు, మరో సభ్యురాలి భర్త తమకు 12 శాతం కమీషన్ ఇవ్వాలని డిమాండ్ చేసినట్టు కొందరు కాంట్రాక్టర్లు చెబుతున్నారు. గత సమావేశంలో పది శాతం కమీషన్ ఉండేది కదా?...అని సంబంధిత కాంట్రాక్టర్లు ప్రశ్నించగా, మరో మూడు నెలల్లో తమ పదవీకాలం అయిపోతుందని, స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో తాము ఒక్కొక్కరం రూ.ఐదేసి లక్షలు ఖర్చుపెట్టామని, ఆ డబ్బులు తిరిగి రాబట్టుకోకపోతే ఎలా?...అని ఎదురు ప్రశ్నించినట్టు ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ఇప్పుడు తాము తిరస్కరిస్తే మరో రెండు నెలల వరకు అజెండాలోకి రాదని పరోక్షంగా బెదిరించడంతో ఆయా కాంట్రాక్టర్లు 12 శాతం కమీషన్ ఇచ్చేందుకు అంగీకరించినట్టు తెలిసింది. యోగాంధ్ర కోసం రోడ్లు, ఫుట్‌పాత్‌ల మరమ్మతు పనులు చేసిన కాంట్రాక్టర్ ఒకరికి రూ.1.2 కోట్లు బిల్లు చెల్లించాల్సి ఉండడంతో...అతని వద్ద స్టాండింగ్ కమిటీ సభ్యురాలి భర్త రూ.14 లక్షలు తీసుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. స్టాండింగ్ కమిటీలోని 257 అంశాల అజెండాకు సంబంధించి గురువారం నాటికి రూ.15 లక్షలు వసూలుకాగా, శుక్రవారం నాటికి మరో రూ.పది లక్షలు వరకు వసూలవుతుందని సభ్యులు అంచనా వేస్తున్నట్టు కార్పొరేటర్లు కొందరు చెబుతున్నారు. ఇదికాకుండా జీవీఎంసీలో కీలక ప్రజా ప్రతినిధి పేరుతో ప్రైవేటు వ్యక్తి ఒకరు అదనంగా వసూళ్లకు పాల్పడుతున్నట్టు కాంట్రాక్టర్లు గగ్గోలుపెడుతున్నారు. స్టాండింగ్ కమిటీ పేరుతో 12 శాతం కమీషన్ తీసుకున్నారని చెబితే, దాంతో తమకు సంబంధం లేదని సమాధానం అంటున్నారని, బిల్లులు రాకపోతే వడ్డీల భారం పెరిగిపోతుంది కాబట్టి, ఎందుకొచ్చిన తలనొప్పి అనే భావనతో అడిగినంత ఇచ్చేస్తున్నామని కాంట్రాక్టర్లు వాపోతున్నారు.

ఉక్కుకు తొలగని చిక్కులు

... 5వ పేజీ తరువాయి

తీవ్ర జాప్యం చేయడం వల్ల ప్లాంటుకు నష్టం జరుగుతోంది. తాము చెప్పిన మాట వినడం లేదని అత్యంత ముఖ్యమైన అధికారులను సైతం యాజమాన్యం సస్పెండ్ చేసి పక్కన పెడుతోంది. అర్హత, అనుభవం లేని వారికి బ్లాస్ట్ ఫర్నేస్ వంటి కీలక విభాగాలు అప్పగిస్తోంది.

కల్పించుకోవాలని కోరుతున్న ఎమ్మెల్యే

ప్లాంటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా జోక్యం చేసుకోవాలని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అసెంబ్లీలోనే కోరారు. డబ్బులు అయితే ఇప్పించగలం కానీ, రోజువారీ వ్యవహారాలు యాజమాన్యమే చూసుకోవాలని, ఉద్యోగులు దానికి సహకరించాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మొదట్లో సూచించారు. కానీ ప్రస్తుత యాజమాన్యం...ప్రజా ప్రతినిధుల సూచనలు పరిగణనలోకి తీసుకోకుండా నచ్చినట్టు వ్యవహరిస్తుండడంతో ఇబ్బందులు అధికమయ్యాయి. ఎంపీ చెప్పినా, ఎమ్మెల్యే చెప్పినా కాంట్రాక్టు వర్కర్ల తొలగింపు ప్రక్రియ ఆగడం లేదు. నిర్వాసితులను సైతం పక్కన పెడుతున్నారు. ఈ నేపథ్యంలో విశాఖ ఎంపీ శ్రీభరత్ బుధవారం కేంద్ర ఉక్కు శాఖ మంత్రిని ఢిల్లీలో కలిసి స్టీల్ ప్లాంటులో నిర్ణయాలు వేగవంతంగా తీసుకొని, అమలు చేయడానికి పూర్తిస్థాయి సీఎండీని నియమించాలని కోరడం గమనార్హం. ప్రస్తుతం ఇన్‌చార్జి సీఎండీగా ఉన్న సక్సేనా పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగిసిపోతుంది. ఇక్కడే కొనసాగడానికి ఆయన యత్నిస్తున్నట్టు సమాచారం. అది సరైన నిర్ణయం కాబోదని, ఆయనను మార్చడంతో పాటు ఖాళీగా ఉన్న డైరెక్టర్ పోస్టులను కూడా భర్తీచేయాలని ఇక్కడి బీజేపీ నాయకులు కూడా కేంద్రాన్ని కోరడం విశేషం.

కేంద్ర మంత్రి పర్యటన రద్దు

ఉత్తరాంధ్రలోని ఫెర్రో అల్లాయిస్ కంపెనీల ప్రతినిధులతో నోవాటెల్ హోటల్‌లో గురువారం ఒక సమావేశాన్ని ఎంటఐఎల్ సీఎండీ హోదాలో సక్సేనా నిర్వహించాలని అనుకున్నారు. దీనికి కేంద్ర ఉక్కు శాఖా మంత్రి కుమారస్వామిని ఆహ్వానించారు. అయితే ఏ కారణాలతోనే మంత్రి రాలేదు. దాంతో సమావేశం రద్దయినట్టు తెలిసింది. దీనిపై అధికారులు పెదవి విప్పడం లేదు.

అందుబాటులోకి ఐదు సౌకర్యం సెంటర్లు

డాబాగార్డెన్స్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : దక్షిణ నియోజకవర్గం జోన్ 4 పరిధిలోని 28 నుంచి 39వ వార్డులకు చెందిన ప్రజల కోసం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు కొత్తగా ఐదు సౌకర్యం సెంటర్లు ఏర్పాటు చేసినట్టు జోన్ 4 కమిషనర్ మల్లయ్యనాయుడు తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 28వ వార్డు దసపల్లా హిల్స్ సచివాలయం, 32వ వార్డు అల్లిపురం, 37వ వార్డు నేవల్ క్యాంటీన్, 36వ వార్డు రంగిరీజు వీధి, 39వ వార్డు మౌలాలి పంజా సచివాలయాల్లో ఈ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

స్క్రబ్ టైఫస్‌పై అవగాహన సదస్సు

మహారాణిపేట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రాణాంతకం కాదని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు సాయి సునీల్ కిశోర్ అన్నారు. గురువారం కేజీహెచ్ డౌన్‌లో ఉన్న మెడికవర్ తల్లి, పిల్లల ఆస్పత్రిలో స్క్రబ్ టైఫస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధిని బుష్ టైఫస్ అని కూడా అంటారని, మూడు నెలల్లో 11 మంది పిల్లలకు చికిత్స అందించినట్టు తెలిపారు. చలి జ్వరం, దద్దురులు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రతించాలన్నారు.

నిత్యాన్న ప్రసాద పథకానికి రూ. లక్ష విరాళం

సింహాచలం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్న ప్రసాద పథకానికి గాజువాక ప్రాంతానికి చెందిన డా. జె. రమణ ప్రసాద్ రూ. లక్ష విరాళంగా సమర్పించారు. విరాళాన్ని చెక్ రూపంలో దేవస్థానం అన్నప్రసాద విభాగం పర్యవేక్షణాధికారి పాలూరి నరసింగరావుకు గురువారం ఆయన అందజేశారు.

జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగంపై సమీక్ష

డాబాగార్డెన్స్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో ఇంజనీరింగ్ విభాగంపై ఏడీసీ ఎస్ఎస్ వర్మ, చీఫ్ ఇంజనీర్ సత్యనారాయణరాజు, పర్యవేక్షక ఇంజనీర్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పబ్లిక్ వర్క్స్, మెకానికల్ పనులు, తాగునీటి సరఫరా తదితర వాటిపై సుదీర్ఘంగా చర్చించి కొన్ని సూచనలు చేశారు. నగరంలో ప్రధాన రహదారులకు అదనంగా స్పీడ్ బ్రేకర్లు వేస్తున్నారని, సేఫ్టీ కమిటీ నిర్ణయం మేరకే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే 15వ ఆర్థిక సంఘానికి సంబంధించి ఎంత కేటాయింపు జరిగింది ? ఎంత ఖర్చు చేశారు ? ఎంత విడుదల కావాల్సి ఉందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. పీజీఆర్ఎస్‌లో రోడ్లపై గుంతలు, కాలువలు, తాగునీటి సరఫరా విభాగంపై అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం బీచ్ రోడ్డును ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు చేపట్టనున్న ప్రాజెక్టుల గురించి ప్రజెంటేషన్ తిలకించారు. ఈ సమావేశంలో పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ కేతన్ గార్గ్

స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు మద్దతుగా సీఐటీయూ ఆందోళన

మహారాణిపేట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరుగుతున్న అవినీతిపై న్యాయ విచారణ జరపాలని, కార్మికులకు పూర్తిస్థాయిలో జీతాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు మద్దతుగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు గురువారం జగదాంబ జంక్షన్‌లో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీటూ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ నరసింగరావు మాట్లాడుతూ చట్ట ప్రకారం ప్రతి సెక్టార్‌కు సొంత గనులు కేటాయించాలి, కానీ విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు ఎందుకు కేటాయించడం లేదో కేంద్రం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ నాణ్యతను దెబ్బ తీయాలని సీఎండీ కుట్ర చేస్తున్నారని, అందుకే నాసిరకం ఉత్పత్తి ఇస్తున్నారని విమర్శించారు. కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఉత్పత్తితో ముడి పెట్టి జీతాల్లో కోత విధిస్తున్నారని తెలిపారు, ఇప్పటికే పది వేల మంది కార్మికులును తొలగించారని, మిగిలిన వారు కూడా రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. వీటన్నింటికి కేంద్ర ఉక్కు శాఖా మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జగ్గునాయుడు, ఆర్‌కేఎస్‌వీ కుమార్, లోకనాథం, పి. మణి, సుబ్బారావు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న సీఐటీయూ నాయకులు

సామూహిక వ్రతాలు



వ్రతంలో పాల్గొన్న దంపతులు

మహారాణిపేట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఇసుకకొండలో ఉన్న రమా సత్యనారాయణస్వామి ఆలయంలో మార్గశిర పౌర్ణమి పురస్కరించుకుని గురువారం సామూహిక వ్రతాలు నిర్వహించారు. తొలుత స్వామి, అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు జరిపారు. అనంతరం వ్రతాలు చేశారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈఓ రాజగోపాలరెడ్డి భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టారు.

త్వరలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి ఎన్నిక

మహారాణిపేట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి ఎన్నిక త్వరలో జరగనున్నట్టు ఏఐ సీసీ అధికార ప్రతినిధి సునీల్ అహీరా తెలిపారు. గురువారం ఆయన నగరంలోని పార్టీ కార్యాలయంలో విలేకరు లతో మాట్లాడారు. అధ్యక్ష పదవికి 18 మంది దరఖాస్తు చేసుకోగా 5 మందిని తుది దశకు ఎంపిక చేశామన్నారు.

భక్తుల సేవలో కనకమహాలక్ష్మి బ్యాంకు



మజ్జిగ, చిల్లర నాణేలను పంపిణీ చేస్తున్న బ్యాంక్ సిబ్బంది

మహారాణిపేట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : వన్‌టౌన్‌లో ఉన్న కనక మహాలక్ష్మీ అమ్మవారి ఆలయానికి వచ్చిన భక్తులకు కనక మహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ సిబ్బంది గురువారం మజ్జిగ, చిల్లర నాణేలు పంపిణీ చేశారు. వన్‌టౌన్ టౌన్ కొత్త రోడ్డు ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేసిన కనక మహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. బ్రాంచ్ మేనేజర్ కె. విశ్వనాథం, డిప్యూటీ మేనేజర్ జె. శంకర్, సిబ్బంది స్వయంగా భక్తులకు మజ్జిగ అందించారు. అలాగే చుట్టు పక్కల ఉన్న వ్యాపారులు రూ. 5, రూ. 10, రూ. 20 చిల్లర నాణేలను రూ. 35 వేలు వరకు తీసుకున్నారు.

ఆర్గానిక్ ఉత్పత్తులతో ఆరోగ్యం

» బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్



ఆర్గానిక్ ఉత్పత్తులను పరిశీలిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

మద్దిలపాలెం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) సంపూర్ణ ఆరోగ్యానికి ఆర్గానిక్ ఉత్పత్తులు మేలు చేస్తాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఆర్గానిక్ మేళాను గురువారం ఆయన ప్రారంభించారు. దీనిని ఏపీ వ్యవసాయ, ఉద్యానవన శాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, వారాహి ఫెడరేషన్, హలో వైజాగ్, టెర్రస్‌గార్డెన్ గ్రూప్‌లు, గ్రీన్ క్లైమేట్, అగ్రి డీఎస్‌ఏ వెంచర్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.ప్రకృతి ఆధారంగా పండే పంటలుఆరోగ్యానికి మేలు చేస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ మిద్దె తోటలు పెంచాలని పిలుపునిచ్చారు.

రైతు సాధికారిత సంస్థ ఉత్తరాంధ్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబూరావునాయుడు మాట్లాడుతూ తమ సంస్థ ప్రకృతి ఆధారంగా పంటలు పండించడానికి రైతులతో కలిసి పనిచేస్తోందన్నారు. మేళాలో ఏర్పాటు చేసిన కట్టె గానుగ, బుద్ధుడు, అల్లూరి సీతారామరాజు, బిర్సా ముండా విగ్రహాలు, పుంగనూరు ఆవులు, కుమ్మరి సారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గరిజనుల థింసా నృత్యం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ రమణమూర్తి, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పేరి రామకృష్ణ, భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ కార్యదర్శి జలగం కుమారస్వామి, నిర్వహకులు దాట్ల సుబ్రహ్మణ్యవర్మ, జేవీ రత్నం, రైతులు పాల్గొన్నారు.



పండ్లు, కూరగాయలు, ఔషధాల స్టాల్ వద్ద కొనుగోలుదారులు

గ్రీన్‌బెల్ట్ ఆక్రమణ

» చెట్టు తొలగించి వ్యాపారాలకు మార్గం
» కనిపించకుండా ఏర్పాటు చేసిన బోర్డు



కనిపించకుండా ఏర్పాటు చేసిన జీవీఎంసీ గ్రీన్‌బెల్ట్ బోర్డు



గ్రీన్ బెల్ట్ ఆక్రమించి దుకాణాల ముందు నిర్మించిన ఫ్లాట్‌ఫాం

మద్దిలపాలెం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : మద్దిలపాలెం వద్ద జాతీయ రహదారిపై ఉన్న గ్రీన్‌బెల్ట్ ఆక్రమణలకు గురవుతోంది. పచ్చని చెట్లు తొలగించి కొందరు ఎంచక్కా వ్యాపారాలకు రహదారులుగా వినియోగిస్తున్నారు. వ్యాపారులు బహిరంగంగా గ్రీన్‌బెల్ట్ తొలగించి వాడుకుంటున్నా జీవీఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదు. గత నెల 21న మద్దిలపాలెం జాతీయ రహదారి ఆటోమోటివ్ దరి వంశీ ఫంక్షన్ హాలు భవనంలో భారీ అగ్ని ప్రమాదం జరిగిన విషయం విదితమే. ఇక్కడి ఐదు అంతస్తుల ఈ కమర్షియల్ భవనం జాతీయ రహదారికి ఆనుకుని ఉంది. భవనానికి ముందు గ్రీన్‌బెల్ట్ కూడా ఉంది. గ్రీన్ బెల్ట్‌ను తొలగించి భవన నిర్వాహకులు తమ వ్యాపారాలకు వినియోగించుకుంటున్నారు. పచ్చని చెట్లు తొలగించి భవనంలోని షోరూమ్‌లకు రహదారులు ఏర్పాటు చేసుకున్నారు. దాదాపు వంద మీటర్లున్న గ్రీన్‌బెల్ట్‌ను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారు.

ప్రోటోకాల్ వెహికల్స్‌కు తలనొప్పి..

వంశీ ఫంక్షన్ భవనం ఎదురుగా గ్రీన్‌బెల్ట్ తొలగించడం ట్రాఫిక్ పోలీసులకు ఇబ్బందిగా మారింది. ప్రోటోకాల్ వాహనాలు వచ్చినప్పుడు ట్రాఫిక్‌ను నిలిపివేస్తున్నారు. అటువంటిసమయంలో వంశీ ఫంక్షన్ హాలు భవనం నుంచి వాహనాలు హఠాత్తుగా హైవే మీదకు వచ్చేస్తున్నాయి. వీఐపీల కాన్వాయ్ వెళ్తున్నప్పుడు ఇక్కడ వాహనాలు అడ్డంగా రావడంతో ట్రాఫిక్ పోలీసులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రీన్‌బెల్ట్ ఓపెన్ చేసి రహదారి ఎందుకు వేశారని పోలీసులు ప్రశ్నిస్తే.. జీవీఎంసీ వారే వేసుకోమన్నారని సమాధానమిచ్చారని ఫంక్షన్ హాలు నిర్వాహకులు చెబుతున్నట్టు తెలిసింది. అలాగే తొలంగించిన గ్రీన్‌బెల్ట్ ప్రాంతం వద్ద 'జీవీఎంసీ గ్రీన్‌బెల్ట్' అని చిన్న బోర్డు కూడా ఏర్పాటు చేశారు. అయితే, ఈ బోర్డు ఎవరికీ కనిపించదు. అందుకే భవనం ముందు గ్రీన్‌బెల్ట్ ఉన్నట్టు కూడా తెలియడం లేదు. దగ్గరకు వెళ్లి పరిశీలనగా చూస్తే గాని గ్రీన్‌బెల్ట్ అని ఎవరికీ అర్థం కాదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇటువంటి లోపాలను చక్కదిద్దాలని పలువురు కోరుతున్నారు.

రోడ్ల విస్తరణకు చర్యలు చేపట్టాలి

» జీవీఎంసీ అధికారులకు ఎమ్మెల్యే వెలగపూడి ఆదేశం



పెదగదిలి-తోటగరువు ప్రధాన రోడ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి, పాల్గొన్న టీడీపీ నేత ఒమ్మి సన్యాసిరావు తదితరులు

ఆరిలోవ డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : పెదగదిలి నుంచి తోటగరువు వరకు ప్రదాన రోడ్లు 80 అడుగుకు విస్తరణ చేపట్టాలని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పేర్కొన్నారు. గురువారం ఆయన పెదగదిలి నుంచి తోటగరువు వరకు క్షేత్ర పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటగరువు వరకూ ప్రధాన రోడ్లలో రైతుబజార్, కల్యాణ మండపం, హైస్కూల్, దేవాలయాలు, ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు అంతర్జాతీయ షటిల్ బ్యాడ్మింటన్ అకాడమీ వంటివి ఉండటం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయని, సాయంత్రం ముగిసిన చీకటి అయ్యేసరికి ఈ మార్గంలో అధికంగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. అందుకు ఈ రోడ్డును సుమారు 80 అడుగులకు విస్తరించి, రెండు లైన్లుగా ఏర్పాటు చేసి సెంటర్ లైటింగ్, మధ్య డివైడర్‌లో అందమైన చెట్లతో పాదచారులకు ఫుట్‌పాత్‌తో పాటు వెంటనే నిర్మాణం చేపట్టాలని జీవీఎంసీ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో జీవీఎంసీ డీఈ వెంకటరావు, ఎలక్ట్రికల్ డీఈ అన్నం నాయుడు, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి ఒమ్మి సన్యాసిరావు, కార్పొరేటర్ మద్దిల రామకృష్ణ, నాయకులు ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, ముగడ రాజారావు, బుడుమూరు గోవింద్, ఒమ్మి పోలారావు, మద్దిల రాజేష్, క్యాటరింగ్ రాజు, వేముల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

గీత కులాల అభివృద్ధికి ఐక్యత అవసరం

» రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్



వనసమారాధన పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాశ్

ఎంవీపీ కాలనీ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : గీత కులాల అభివృద్ధి కోసం అంతా ఐక్యంగా కలిసి ముందుకు సాగాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్ పిలుపునిచ్చారు. ఎంవీపీ కాలనీలోని గురువారం వీఎమ్మార్డీఏ కల్యాణ మండపంలో విశాఖ అర్బన్ గీత కులాల సంఘం ఏర్పాటు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 శాతం గీత కులాల వారు ఉన్నారని, అయితే మరింత ఐక్యత కోసం అందరూ కలసి నడవాల్సిన అవసరం ఉందన్నారు. జనవరి నాలుగున ముడసర్లోవలో నిర్వహించనున్న గీత కులాల వన సమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంత్రి సుభాశ్ విడుదల చేశారు. కార్యక్రమంలో కార్పొరేటరు అప్పారి శ్రీవిద్య, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

పాలిథిన్ కవర్లు వినియోగిస్తే కఠిన చర్యలు

» పాన్ షాప్ యజమానికి రూ.2 వేల జరిమానా

వెంకోజీపాలెం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : దుకాణాల వద్ద డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయకున్నా, పాలిథిన్ కవర్లను వినియోగించినా కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా భారీ జరిమానాలు విధించనున్నట్టు 23వ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం ఎంఎంటీసీ కాలనీ త్రిమూర్తిక వేంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో దుకాణాల వద్ద డస్ట్‌బిన్ ఉపయోగించకపోవడమే కాకుండా పాలిథిన్ కవర్లను వినియోగిస్తున్న పాన్ షాప్ యజమానికి అపరాధ రుసుం రూ.2 వేలు విధించారు. మరోసారి వినియోగిస్తే దుకాణం మూసివేతకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కనకమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆరిలోవ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఆరిలోవలోని ఎస్కేఎంఎల్ నగర్‌లోని శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవాలయం గురువారం వేకువ జాము నాలుగు గంటల నుంచి మహిళ భక్తులతో కిటకిటలాడింది.ఈ సందర్భంగా మహిళలు వేకువ జామున కలశాలతో అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని పసుపు, కుంకుమతో ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.

ఆదమరిస్తే.. అంతే సంగతులు

» కుంగిపోవడంతో ప్రమాదకరంగా బీచ్‌రోడ్డు
» నెల రోజులుగా కావస్తున్నా పూడ్చని జీవీఎంసీ యంత్రాంగం



కుంగిపోయిన రోడ్డు

విశాఖపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : బీచ్‌రోడ్డులో సీహారియర్ మ్యూజియం ఎదురుగా రోడ్డు కుంగిపోయి పెద్దగొయ్యి ఏర్పడింది. నెల రోజులకు పైనే గడుస్తున్నా జీవీఎంసీ అధికారులు దీనికి మరమ్మతు చేయకపోవడంతో అలాగే ఉండిపోయింది. వాహన చోదకులు ఆ గొయ్యిని గమనించకుండా వాహనంనడిపితే ప్రమాదానికి గురవుతారని గుర్తించిన పోలీసులు గొయ్యి చుట్టూ స్టాపర్లను ఏర్పాటు చేశారు. వాహనచోదకులు స్టాపర్‌లను గమనించి దూరం నుంచి వాహనం నడపడం ద్వారా ప్రమాదాల బారిన పడకుండా ఉంటారనేది పోలీసులు భావన. అయితే గొయ్యిని శాశ్వతంగా పూడ్చడంపై జీవీఎంసీ అధికారులు దృష్టిసారించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు



ఈస్టు పాయింట్ కాలనీ రహదారిలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లు

పెదవాల్తేరు, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 20వ వార్డు ఈస్టు పాయింట్ కాలనీ డివైడర్‌పై ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు ఉన్నాయి. చినవాల్తేరులోని ప్రభుత్వ మానసిక ఆస్పత్రి నుంచి వుడా పార్కు వెళ్లే రహదారి మధ్యలోని కేడీపీఎం హైస్కూల్‌కు వేళ్లే రహదారిలో డివైడర్‌పై ఈ విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ దారిలోని ప్రతి రోజు కేడీపీఎం స్కూల్‌కు వేళ్లే విద్యార్థులు, ఈస్టు షిర్డీ సాయిబాబా ఆలయానికి వేళ్లే భక్తులు, వాహనదారులు, బాటసారులు ఈ రహదారుల్లోనే వెళతుంటారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వీరంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకముందే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

శివాజీ పార్కు వద్ద చెత్తాచెదారం



శివాజీ పార్కు తూర్పు గేటు వద్ద డంపింగ్ యార్డును తలపిస్తున్న చెత్త

ఎంవీపీ కాలనీ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఇదేమీ డంపింగ్ యార్డు కాదు. శివాజీ పార్కు తూర్పు గేటు వద్ద నివాస కాలనీని ఆనుకుని ఉన్న చెత్తాచెదారం.ఎప్పటి నుంచి పోగయ్యిందో గాని, భారీ కుప్పగా ఉంది. ఎండిన కొమ్మలు, ఇతరత్రా చెత్తా చెదారంతో ఉన్న ఈ గుట్టకు చిన్న నిప్పు రవ్వ తగిలితే పెద్ద ప్రమాదమే అనడంలో సందేహం లేదు. ఈ గేటును ఆనుకుని నివాసాలు ఉన్నాయి.

అధికారులు తక్షణం ఈ వ్యర్థాల తరలింపునకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతీయులు, పార్కు లోపల ఈ పరిస్థితిని చూసిన సందర్శకులు కోరుతున్నారు.

ఘంటసాల సేవలు అమోఘం

» జయంతి సందర్భంగా పలువురి నివాళి



ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్వర్యంలో నివాళులు అర్పిస్తున్న కొణతాల రాజు, ఎ.కిశోర్‌కుమార్, చెన్నా తిరుమలరావు తదితరులు

పెదవాల్తేరు, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : అమర గాయకుడు ఘంటసాల చిత్ర సీమకు అందించిన సేవలు చిరస్మరణీయమైనవని పలువురు వక్తలు ప్రశంసించారు. ఘంటసాల 92వ జయంతి సందర్భంగా ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్వర్యంలో గురువారం ఆర్కే బీచ్ రోడ్డులోని ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విశాఖ సకల కళాకారుల సంఘం గౌరవాధ్యక్షుడు కొణతాల రాజు మాట్లాడుతూఘంటసాల గాయకుడిగా, సంగీత దర్శకుడిగా, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడి జైలుకు వెళ్లిన దేశభక్తుడిగా అందరికీ గుర్తుండిపోతారన్నారు. కర్షక దేవోభవ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆడారి కిశోర్‌కుమార్ మాట్లాడుతూ ఘంటసాలకు భారతరత్న ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు, ప్రతినిధులు జి.త్యాగరాజు, మెలోడి సత్యనారాయణ, ఎంవీఆర్ నాగేశ్వరరావు, మను పల్లా, సీఎన్ తిలక్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలు చట్టాల గురించి అవగాహన పెంచుకోవాలి

సీతంపేట, డిసెంబర్ 3 (ఆంధ్రజ్యోతి) : మహిళలందరూ బాలికలు చట్టాల గురించి అవగాహన పెంచుకోవాలని విశాఖ జిల్లా సెక్రటరీ లీగల్ సర్వీస్ ఆథారిటీ అండ్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసినాయుడు పేర్కొన్నారు. గురువారం ద్వారకానగర్‌లోని బాబావు సేవా సంఘం ఆధ్వర్యంలో మహిళలు, బాలికల కోసం లీగల్ అవేర్నెస్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమానికి సేవా సంఘం అధ్యక్షురాలు పి.అంతర్వేది, ప్రధాన కార్యదర్శి వై.రమణి పాల్గొన్నారు.

సినిమా గైడ్

● **ఆంధ్రా కింగ్ తాలూకా** : శరత్, మెలోడి, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీ కన్య (గాజువాక), ఎస్.వి.సి. లిఖిత (శ్రీహరిపురం).
● **ప్రేమంటే** : సంగమ్, కామేశ్వరి (మద్దిలపాలెం), శ్రీవెంకటేశ్వర-1, ఎస్.వి.సి. గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి).
● **12ఎ రైల్వే కాలనీ** : లీలామహల్, రామ, నటరాజ్ (పెందుర్తి). మిని మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ).
● **రాజు వెడ్స్ రాంబాయి / మఫ్టీపోలీసు** : జగదాంబ
● **శిసు / రాజు వెడ్స్ రాంబాయి** : శారదా
● **పాంచ్‌మినార్ / ఇట్లు మీ ఎదవ** : రమాదేవి
● **ది గర్ల్ ఫ్రెండ్** : శ్రీకన్య, కిన్నెర (మద్దిలపాలెం), నటరాజ్-2 (పెందుర్తి).

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 19, టమాటా 45, వంకాయలు (తెలుపు) 44, వంకాయలు (నలుపు) 64, బెండకాయలు 52, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 48, బీరకాయలు 44, ఆనపకాయ 24, కాలీఫ్లవర్ 34, క్యాబేజి 20, క్యారెట్ 54, దొండకాయలు 32, బంగాళ దుంపలు 18, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది) 62, బరబాటి 46, ముల్లంగి 30ఖరి, నిమ్మకాయలు (కిలో) 50, బద్దచిక్కుడు 56, దోస కాయలు 22, వెల్లుల్లి (పెద్దవి) 64, కొబ్బరికాయ (పెద్దది) 30, బీన్స్ (పెన్సిల్) 50, కీరదోస 22, కాప్సికమ్ 68, పొట్లకాయ (పెద్దది) 26, చేమదుంపలు 26, చిలగడదుంపలు 32, కంద 50, దేముడు చిక్కుడు 56, గోరు చిక్కుడు 54, కూర పెండలం 36, బ్రకోలి 45, పనస పొట్టు 180, కొండఉసిరి 70, కరివేపాకు (కిలో) 70, కొత్తిమీర (పెద్దకట్ట) 25, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 60, బూడిద గుమ్మడికాయ 20, క్రపెండలం 20, మామిడి అల్లం 64, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 50.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	640
విజయనగరం	644
శ్రీకాకుళం	644

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	118
లైవ్ ధర	138
విత్ స్కిన్	246
స్కిన్‌లెస్	256

రైతుబజార్‌లో బినామీలదే హవా

» స్టాల్ ఒకరిది.. నిర్వాహకులు వేరొకరు
» ఒకపూటకు అద్దె చెల్లిస్తూ.. రెండు పూటలా వ్యాపారం
» అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఆరోపణలు



పెదవాల్తేరు, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : 'పేరు గొప్ప ఊరు దిబ్బ' చందంగా ఉంది పెదవాల్తేరు రైతుబజార్ పరిస్థితి. తరచూ వివాదాలకు కేంద్రంగా మారుతోంది. నిర్ధారిత ధరల కంటే అధికంగా కూరగాయలు విక్రయించడం, ఒకరికి బదులు మరొకరు స్టాల్స్‌లో విక్రయాలు చేయడం, ఎవరైనా ప్రశ్నిస్తే వినియోదారులపై తిరగబడటం ఇక్కడ పరిపాటిగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా అనధికారిక దందాలు చేయడం, పెద్ద మొత్తంలో కూరగాయలను ఉదయం వేళల్లో బయట హోల్‌సేల్ వాపారులకు, హోటళ్ల నిర్వాహకులకు విక్రయించడం ఇక్కడ నిత్యకృత్యమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

తాజాగా.. ఈ రైతుబజార్లో దుకాణాలను అద్దె తీసుకున్న వారి వ్యవహార శైలి వివాదాస్పదంగా మారుతోంది. రైతుబజార్లో విక్రయాలు జరిపే రైతులంతా తమ దుకాణాలకు నిర్దీత అద్దెను చెల్లించాల్సి ఉంటుంది. సాధారణంగా ఉదయం, సాయంత్రం వేళల్లో విక్రయాలు జరపడానికి ఒక్కో దుకాణానికి రూ.9 వేలు అద్దె రూపంలోచెల్లించాల్సి ఉంటుంది. ఉదయం వేళల్లో విక్రయానికి రూ.6 వేలు, సాయంత్రం వేళల్లో విక్రయాలు చేసేవారు రూ.3 వేలు చొప్పున చెల్లించాలి. దీన్ని కొంత మంది కచ్చితంగా పాటిస్తుంటే, మరి కొందరు తమకు అనుకూలంగా దీన్ని మార్చుకుంటున్నారు. ఒక పూటకు అద్దె చెల్లిస్తూ రెండు పూటలా విక్రయాలు చేపడుతున్నారు. ఇటువంటి వారిని రైతుబజార్ అధికారులు, సిబ్బంది చూసీచూడనట్టు వదిలేస్తున్నారు. దీంతో వీరు యథేచ్ఛగా తమ వ్యాపారాలను సాగిస్తున్నారు. రైతు బజార్ అధికారులు సైతం దీనిపై పూర్తి స్థాయిలో దృష్టి సారించకపోవడం, వీరి పట్ల ఉదాసీనంగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది, ఇటువంటి అనధికారిక వ్యాపారులకు లోపాయికారిగా అధికారుల సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో నిబంధనల ప్రకారం అద్దెలు చెల్లిస్తున్న రైతులు నష్టపోతున్నారు. ఇటువంటి అడ్డగోలు వ్యాపారులను నిలువరించాలని రైతులు కోరుతున్నారు. జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారులు పూర్తి స్థాయిలో ఈ రైతు బజార్‌పై దృష్టి సారించి అర్హులను మాత్రమే రైతుబజార్‌లో స్టాళ్ల నిర్వహణకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. అప్పుడే తమకు పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందని పలువురు రైతులు పేర్కొంటున్నారు.

ఈ విషయమై ఎస్టేట్ అధికారి చినబాబును అడగ్గా.. రైతుబజార్‌లోని శన్నిబాబుకు అనారోగ్యం పాలై శస్త్రచికిత్స జరగడంతో ఆయన కుటుంబ సభ్యులకు 45 రోజుల పాటు స్టాల్ నిర్వహణకు మార్కెటింగ్ శాఖ డీడీ శ్రీనివాసరావు అనుమతితో అవకాశం కల్పించినట్టు చెప్పారు. ఉదయం, సాయంత్రం రెండు పూటలా రెండు పండ్ల దుకాణాలు తెరవడంతో గురువారం మార్కెటింగ్ శాఖ డీడీ శ్రీనివాసరావు, ఏడీ హెచ్ శ్యామల రైతు బజార్‌ను పర్యవేక్షించి దుకాణ నిర్వాహకులతో మాట్లాడి రెండు పూటలకు సంబంధించి అద్దె కడితేనే దుకాణాలు ఉదయం, సాయంత్రం తెరవాలని స్పష్టం చేసినట్టు ఈవో చెప్పారు. రైతుబజార్‌లో బినామీలకు స్థానం లేదన్నారు.

ఆసక్తికరంగా ఆలిండియా రైల్వే వెయిట్ లిఫ్టింగ్ టోర్నీ



86 కిలోల విభాగంలో విజేతలతో స్పోర్ట్స్ ఆఫీసర్ హరినాథ్, ప్రధానకార్యదర్శి ఉష

విశాఖపట్నం, స్పోర్ట్స్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : వాల్తేరు రైల్వే ఇండోర్ స్పోర్ట్స్ ఎన్‌క్లేవ్‌లో జరుగుతున్న అఖిల భారత రైల్వే పురుషుల మహిళల వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ టోర్నీ ఆసక్తికరంగా కొనసాగుతోంది. గురువారం జరిగిన పురుషుల 65 కిలోల విభాగంలో ఎం.రాజ (ఐసీఎఫ్), ఎస్.సౌరభ్ (ఐసీఎఫ్), రుద్రేశ్వర్ (ఎస్ఆర్); 71 కిలోల కేటగిరిలో టి.మాధవన్ (ఎన్ఆర్), ఎన్.అనిరుధ్ (ఎస్ఆర్), మంజునాథ్ (ఎస్‌డబ్ల్యూఆర్); మహిళల 69 కిలోల విభాగంలో రాఖీ హాల్దర్ (ఎస్ఆర్), భావన (ఎన్ఈఆర్), ఎల్.కౌషిక (ఈఆర్) స్వర్ణ, రజత, కాంస్య పతకాలు సాధించారు.

మతి స్థిమితం లేని వ్యక్తి అదృశ్యం

కంచరపాలెం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : మానసిక స్థితి సరిగా లేని వ్యక్తి అదృశ్యంపై కంచరపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు అందింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

ఐటీఐ జంక్షన్ శ్రీరామ్‌నగర్‌లో నివాసం ఉంటున్న సీహెచ్ గురుమూర్తి (42)కి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆటో నడుపుతు గురుమూర్తి జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలం అతడి మానసిక స్థితిసరిగా లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ తరుణంలో గత నెల 27న ఇంటి నుంచి బయటకు వెళ్లిన గురుమూర్తి తిరిగిరాలేదు. దీంతో కుటుంబ సభ్యులు అతడి కోసం ఇంటి ఇంటి చుట్టు పక్కలా, బంధువులకు ఆరా తీశారు. ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గురుస్వాములకు సత్కారం

సీతంపేట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 25వ వార్డు సీతంపేటలో శ్రీ అయ్యప్పస్వామి పీఠాధిపతులు 37వ సారి శబరిమల యాత్రకు 67 మంది స్వామిభక్తులు బయలుదేరారు. గురుస్వాములు పితాపురపు గిరిస్వామి 37వ యాత్ర చేస్తున్న నేపథ్యంలో గురుస్వామిని శాలువాతో టీడీపీ 25వ వార్డు అధ్యక్షుడు ఇసరపు వాసు సత్కరించారు.

యూజీడీ తవ్వకాలతో అవస్థలు

» ఛిద్రమవుతున్న రోడ్లు » వాహనాల రాకపోకలకు ఇబ్బందులు

మాధవధార, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : విశాఖ ఉత్తరంలోని మాధవధార, మురళీనగర్ మెయిన్‌రోడ్లపై భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ (యూజీడీ) పనులు నిరంతరంగా సాగుతూనే ఉన్నాయి. ఏళ్లగా ఇక్కడి రోడ్లను ఈ పనుల కోసం పదేపదే తవ్వడంతో కొత్తగా వేసిన రోడ్లు కూడా నామరూపాల్లేకుండా తయారవుతున్నాయి. తాజాగా మాధవధార తెన్నేటినగర్ నివాసిత ప్రాంతానికి ఎదురుగా బ్యాంక్ ఇండియా వద్ద ప్రధాన రహదారిలో యూజీడీ ప్రధాన పైపు లైన్ల నుంచి నివాసితుల ఇళ్లకు కనెక్షన్లు కలిపేందుకు రహదారిలో తవ్వకాలు జరిపి వదిలేశారు. పనుల కోసం తవ్విన రోడ్డులో కనీస మరమ్మతులు లేకుండా అలాగే వదిలిపోతున్నారు.

పైపులైన్ల అమరిక పనులు ముగిశాక నెలల తరబడి ఇలాగే ఉండడంతో కొత్తగా కోట్లాది ప్రజాధనం వెచ్చించి వేసిన తారు రోడ్లు అధ్వానంగా తయారవుతున్నాయి. వాహనాలతో రాకపోకలు సాగించలేక స్థానికులకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ అవస్థల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలని నివాసితులు, ఈ దారుల్లో నిత్యం ప్రయాణించే వారు కోరుకుంటున్నారు.


తవ్వకాల అనంతరం అరకొరగా మరమ్మతులు చేపట్టిన మురళీనగర్ మెయిన్‌రోడ్

నేటి మెగా పేరెంట్స్ సమావేశాలకు ఏర్పాట్లు పూర్తి

కంచరపాలెం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : నగరంలో గల ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం మెగా పేరెంట్స్ సమావేశాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సమావేశాలను ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించనున్నారు. విద్యార్థులు. తల్లిదండ్రులు పాల్గొననున్నారు. విద్య కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వివరణ, విద్యార్థి ప్రగతి, పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు తదితర అంశాలపై చర్చిస్తారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులకు పలు పోటీలను కూడా నిర్వహించనున్నారు. కప్పరాడ, ఆర్పీపేట, కంచరపాలెం, రాంజీ ఎస్టేట్, బర్మా కాలనీ, కె.కాలనీ, మర్రిపాలెం, సుభాష్ నగర్, తిక్కవానిపాలెం, ధర్మానగర్ తదితర పాఠశాలల్లో సమావేశాలను నిర్వహించనున్నారు.

అక్కయపాలెం : గ్రేటర్ విశాఖ 26వ వార్డు ఎన్జీజీవోస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించనున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయంతి రాధాకుమారి తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, అతిథులు, దాతలు పాల్గొంటారన్నారు. అలాగే లయన్స్ క్యాన్సర్, జనరల్ ఆస్పత్రి, విశాఖపట్నం ద్వారకానగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ అవగాహన శిబిరం జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా హాజరవ్వాలని కోరారు.

ఘనంగా శ్రీజగన్మాతక కళా సంక్షేమ సేవా సంఘం స్వర్ణోత్సవం

» వివిధ రంగాలకు చెందిన విశిష్ట వ్యక్తులకు సన్మానం

సీతంపేట, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో శ్రీజగన్మాతక కళా సంక్షేమ సేవా సంఘం స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వ్యవస్థాపకుడు వియ్యపు చిన్నారావు సారథ్యంలో వివిధ రంగాల్లో సేవలు అందించిన వారిని గుర్తించి ఘనంగా సన్మానించారు. ఈ స్వర్ణోత్సవంలో భాగంగా విశాఖలో గత 36 సంవత్సరాలపైగా ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవీ రాజశేఖర్‌ను ముఖ్య అతిథిగా విచ్చేసిన నగర మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, డాక్టర్ కేవీఎస్ మూర్తి, సాహితీవేత్త డీవీ సూర్యారావు చేతులమీదుగా ఘనంగా సన్మానించి ఆధ్యాత్మిక సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా మేడా మస్తాన్‌రెడ్డి, వర్రె నాంచారయ్య వ్యవహరించారు. కార్యక్రమానికి ముందు 'యాదవుడే మాధవుడు' చలన చిత్రాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో దర్శకులు గీతాప్రసాద్, రంగ స్థలం నటి శివజ్యోతి, వైకే రాజు, సన్‌మూర్తి, ఐమంది ఈశ్వరరావు కె.రంగారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై లోకో రన్నింగ్ సిబ్బంది నిరాహార దీక్ష

విశాఖపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : అఖిల భారత లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ పిలుపు మేరకు వాల్తేరు రైల్వే సిబ్బంది గురువారం పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం 48 గంటల నిరాహార దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు పాణికుమార్, వర్మ, ఆర్పీ సాహు, సంపత్ మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్స్‌ను ఉపసంహరించుకోవాలని, కిలోమీటర్ భత్యాన్ని 25 శాతం పెంచాలని, కిలోమీటర్ అలెవెన్స్‌లో 70 శాతాన్ని ఆదాయ పన్ను నుంచి మినహాయించాలని, అసిస్టెంట్ లోకో పైలట్ల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని, పిరియాడికల్ విశ్రాంతి 46 గంటలు ఉండాలని, లోకో క్యాబ్‌లో టూల్ బాక్స్, ఎఫ్ఎస్‌డీ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే లోకో పైలట్‌తో పాటుఅసిస్టెంట్ లోకో పైలట్‌కు రిలీఫ్ ఇవ్వాలనితదితర పలు సమస్యలపై యాజమాన్యం స్పందించి చర్యలు చేపట్టాలన్నారు.

లయన్స్ క్యాన్సర్ ఆస్పత్రికి రూ.1.5 లక్షల విరాళం

సీతంపేట, డిసెంబర్ 3 (ఆంధ్రజ్యోతి) : విశాఖలోని లయన్స్ క్యాన్సర్, జనరల్ హాస్పటల్ అభివృద్ధి కోసం లయన్ కామ్రేడ్ కొసరాజు స్వతంత్రకుమార్ తన తల్లిదండ్రులైన దివంగత కొసరాజు వెంకటేశ్వరరావు,సీతామహాలో జ్ఞాపకార్థం రూ.1,50,000 ఉదారంగా విరాళం ఇచ్చారు.గురువారం ఆస్పత్రి మేనేజింగ్ ట్రస్టీ వెలగపూడి ఉమామహేశ్వరరావును కలిసి విరాళం అందించారు. లయన్ కామ్రేడ్ కొసరాజు స్వతంత్ర్యకుమార్ సేవా తత్పరతను కొనియాడుతూ ఆస్పత్రి అభివృద్ధిలో వారి సహకారానికి ట్రస్టీ వెలగపూడి ధన్యవాదాలు తెలియజేశారు.

మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్‌లో ఏడీఆర్ఎం తనిఖీలు

విశాఖపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : విశాఖ-మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో వాల్తేరు రైల్వే అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ (ఆపరేషన్స్) కె.రామారావు ఆకస్మిక తనిఖీలు చేశారు. రైళ్లలో ఆన్‌బోర్డు హౌస్ కీపింగ్ చేపట్టే పారిశుధ్య నిర్వహణ పనులతో పాటు ప్రయాణికుల సరఫరా చేసే లినెన్ బెడ్‌షీట్స్, తలగడల పరిశుభ్రతను పరిశీలించారు.

అనంతరం ఆన్‌బోర్డు హౌస్ కీపింగ్ సిబ్బందికి కౌన్సెలింగ్ నిర్వహించి చిత్తశుద్ధితో పరిశుభ్రత పనులు నిర్వహించంతో పాటు ప్రయాణికులతో మర్యాదగా మాట్లాడాలని, అలాగే ప్రయాణికుల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని సూచించారు. విధుల నిర్వహణలో ఎంతమాత్రం నిర్లక్ష్యం వహించవద్దన్నారు.


హౌస్ కీపింగ్ సిబ్బందికి కౌన్సెలింగ్ ఇస్తున్న ఏడీఆర్ఎం రామారావు

'స్నేహ' మ్యాక్స్ శివభాగ్యారావుపై మరో కేసు నమోదు

మహారాణిపేట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : స్నేహ మ్యాక్స్ సంస్థ పేరుతో డిపాజిట్‌దారుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి, మోసం చేసిన శివభాగ్యారావుపై టూ టౌన్ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. అల్లిపురంనకు చెందిన సయ్యాది పెంటారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. శివభాగ్యారావు స్నేహ మ్యాక్స్ సొసైటీ పేరుతో పలువురి నుంచి రూ.3.13 కోట్లు డిపాజిట్లు సేకరించి, మోసం చేశారు. ఈమేరకు గోపాలపట్నం పోలీసులు బుధవారం ఉదయం ఆయన్ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

'అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ విమర్శలు'

సీతంపేట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక వైసీపీ విమర్శలు చేస్తుందని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. గురువారం ఆయన ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి లేదని, కూల్చివేతలే ఉన్నాయని చెప్పారు. తమ ప్రభుత్వంలో ఎటువంటి కక్ష సాధింపులు లేవని, ఆ పార్టీ మహిళలకు గౌరవం ఇస్తున్నామని తెలిపారు. అంబటి రాంబాబు వివరణలన్నీ అయిపోయాయని, జాగ్రత్తగా మాట్లాడాలన్నారు. మంత్రి పదవిలో పని చేసిన వ్యక్తి హుందాగా ప్రవర్తించాలని, 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు ద్వారా ఏం నేర్చుకున్నారని ఆయన ప్రశ్నించారు.

రుషికొండలో వర్చువల్ రియాల్టీ సెంటర్

... 5వ పేజీ తరువాయి

కేఫ్‌లు, ఫుడ్ కోర్టు, ఫైన్-డైనింగ్ వంటివి ఉంటాయి. వీటికి అదనంగా 3 స్టార్ సదుపాయాలతో బడ్జెట్ హోటల్ కూడా నిర్మిస్తారని చైర్మన్ ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్‌లు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ కూడా ఇచ్చినట్టు తెలిపారు. మూడేళ్లలో పూర్తి చేయాలనే గడువుతో ఈ ప్రాజెక్టు చేపడుతున్నామని, ఇది విశాఖపట్నం ప్రజలకు, పర్యాటకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

ప్రజలకు చేరువగా పంచాయతీరాజ్ సేవలు

... 5వ పేజీ తరువాయి

ద్వారా గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఇతర పథకాల అమలుపై పర్యవేక్షణకు మరింత వెసులుబాటు కలుగుతుందన్నారు. ఈ సంస్కరణల వల్ల పంచాయతీరాజ్ విభాగంలో ఎప్పుడు లేని విధంగా వేల సంఖ్యలో పదోన్నతులు లభించాయన్నారు. దీంతో వారంతా ఉత్సాహంతో ప్రజలకు సేవచేసే అవకాశం లభించిందన్నారు. విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవ తీసుకుని పంచాయతీరాజ్‌లో పెనుమార్పులు తీసుకువచ్చారని, దీనివల్ల ఉద్యోగులకు అనేక ప్రయోజనాలు లభించాయన్నారు. కొత్తగా ఏర్పాటుచేసిన డీడీవో వ్యవస్థ వల్ల పది వేల మంది ఉద్యోగులు/అధికారులకు పదోన్నతులు లభించాయన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో రాజ్‌కుమార్, విశాఖ డీడీవో ఉషారాణి, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాసరావు, ఇతర అధికారులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు మెగా పేరెంట్, టీచర్ మీటింగ్

... 5వ పేజీ తరువాయి

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్, సభ్యులు, దాతలు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారు. తొలుత ప్రధానోపాధ్యాయుడు పాఠశాల ప్రగతి నివేదిక సమర్పిస్తారు. విలువలతో కూడిన విద్యపై ఇద్దరు, ముగ్గురు విద్యార్థులతో నీతి కథలు, పద్యాలు చెప్పిస్తారు. అనంతరం తల్లిదండ్రులకు ఏమైనా సందేహాలుంటే నివృత్తి చేసుకోవచ్చు. ఈ సందర్భంగా ప్రతి పాఠశాలలో సైన్స్ క్రీడా పరికరాలలు, లైబ్రరీ పుస్తకాలు, విద్యార్థులు తయారుచేసిన చార్టులతో ఎగ్జిబిషన్ ఏర్పాటుచేస్తారు. అనంతరం మధ్యాహ్న భోజనం అందించడంతో కార్యక్రమం ముగుస్తుంది. పేరెంట్, టీచర్ సమావేశాల నిర్వహణపై అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఇప్పటికే తల్లిదండ్రులు, దాతలు, పాఠశాల పరిధిలో ప్రజాప్రతినిధులు, అభివృద్ధికమిటీల ప్రతినిధులకు సమాచారం అందించామన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు హాజరై పిల్లల పురోగతిని తెలుసుకోవాలని, అప్పుడే వారంతా మంచి పౌరులుగా ఎదుగుతారని అన్నారు.

కాంట్రాక్టర్లతో అండర్ స్టాండింగ్!

... 5వ పేజీ తరువాయి

ఏమిటని స్టాండింగ్ కమిటీ సభ్యులు కొంతమంది...అధికారులను ప్రశ్నించినట్టు తెలిసింది. ఆయా అధికారులు సంబంధిత కాంట్రాక్టర్లను పిలిచి 'మీ అంశాలను స్టాండింగ్ కమిటీ ఆమోదానికి పెట్టాం. అక్కడ ఆమోదం పొందాలంటే స్టాండింగ్ కమిటీ సభ్యులను కలిసి మాట్లాడుకోండి' అని సూచించినట్టు సమాచారం. దీంతో ఆయా కాంట్రాక్టర్లు ప్రస్తుత స్టాండింగ్ కమిటీ వ్యవహారాలను చక్కబెట్టడంలో కీలకంగా వ్యవహరిస్తున్న ఒక సభ్యుడితోపాటు మరో సభ్యురాలి భర్తను కలిసి తమ అంశాలను కమిటీ సమావేశంలో ఆమోదించాలని కోరారు. దీనికి స్టాండింగ్ కమిటీ సభ్యుడు, మరో సభ్యురాలి భర్త తమకు 12 శాతం కమీషన్ ఇవ్వాలని డిమాండ్ చేసినట్టు కొందరు కాంట్రాక్టర్లు చెబుతున్నారు. గత సమావేశంలో పది శాతం కమీషన్ ఉండేది కదా?...అని సంబంధిత కాంట్రాక్టర్లు ప్రశ్నించగా, మరో మూడు నెలల్లో తమ పదవీకాలం అయిపోతుందని, స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో తాము ఒక్కొక్కరం రూ.ఐదేసి లక్షలు ఖర్చుపెట్టామని, ఆ డబ్బులు తిరిగి రాబట్టుకోకపోతే ఎలా?...అని ఎదురు ప్రశ్నించినట్టు ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ఇప్పుడు తాము తిరస్కరిస్తే మరో రెండు నెలల వరకు అజెండాలోకి రాదని పరోక్షంగా బెదిరించడంతో ఆయా కాంట్రాక్టర్లు 12 శాతం కమీషన్ ఇచ్చేందుకు అంగీకరించినట్టు తెలిసింది. యోగాంధ్ర కోసం రోడ్లు, ఫుట్‌పాత్‌ల మరమ్మతు పనులు చేసిన కాంట్రాక్టర్ ఒకరికి రూ.1.2 కోట్లు బిల్లు చెల్లించాల్సి ఉండడంతో...అతని వద్ద స్టాండింగ్ కమిటీ సభ్యురాలి భర్త రూ.14 లక్షలు తీసుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. స్టాండింగ్ కమిటీలోని 257 అంశాల అజెండాకు సంబంధించి గురువారం నాటికి రూ.15 లక్షలు వసూలుకాగా, శుక్రవారం నాటికి మరో రూ.పది లక్షలు వరకు వసూలవుతుందని సభ్యులు అంచనా వేస్తున్నట్టు కార్పొరేటర్లు కొందరు చెబుతున్నారు. ఇదికాకుండా జీవీఎంసీలో కీలక ప్రజా ప్రతినిధి పేరుతో ప్రైవేటు వ్యక్తి ఒకరు అదనంగా వసూళ్లకు పాల్పడుతున్నట్టు కాంట్రాక్టర్లు గగ్గోలుపెడుతున్నారు. స్టాండింగ్ కమిటీ పేరుతో 12 శాతం కమీషన్ తీసుకున్నారని చెబితే, దాంతో తమకు సంబంధం లేదని సమాధానం అంటున్నారని, బిల్లులు రాకపోతే వడ్డీల భారం పెరిగిపోతుంది కాబట్టి, ఎందుకొచ్చిన తలనొప్పి అనే భావనతో అడిగినంత ఇచ్చేస్తున్నామని కాంట్రాక్టర్లు వాపోతున్నారు.

ఉక్కుకు తొలగని చిక్కులు

... 5వ పేజీ తరువాయి

తీవ్ర జాప్యం చేయడం వల్ల ప్లాంటుకు నష్టం జరుగుతోంది. తాము చెప్పిన మాట వినడం లేదని అత్యంత ముఖ్యమైన అధికారులను సైతం యాజమాన్యం సస్పెండ్ చేసి పక్కన పెడుతోంది. అర్హత, అనుభవం లేని వారికి బ్లాస్ట్ ఫర్నేస్ వంటి కీలక విభాగాలు అప్పగిస్తోంది.

కల్పించుకోవాలని కోరుతున్న ఎమ్మెల్యే

ప్లాంటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా జోక్యం చేసుకోవాలని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అసెంబ్లీలోనే కోరారు. డబ్బులు అయితే ఇప్పించగలం కానీ, రోజువారీ వ్యవహారాలు యాజమాన్యమే చూసుకోవాలని, ఉద్యోగులు దానికి సహకరించాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మొదట్లో సూచించారు. కానీ ప్రస్తుత యాజమాన్యం...ప్రజా ప్రతినిధుల సూచనలు పరిగణనలోకి తీసుకోకుండా నచ్చినట్టు వ్యవహరిస్తుండడంతో ఇబ్బందులు అధికమయ్యాయి. ఎంపీ చెప్పినా, ఎమ్మెల్యే చెప్పినా కాంట్రాక్టు వర్కర్ల తొలగింపు ప్రక్రియ ఆగడం లేదు. నిర్వాసితులను సైతం పక్కన పెడుతున్నారు. ఈ నేపథ్యంలో విశాఖ ఎంపీ శ్రీభరత్ బుధవారం కేంద్ర ఉక్కు శాఖ మంత్రిని ఢిల్లీలో కలిసి స్టీల్ ప్లాంటులో నిర్ణయాలు వేగవంతంగా తీసుకొని, అమలు చేయడానికి పూర్తిస్థాయి సీఎండీని నియమించాలని కోరడం గమనార్హం. ప్రస్తుతం ఇన్‌చార్జి సీఎండీగా ఉన్న సక్సేనా పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగిసిపోతుంది. ఇక్కడే కొనసాగడానికి ఆయన యత్నిస్తున్నట్టు సమాచారం. అది సరైన నిర్ణయం కాబోదని, ఆయనను మార్చడంతో పాటు ఖాళీగా ఉన్న డైరెక్టర్ పోస్టులను కూడా భర్తీచేయాలని ఇక్కడి బీజేపీ నాయకులు కూడా కేంద్రాన్ని కోరడం విశేషం.

కేంద్ర మంత్రి పర్యటన రద్దు

ఉత్తరాంధ్రలోని ఫెర్రో అల్లాయిస్ కంపెనీల ప్రతినిధులతో నోవాటెల్ హోటల్‌లో గురువారం ఒక సమావేశాన్ని ఎంఓఐఎల్ సీఎండీ హోదాలో సక్సేనా నిర్వహించాలని అనుకున్నారు. దీనికి కేంద్ర ఉక్కు శాఖా మంత్రి కుమారస్వామిని ఆహ్వానించారు. అయితే ఏ కారణాలతోనే మంత్రి రాలేదు. దాంతో సమావేశం రద్దయినట్టు తెలిసింది. దీనిపై అధికారులు పెదవి విప్పడం లేదు.

అందుబాటులోకి ఐదు సౌకర్యం సెంటర్లు

డాబాగార్డెన్స్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : దక్షిణ నియోజకవర్గం జోన్ 4 పరిధిలోని 28 నుంచి 39వ వార్డులకు చెందిన ప్రజల కోసం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు కొత్తగా ఐదు సౌకర్యం సెంటర్లు ఏర్పాటు చేసినట్టు జోన్ 4 కమిషనర్ మల్లయ్యనాయుడు తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 28వ వార్డు దసపల్లా హిల్స్ సచివాలయం, 32వ వార్డు అల్లిపురం, 37వ వార్డు నేవల్ క్యాంటీన్, 36వ వార్డు రంగిరీజు వీధి, 39వ వార్డు మౌలాలి పంజా సచివాలయాల్లో ఈ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

స్క్రబ్ టైఫస్‌పై అవగాహన సదస్సు

మహారాణిపేట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రాణాంతకం కాదని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు సాయి సునీల్ కిశోర్ అన్నారు. గురువారం కేజీహెచ్ డౌన్‌లో ఉన్న మెడికవర్ తల్లి, పిల్లల ఆస్పత్రిలో స్క్రబ్ టైఫస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధిని బుష్ టైఫస్ అని కూడా అంటారని, మూడు నెలల్లో 11 మంది పిల్లలకు చికిత్స అందించినట్టు తెలిపారు. చలి జ్వరం, దద్దురులు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రతించాలన్నారు.

నిత్యాన్న ప్రసాద పథకానికి రూ. లక్ష విరాళం

సింహాచలం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్న ప్రసాద పథకానికి గాజువాక ప్రాంతానికి చెందిన డా. జె. రమణ ప్రసాద్ రూ. లక్ష విరాళంగా సమర్పించారు. విరాళాన్ని చెక్ రూపంలో దేవస్థానం అన్నప్రసాద విభాగం పర్యవేక్షణాధికారి పాలూరి నరసింగరావుకు గురువారం ఆయన అందజేశారు.

జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగంపై సమీక్ష

డాబాగార్డెన్స్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో ఇంనీరింగ్ విభాగంపై ఏడీసీ ఎస్ఎస్ వర్మ, చీఫ్ ఇంజనీర్ సత్యనారాయణరాజు, పర్యవేక్షక ఇంజనీర్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పబ్లిక్ వర్క్స్, మెకానికల్ పనులు, తాగునీటి సరఫరా తదితర వాటిపై సుదీర్ఘంగా చర్చించి కొన్ని సూచనలు చేశారు. నగరంలో ప్రధాన రహదారులకు అదనంగా స్పీడ్ బ్రేకర్లు వేస్తున్నారని, సేఫ్టీ కమిటీ నిర్ణయం మేరకే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే 15వ ఆర్థిక సంఘానికి సంబంధించి ఎంత కేటాయింపు జరిగింది ? ఎంత ఖర్చు చేశారు ? ఎంత విడుదల కావాల్సి ఉందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. పీజీఆర్ఎస్‌లో రోడ్లపై గుంతలు, కాలువలు, తాగునీటి సరఫరా విభాగంపై అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం బీచ్ రోడ్డును ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు చేపట్టనున్న ప్రాజెక్టుల గురించి ప్రజెంటేషన్ తిలకించారు. ఈ సమావేశంలో పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ కేతన్ గార్గ్

స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు మద్దతుగా సీఐటీయూ ఆందోళన

మహారాణిపేట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరుగుతున్న అవినీతిపై న్యాయ విచారణ జరపాలని, కార్మికులకు పూర్తిస్థాయిలో జీతాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు మద్దతుగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు గురువారం జగదాంబ జంక్షన్‌లో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీటూ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ నరసింగరావు మాట్లాడుతూ చట్ట ప్రకారం ప్రతి సెక్టార్‌కు సొంత గనులు కేటాయించాలి, కానీ విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు ఎందుకు కేటాయించడం లేదో కేంద్రం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ నాణ్యతను దెబ్బ తీయాలని సీఎండీ కుట్ర చేస్తున్నారని, అందుకే నాసిరకం ఉత్పత్తి ఇస్తున్నారని విమర్శించారు. కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఉత్పత్తితో ముడి పెట్టి జీతాల్లో కోత విధిస్తున్నారని తెలిపారు, ఇప్పటికే పది వేల మంది కార్మికులను తొలగించారని, మిగిలిన వారు కూడా రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. వీటన్నింటికి కేంద్ర ఉక్కు శాఖా మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జగ్గు నాయుడు, ఆర్‌కేఎస్‌వీ కుమార్, లోకనాథం, పి. మణి, సుబ్బారావు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న సీఐటీయూ నాయకులు

సామూహిక వ్రతాలు


వ్రతంలో పాల్గొన్న దంపతులు

మహారాణిపేట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఇసుకకొండలో ఉన్న రమా సత్యనారాయణస్వామి ఆలయంలో మార్గశిర పౌర్ణమి పురస్కరించుకుని గురువారం సామూహిక వ్రతాలు నిర్వహించారు. తొలుత స్వామి, అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు జరిపారు. అనంతరం వ్రతాలు చేశారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈఓ రాజగోపాలరెడ్డి భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టారు.

త్వరలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి ఎన్నిక

మహారాణిపేట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి ఎన్నిక త్వరలో జరగనున్నట్టు ఏఐ సీసీ అధికార ప్రతినిధి సునీల్ అహీరా తెలిపారు. గురువారం ఆయన నగరంలోని పార్టీ కార్యాలయంలో విలేకరు లతో మాట్లాడారు. అధ్యక్ష పదవికి 18 మంది దరఖాస్తు చేసుకోగా 5 మందిని తుది దశకు ఎంపిక చేశామన్నారు.

భక్తుల సేవలో కనకమహాలక్ష్మి బ్యాంకు


మజ్జిగ, చిల్లర నాణేలను పంపిణీ చేస్తున్న బ్యాంక్ సిబ్బంది

మహారాణిపేట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : వన్‌టౌన్‌లో ఉన్న కనక మహాలక్ష్మీ అమ్మవారి ఆలయానికి వచ్చిన భక్తులకు కనక మహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ సిబ్బంది గురువారం మజ్జిగ, చిల్లర నాణేలు పంపిణీ చేశారు. వన్‌టౌన్ టౌన్ కొత్త రోడ్డు ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేసిన కనక మహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. బ్రాంచ్ మేనేజర్ కె. విశ్వనాథం, డిప్యూటీ మేనేజర్ జె. శంకర్, సిబ్బంది స్వయంగా భక్తులకు మజ్జిగ అందించారు. అలాగే చుట్టు పక్కల ఉన్న వ్యాపారులు రూ. 5, రూ. 10, రూ. 20 చిల్లర నాణేలను రూ. 35 వేలు వరకు తీసుకున్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అగనంపూడి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పెదముషిడివాడ 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్వహణ, జంగిల్ క్లియరెన్స్ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ ఎస్. రామకృష్ణ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఈ- మర్రిపాలెం, గొన్నవానిపాలెం, ఫార్మాసిటీ పునరావాస కాలనీ, వినాయకనగర్ ప్రాంతాల ప్రజలు సమకరించాలని కోరారు.

యునిక్ పాఠశాలలో గ్రీన్ ఉత్సవ్

పెందుర్తి, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): పెందుర్తిలో ఆదిత్యనగర్‌లో ఉన్న యునిక్ ఆంగ్ల పాఠశాలలో బుధవారం గ్రీన్ ఉత్సవ్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ కోనేటి ఆదినారాయణ పర్యవేక్షణలో కిండర్ గార్డెన్ విద్యార్థులు పర్యావరణ సమతుల్యతపై ఆకుపచ్చని వస్త్రధారణ, పరికరాలతో అవగాహన కల్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమలో యునిక్ పాఠశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వైభవంగా దత్త జయంతి


దత్తాత్రేయుడు

కూర్మన్నపాలెం డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి):జీవీఎంసీ 86వ వార్డు శాతవాహన నగర్ సాయినాథుని ఆలయంలో దత్తాత్రేయ జయంతి గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడి సమక్షంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ చేపట్టారు. సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య స్వామివారి ఊరేగింపు సాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

అగనంపూడిలో..

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు అగనంపూడి షిర్డీసాయి బాబా ఆలయంలో సేవా సమితి ఆధ్వర్యంలో గురు దత్త జయంతి వేడుకలు గురువారం ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తు లు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం సేవా సమితి ఆధ్వర్యంలో అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఎన్.ఎ.డి.జంక్షన్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 90వ వార్డు బుచ్చిరాజుపాలెం రెడ్డి వీధి, గొల్లవీధుల్లో రూ.48.70 లక్షల కార్పొరేషన్ నిధులతో రహదారులు, కాలువల పనులకు కార్పొరేటర్ బొమ్మిడి రమణ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు పేర్కొన్నారు. వార్డులో అనేక ప్రాంతాల్లో రహదారులు నిర్మించి దాదాపు 15 నుంచి 20 ఏళ్ల గడిచిపోయాయని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **ఆంధ్రా కింగ్ తాలూకా** : శరత్, మెలోడి, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీ కన్య (గాజువాక), ఎస్.వి.సి. లిఖిత (శ్రీహరిపురం),
- **ప్రేమంటే** : సంగమ్, కామేశ్వరి (మద్దిలపాలెం), శ్రీవెంకటేశ్వర-1, ఎస్.వి.సి. గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి).
- **12ఎ రైల్వే కాలని** : లీలామహల్, రామ, నటరాజ్ (పెందుర్తి). మిని మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ),
- **కాంత** :
- **రాజు వెడ్స్ రాంబాయి / మఫ్టీపోలీసు** : జగదాంబ
- **శిసు / రాజు వెడ్స్ రాంబాయి** : శారదా
- **పాంచ్‌మినార్ / ఇట్లు మీ ఎదవ** : రమాదేవి
- **ది గర్ల్ ఫ్రండ్** :శ్రీకన్య కిన్నెర (మద్దిలపాలెం), నటరాజ్-2 (పెందుర్తి).

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 40, వంకాయలు (తెలుపు) 42, వంకాయలు (నలుపు) 60, గుత్తి/రవి వంకాయలు 54, బెండకాయలు 58, పచ్చిమిర్చి 40, బజ్జి పకోడి మిర్చి 52, కాకరకాయలు 46, బీరకాయలు 44, ఆనపకాయ 24, కాలీఫ్లవర్ 32, క్యాబేజి 20, క్యారెట్ 56, దొండకాయలు 30, బంగాళదుంపలు 18, అరటికాయ (పె) 7, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది) 62, బరబాటి 44, ముల్లంగి 30, నిమ్మకాయలు (కిలో) 50, బద్ద చిక్కుడు 40, దోస కాయలు 22, పొటల్స్ 54, వెల్లుల్లి (పెద్దవి) 64, కొబ్బరికాయ (పెద్దది) 35, బీట్‌రూట్ 42, బీన్స్ (పెన్సిల్) 54, కీరదోస 22, కాప్సికమ్ 68, పొట్లకాయ (పెద్దది) 26, చేమదుంపలు 26, చిలగడదుంపలు 32, కంద దుంప 50, దేముడు చిక్కుడు 56, గోరు చిక్కుడు 50, కూర పెండలం 38, పనసపొట్టు 200, కొండఉసిరి 70, కరివేపాకు (కిలో) 70, కొత్తిమీర (పెద్దకట్ట) 25, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 80, క్రపెండలం 20, మామిడి అల్లం 64, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 70.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	640
విజయనగరం	644
శ్రీకాకుళం	644

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	118
లైవ్ ధర	138
విత్ స్కిన్	246
స్కిన్‌లెస్	256

స్టీల్‌ప్లాంటును సెయిల్‌లో విలీనం చేయండి

- గాజువాక ఎమ్మలే పల్లా శ్రీనివాసరావుకు టీఎన్‌టీయూసీ నాయకుల వినతి



గాజువాక ఎమ్మెల్యే పల్లాకు వినతి పత్రం అందజేస్తున్న కార్మిక నాయకులు

గాజువాక, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు స్టీల్ టీఎన్‌టీయూసీ నా యకులు గురువారం వినతి పత్రం అందజేశారు. కార్మిక చట్టాలను ఉల్లంఘించి ఉక్కు ఉద్యోగులకు ఉత్పత్తి ఆధారిత వేతనాలు ఇచ్చారని, ఈ విషయంలో తగు చర్యలు తీసుకుని, పూర్తి వేతనాలు ఇచ్చే దిశగా కృషి చేయాలని కోరారు. ప్లాంట్ కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు నేటి వరకు పూర్తి స్థాయిలో ఉపాధి కల్పించలేదని, దీంతో నిర్వాసితులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల తొలగించిన కాంట్రాక్టు కార్మికుల్లో అధికంగా నిర్వాసితులే ఉన్నారని, వారికి తిరిగి ఉపాధి కల్పించే విధంగా కృషి చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్మిక నాయకులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

అగనంపూడి: జీవీఎంసీ 79వ వార్డు శ్రీనివాసనగర్‌కు చెందిన గవర వెంకటలక్ష్మి అనే మహిళకు ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధిలో భాగంగా రూ.1.75 లక్షలు మంజూరయ్యాయి. ఈమేరకు ఈ చెక్కును ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు బాధిత కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరు పేదలకు రాష్ట్రం ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఇన్‌చార్జి ప్రసాదుల శ్రీనివాసరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

క్రీడాభివృద్ధికి అధిక ప్రాధాన్యం

అక్కిరెడ్డిపాలెం: రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధితో పాటు క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్య ఇస్తోందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌లో కోకో, టెన్నిస్, షటిల్, డ్రాయింగ్ పోటీల్లో విజయం సాధించిన అక్కిరెడ్డిపాలెం హైస్కూల్ విద్యార్థులను ఆయన గురువారం గాజువాక పార్టీ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ చూపి రాష్ట్రానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా బస్‌షెల్టర్లు

- షెల్టర్‌కు 100 మీటర్ల దూరంలో ఆగుతున్న బస్సులు
- ముందు చూపు లేకుండా నిర్మించారని అధికారులపై విమర్శలు
- పెందుర్తి పాత పీహెచ్‌సీ వద్ద బస్సులు ఆపాలని విజ్ఞప్తి


ప్రయాణికులు లేకపోవడంతో ఖాళీ ఉన్న బస్‌షెల్టర్


బస్సు కోసం హైవేపై వేచి ఉన్న ప్రయాణికులు

అగనంపూడి, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి అగనంపూడి డొంకాడ, ఆర్టీవో కార్యాలయాల వద్ద నిర్మించిన బస్‌షెల్టర్లు నిరపయోగంగా మారాయి. ఎంపీ నిధులు వెచ్చించి ఆరేళ్ల క్రితం వీటిని నిర్మించారు. అధికారులు ముందు చూపు లేకుండా బస్టాప్‌లను దూరంగా నిర్మించారు. ఇప్పుడు అవి నిరుపయోగంగా మారాయి. ప్రజా దనం వృథా చేశారని స్థానికులు మండిపడుతున్నారు. బస్సుల కోసం ఎండలోనే వేచి ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని వాపోతున్నారు. ముఖ్యంగా డొంకాడ కాలనీ బస్టాప్ దగ్గర నిర్మించాల్సిన షెల్టర్‌ను సమారు 100 మీటర్ల దూరంగా ఏర్పాటు చేశారు. దీంతో ప్రయాణికులకు ఉపయోగం లేకుండాపోయింది. ప్రస్తుతం ఈ షెల్టరు యాచకులకు నిలయంగా మారింది. ఊరికి దూరంగా షెల్టర్ ఉండడంతో బస్సులను అక్కడ నిలపడం లేదు. దీంతో షెల్టర్ ఉన్నా ప్రయోజనం లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు.

బస్టాప్‌లకు దూరంగా షెల్టర్లు



ప్రయాణికుల కోసం ఎంపీ నిధులు వెచ్చించి ఆరేళ్ల క్రితం అగనంపూడి కూడలి, డొంకాడ, ఆర్టీవో కార్యాలయం సమీపంలో మూడు బస్ షెల్టర్లు నిర్మించారు. ప్రధాన కూడలిలో తప్ప మిగిలిన రెండు చోట్ల ఏర్పాటు చేసిన షెల్టర్లు ఎందుకూ పనికి రాకుండా ఉన్నాయి. బస్టాప్‌లకు దూరంగా ఈ షెల్టర్లు ఉండడంతో ప్రయాణికులు అక్కడికి వెళ్లడం లేదు. అధికారులు తమకు నచ్చినట్లు వీటిని ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఇవి నిరుపయోగంగా మారాయి.

-అండిబోయిన మంగరాజు, పినమడక

పాత పీహెచ్‌సీ వద్ద బస్సులు ఆపరూ!

పెందుర్తి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక పాత పీహెచ్‌సీ కూడలి వద్ద ఆర్టీసీ బస్సులు ఆపకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఈ ఆస్పత్రి కూడలి సమీపంలో అనేక కాలనీలు, విద్యా సంస్థలు ఉన్నాయి. ప్రశాంతినగర్, పులగాలిపాలెం, నగరవానిపాలెం ఇలా పలు కాలనీలకు ప్రధాన రహదారి మార్గం ఈ కూడలి నుంచే రాకపోకలు సాగించాలి. పెందుర్తి, పులగాలిపాలెం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు కూడా ఈ రహదారిలోనే రాకపోకలు సాగిస్తుంటారు. ఇక్కడ రిక్వెస్ట్ బస్టాప్ ఉన్నా బస్సులు ఆపకపోవడంతో ఆర్టీసీ అధికారుల వైఖరిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ బస్టాప్ ఉన్నా నగరం నుంచి వచ్చిన సిటీ బస్సులు ఆపకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాత పీహెచ్‌సీ సమీపంలో ఉన్న కాలనీల్లో జనాభా ఎక్కువ ఉండడంతో ఈ ప్రాంతంలో బస్సులను ఆపాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి ఈ కూడలిలో బస్సులు ఆగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పార్టీలకు అతీతంగా ఆదుకుంటున్నాం

- పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు


చెక్కు అందజేస్తున్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

మల్కాపురం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి ద్వారా అనేక మందిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటోందని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో పలుచోట్ల బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులను గురువారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య పరంగా ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం పార్టీలకు అతీతంగా సహాయనిధిని అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

'సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలి'

ఉక్కుటౌన్‌షిప్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలని స్టీల్‌ప్లాంట్ జీఎం ఎం.మధుసూదనరావు అన్నారు. ప్లాంట్ సీడబ్ల్యూసీలో నిర్వహించిన చేనేత వస్త్ర ప్రదర్శనను ఆయన గురువారం ప్రారంభించారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడి దేశీయ సంస్కృతిని విస్మరిస్తున్నారని అన్నారు. ప్రాచీన కళలు, చేనేత కళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉక్కు గుర్తింపు యూనియన్ ప్రతినిధలు పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమమే పార్టీ పరమావధి

- కార్పొరేటర్ బొండా జగన్

కూర్మన్నపాలెం,డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తల సంక్షేమమే పరమావధిగా పార్టీ భావిస్తోందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్ అన్నారు. 87 వార్డు వడ్లపూడిలో గవర వీధికి చెందని టీడీపీ కార్యకర్త కాండ్రేకుల శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందు తున్నారు. ఈ నేపథ్యంలో ఆ కుటుంబానికి సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.41వేలు చెక్కును గురువారం ఆయన అందజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా తోడుంటానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు.

7న పోర్టు స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాఖపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): విశాఖ పోర్టు స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని శివాజీ పార్కు వేదికగా ఈనెల 7న నిర్వహించనున్నారు. ఈ మేరకు పూర్వవిద్యార్థుల సంక్షేమ సంఘం ఏర్పాట్లు చేస్తోంది. ఈ పాఠశాలలో చదివి అంతర్జాతీయ క్రీడాకారిణిగా ఎదిగిన జ్యోతియర్రాజీ స్నేహితులను కలుసుకునేందుకు వస్తున్నారని సంఘం అధ్యక్షుడు నాగనబోయిన నాగేశ్వరరావు, కార్యదర్శి ఆర్.అనిల్‌కుమార్ తెలిపారు.

బాలాజీ దివ్యక్షేత్రంలో పల్లకి సేవ

అక్కిరెడ్డిపాలెం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మార్గశిర మాసం పౌర్ణమి సందర్భంగా షీలానగర్‌లోని బాలాజీ దివ్యక్షేత్రలో గురువారం నిర్వహించిన శ్రీవారి పల్లకి సేవ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గురువారం ఉదయం శ్రీవారిని వేదపండితులు పంచామృతాలతో అభిషేకించారు. సాయంత్రం శ్రీవారిని పల్లకిపై ఊరేగించారు.

ఆర్గానిక్ ఉత్పత్తులతో ఆరోగ్యం

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్
- ఏయూలో ఆర్గానిక్ మేళా ప్రారంభం


ఆర్గానిక్ ఉత్పత్తులను పరిశీలిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

మద్దిలపాలెం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): సంపూర్ణ ఆరోగ్యానికి ఆర్గానిక్ ఉత్పత్తులు మేలు చేస్తాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఆర్గానిక్ మేళాను గురువారం ఆయన ప్రారంభించారు. దీనిని ఏపీ వ్యవసాయ, ఉద్యానవన శాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, వారాహి ఫెడరేషన్, హలో వైజాగ్, టెర్రస్‌గార్డెన్ గ్రూప్‌లు, గ్రీన్ క్లైమేట్, అగ్రి డీఎన్‌ఏ వెంచర్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ప్రకృతి ఆధారంగా పండే పంటలు ఆరోగ్యానికి మేలు చేస్తాయన్నారు. ప్రతి ఒక్కరు మిద్దె తోటలు పెంచాలని పిలుపునిచ్చారు. రైతు సాధికారిత సంస్థ ఉత్తరాంధ్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబూరావునాయుడు మాట్లాడుతూ తమ సంస్థ ప్రకృతి ఆధారంగా పంటలు పండించడానికి రైతులతో కలిసి పనిచేస్తోందన్నారు. మేళాలో ఏర్పాటు చేసిన కట్టిగానుగ, బుద్ధుడు, అల్లూరి సీతారామరాజు, బిర్సా ముండా విగ్రహాలు, పుంగనూరు ఆవులు, కుమ్మరి సారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గరిజనుల థింసా నృత్యం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ రమణమూర్తి, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పేరి రామకృష్ణ, భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ కార్యదర్శి జలగం కుమారస్వామి, నిర్వాహకులు దాట్ల సుబ్రహ్మణ్యవర్మ, జేవీ రత్నం, రైతులు పాల్గొన్నారు.

'గీత కులాల అభివృద్ధికి ఐక్యత అవసరం'


వనసమారాధన పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాశ్

ఎంవీపీ కాలనీ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : గీత కులాల అభివృద్ధి కోసం అంతా ఐక్యంగా కలిసి ముందుకు సాగాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్ పిలుపునిచ్చారు. ఎంవీపీ కాలనీలోని గురువారం వీఎమ్మార్డీఏ కల్యాణ మండపంలో విశాఖ అర్బన్ గీత కులాల సంఘం ఏర్పాటు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 శాతం గీత కులాల వారు ఉన్నారని, అయితే మరింత ఐక్యత కోసం అందరూ కలసి నడవాల్సిన అవసరం ఉందన్నారు. జనవరి నాలుగున ముడసర్లోవలో నిర్వహించనున్న గీత కులాల వన సమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంత్రి సుభాశ్ విడుదల చేశారు. కార్యక్రమంలో కార్పొరేటరు అప్పారి శ్రీవిద్య, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో కణితి విద్యార్థులకు పతకాలు


హ్యాండ్‌బాల్, జూడో పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులు

కూర్మన్నపాలెం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గత నెల సత్యసాయి జిల్లా బిగిచెర్లలో జరిగిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి అండర్-19 జూడో పోటీల్లో కణితి జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి క్రెప్రేమ్ సాగర్ 90 ప్లస్ విభాగంలో, 6వ తరగతి చదువుతున్న మోహిని కుమారి 36 ప్లస్ విభాగంలో కాంస్య పతకాలు సాధించారు. అలాగే అన్నమయ్య జిల్లా కలికిరిలో జరిగిన 69వ స్కూల్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయిల అండర్-14 బాలురు, బాలికల హ్యాండ్‌బాల్ పోటీల్లో 9వ తరగతి చదువుతున్న ఎస్. వినయ్, 8వ తరగతి చదువుతున్న ఎస్.ఫణీంద్ర ద్వితీయ స్థానంలో పతకాలు సాధించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం నరసింగరావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్రీడల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులను జాతీయ క్రీడాకారులగా తీర్చిదిద్దుతున్న వ్యాయామ ఉపాధ్యాయులు నారాయణరావు, దాసు, శారదలను అభినందించారు. కార్యక్రమలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'విలువలతో కూడిన విద్యతోనే ప్రయోజనాలు'

ఉక్కుటౌన్‌షిప్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): విలువలతో కూడిన విద్యతోనే ప్రయోజనాలు ఉన్నాయని స్టీల్‌ప్లాంట్ డీపాల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనీస్‌మ్యాథ్యూ అన్నారు. పాఠశాలలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యతోపాటు ఇతర అంశాలూ ముఖ్యమన్నారు. తమ పాఠశాలలో చదివిన వారు నేడు ప్రపంచ వ్యాప్తంగా స్థిరపడ్డారన్నారు. అదే విధంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేయడంలో పాఠశాల ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌కు వినతి పత్రం అందజేస్తున్న నిర్వాసితులు

న్యాయం చేయండి : ఉక్కు నిర్వాసితులు

గాజువాక/ఆటోనగర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆర్ కార్డులు ఉండి కాంట్రాక్టు కార్మికులుగా పని చేస్తున్న వేల మంది ఉక్కు నిర్వాసితులను తొలగించి యాజమాన్యం తీవ్ర అన్యాయం చేసిందని, తమకు న్యాయం చేయాలని ఉక్కు నిర్వాసితులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఉక్కు కర్మాగారం కోసం చవకగా భూములిస్తే, ఆర్ కార్డులు కలిగి ఉండి సుమారు 8 వేల మందికి నేటి వరకూ న్యాయం చేయలేదని, తమకు అన్యాయం చేయడంతో రోడ్డున పడ్డామని, న్యాయం చేయాలని వినతిలో భాగంగా వారు కోరారు. స్పందించిన మాధవ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నిర్వాసితుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గాజువాక బీజేపీ ఇన్‌చార్జి కరణం రెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో మాధవ్‌ను కలిసిన వారిలో పలువురు నిర్వాసితులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా సీఐటీయూ

ఉక్కుటౌన్‌షిప్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కుల సాధన, వాటిని అమలు పరిచే విధంగా చర్యలు తీసుకోవడంలో సీఐటీయూ కీలకపాత్ర పోషిస్తుందని స్టీల్ జోన్ సీఐటీయూ అధ్యక్షుడు వీవీ.రమణ అన్నారు. ఈ నెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖలో జరగనున్న అఖిల భారత మహాసభల పోస్టర్‌ను గురువారం ఆయన ఉక్కునగరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ 1970కి ముందు కార్మిక వర్గంపై దాడులు జరిగిన సమయంలో కామ్రేడ్ బీటీ.రమాదేవ్ నాయకత్వంలో యూనియన్ ఆవిర్భవించిందన్నారు. నేడు కార్మిక వర్గానికి ఏ సమస్య వచ్చినా సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. జనవరి 4న ఆర్కే బీచ్‌లో జరగనున్న బహిరంగ సభలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

జోనల్ కార్యాలయాన్ని త్వరగా అందుబాటులోకి తీసుకురావాలి

- జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్


జోనల్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

అగనంపూడి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జోన్- 9 కార్యాలయాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సూచించారు. జోనల్ కార్యాలయానికి కేటాయించిన స్థానిక రాజీవ్ గాంధీ కల్యాణమండపాన్ని ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. మెట్ల మార్గంలో వర్షపునీరు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే భవనం మొత్తం ఎలాంటి మరమ్మతులు ఉన్నా వెంటనే పూర్తి చేయాలని, పెయింటింగ్ పనులు కూడా చేపట్టాలన్నారు. డిసెంబరు 15 నాటికి కార్యాలయంలో విభాగాల వారీగా ఫర్నిచర్, కంప్యూటర్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. జోన్ కార్యాయాన్ని త్వరగా పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శేషాద్రి, కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లపై అవగాహన

ఆటోనగర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆటోనగర్ వాసీవాలో బుధవారం రాత్రి స్మార్ట్ మీటర్లపై ఏపీఈపీడీసీఎల్ అధికారులు పారిశ్రామిక వేత్తలకు అవగాహ కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఈ శ్యామ్‌బాబు, డైరెక్టర్ ఆపరేషన్స్ సూర్య ప్రకాశ్, వాసీవా అధ్యక్షుడు సజ్జా పాండురంగ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లపై ఎవరూ అపోహలు పడొద్దన్నారు. నూతన స్మార్ట్ ఎనర్జీ మీటర్ల లక్షణాలు, వాటి వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. అనంతరం పారిశ్రామిక వేత్తలు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేశాక గతంలో కంటే ఎక్కువ బిల్లులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్లపై పూర్తి స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించిన తరువాత ఏర్పాటు చేస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అనంతరం పారిశ్రామిక వేత్తలకు పలు సలహాలు, సూచనలు అందించారు. అధికారులు చెప్పిన సూచనలకు పారిశ్రామిక వేత్తలు సంతృప్తి చెందలేదు. మరోసారి అవగాహ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కర్యాక్రమంలో వాసీవా ప్రతినిధులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ తప్పనిసరి

- ప్రాంతీయ ఆస్పత్రి సూపరింటెండెంట్ గోపీకృష్ణ

అగనంపూడి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): 'డిస్ట్రిక్ట్ మెంటల్ హెల్త్ ప్రోగ్రామ్ (డీఎంహెచ్‌పీ)' కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాంతీయ ఆస్పత్రిలో మానసిక ఆరోగ్యంపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోపీకృష్ణ మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు ఉంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రోగులు మానసికంగా ధృడంగా ఉండాలని సూచించారు. అన్ని రకాల జబ్బులకు వైద్యం అందుబాటులో ఉందన్నారు. ప్రతి మంగళ, గురువారాల్లో ప్రాంతీయ ఆస్పత్రిలో మానసిక వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. అనంతరం డీఎంహెచ్‌పీ సిబ్బంది మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. మరిన్ని వివరాలకు 14416 హెల్ప్‌లైన్‌కు సంప్రదించాలని కోరారు.

'హయ్యర్ పెన్షన్‌కు మరో అవకాశం కల్పించాలి'

ఉక్కుటౌన్‌షిప్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఉక్కు ఉద్యోగులకు హయ్యర్ పెన్షన్‌కు మరో అవకాశం కల్పించాలని, గ్రాడ్యూటీని సెయిల్‌తో సమానంగా రూ.25 లక్షలకు పెంచాలని కేంద్ర కార్మిక శాఖ సహాయమంత్రి శోభా కరాండ్లేకు ఢిల్లీలో ఉక్కు అధికారుల సంఘం ప్రతినిధులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంత మంది ఈపీఎఫ్‌వో ఇచ్చిన డిమాండ్ లెటర్‌లో ఎంత మేర పెన్షన్ వస్తుంది, ఎప్పుడు వస్తుందనే అంశాలమీద క్లారిటీ లేకపోవడం వల్ల, సకాలంలో నగదు సమకూర్చుకోలేక ఈ విధంగా సుమారు 1100 మందికి హయ్యర్ పెన్షన్ అందలేదన్నారు. అదే విధంగా స్టీల్ ప్లాంట్‌లో ఉత్పత్తి ఆధారిత వేతనాలు ఇచ్చారని, ఈ పద్ధతిని మార్చాలని కోరారు. వేతనాలు సరిగ్గా ఇవ్వకపోవడం వల్ల ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు

వినియోగంలోకి మంచినీటి బోరు

మల్కాపురం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 60వ వార్డు అశోక్‌నగర్‌లో మరమ్మతులకు గురైన మంచినీటి బోరును గురువారం తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చారు. స్థానిక గౌరీసేవా సంఘం అధ్యక్షుడు శరగడం పత్నీరావు చొరవతో ఈ మంచినీటి బోరును వినియోగంలోకి తీసుకుని వావడంతో పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

విద్యార్థులను దత్తత తీసుకోవడం అభినందనీయం

- గాజువాక జోనల్ కమిషనర్ బీఆర్ఎస్ శేషాద్రి

పెదగంట్యాడ, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): అమెరికాలో స్థిరపడి స్వదేశంలోని విద్యారంగానికి అనేక సేవలందిస్తున్న షేక్ చాంద్ పాష సేవలు అభినందనీయమని గాజువాక జోనల్ కమిషనర్ బీఆర్ఎస్ శేషాద్రి అన్నారు. 'బిగ్‌హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్' స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా నడుపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థులను దత్తత తీసుకుని, వారికి ప్రతినెల అవసమయ్యే వస్తువులు అందజేస్తున్నారని ఇది గొప్ప విషయమన్నారు. సంస్థ సమకూర్చిన ఉన్ని వస్త్రాలను దత్తత విద్యార్థులకు జోనల్ కమిషనర్ అందజేశారు. బిగ్‌హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ రెండు తెలుగురాష్ట్రాల్లోని 42 పాఠశాలల్లో అనేక మంది విద్యార్థులను దత్తత తీసుకుందని హెచ్‌ఎం రాచకొండ శ్రీనివాస్ అన్నారు. ఈ ప్రాజెక్టు 20 సంవత్సరాల పాటు కొనసాగుతుందని ప్రాజెక్టు డైరెక్టర్ షేక్ బాబ్జీ అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అగనంపూడి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పెదముషిడివాడ 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్వహణ, జంగిల్ క్లియరెన్స్ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ ఎస్. రామకృష్ణ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఈ- మర్రిపాలెం, గొన్నవానిపాలెం, ఫార్మాసిటీ పునరావాస కాలనీ, వినాయకనగర్ ప్రాంతాల ప్రజలు సమకరించాలని కోరారు.

యునిక్ పాఠశాలలో గ్రీన్ ఉత్సవ్

పెందుర్తి, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): పెందుర్తిలో ఆదిత్యనగర్‌లో ఉన్న యునిక్ ఆంగ్ల పాఠశాలలో బుధవారం గ్రీన్ ఉత్సవ్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ కోనేటి ఆదినారాయణ పర్యవేక్షణలో కిండర్ గార్డెన్ విద్యార్థులు పర్యావరణ సమతుల్యతపై ఆకుపచ్చని వస్త్రధారణ, పరికరాలతో అవగాహన కల్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమలో యునిక్ పాఠశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వైభవంగా దత్త జయంతి


దత్తాత్రేయుడు

కూర్మన్నపాలెం డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి):జీవీఎంసీ 86వ వార్డు శాతవాహన నగర్ సాయినాథుని ఆలయంలో దత్తాత్రేయ జయంతి గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడి సమక్షంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ చేపట్టారు. సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య స్వామివారి ఊరేగింపు సాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

అగనంపూడిలో..

అగనంపూడి: జీవీఎంసీ 85వ వార్డు అగనంపూడి షిర్డీసాయి బాబా ఆలయంలో సేవా సమితి ఆధ్వర్యంలో గురు దత్త జయంతి వేడుకలు గురువారం ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్త లు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం సేవా సమితి ఆధ్వర్యంలో అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఎన్.ఎ.డి.జంక్షన్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 90వ వార్డు బుచ్చిరాజుపాలెం రెడ్డి వీధి, గొల్లవీధుల్లో రూ.48.70 లక్షల కార్పొరేషన్ నిధులతో రహదారులు, కాలువల పనులకు కార్పొరేటర్ బొమ్మిడి రమణ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు పేర్కొన్నారు. వార్డులో అనేక ప్రాంతాల్లో రహదారులు నిర్మించి దాదాపు 15 నుంచి 20 ఏళ్ల గడిచిపోయాయని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **ఆంధ్రా కింగ్ తాలూకా** : శరత్, మెలోడి, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీ కన్య (గాజువాక), ఎస్.వి.సి. లిఖిత (శ్రీహరిపురం).
- **ప్రేమంటే** : సంగమ్, కామేశ్వరి (మద్దిలపాలెం), శ్రీవెంకటేశ్వర-1, ఎస్.వి.సి. గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి).
- **12ఎ రైల్వే కాలని** : లీలామహల్, రామ, నటరాజ్ (పెందుర్తి). మిని మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ).
- **కాంత** :
- **రాజు వెడ్స్ రాంబాయి / మఫ్టీపోలీసు** : జగదాంబ
- **శిసు / రాజు వెడ్స్ రాంబాయి** : శారదా
- **పాంచ్‌మినార్ / ఇట్లు మీ ఎదవ** : రమాదేవి
- **ది గర్ల్ ఫ్రండ్** :శ్రీకన్య, కిన్నెర (మద్దిలపాలెం), నటరాజ్-2 (పెందుర్తి).

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 18, టమాటా 40, వంకాయలు (తెలుపు) 42, వంకాయలు (నలుపు) 60, గుత్తి/రవి వంకాయలు 54, బెండకాయలు 58, పచ్చిమిర్చి 40, బజ్జి పకోడి మిర్చి 52, కాకరకాయలు 46, బీరకాయలు 44, ఆనపకాయ 24, కాలీఫ్లవర్ 32, క్యాబేజి 20, క్యారెట్ 56, దొండకాయలు 30, బంగాళదుంపలు 18, అరటికాయ (పె) 7, మునక్కాడలు (కిలో) 90, అల్లం (పాతది) 62, బరబాటి 44, ముల్లంగి 30, నిమ్మకాయలు (కిలో) 50, బద్ద చిక్కుడు 40, దోస కాయలు 22, పోటల్స్ 54, వెల్లుల్లి (పెద్దవి) 64, కొబ్బరికాయ (పెద్దది) 35, బీట్‌రూట్ 42, బీన్స్ (పెన్సిల్) 54, కీరదోస 22, కాప్సికమ్ 68, పొట్లకాయ (పెద్దది) 26, చేమదుంపలు 26, చిలగడదుంపలు 32, కంద దుంప 50, దేముడు చిక్కుడు 56, గోరు చిక్కుడు 50, కూర పెండలం 38, పనసపొట్టు 200, కొండఉసిరి 70, కరివేపాకు (కిలో) 70, కొత్తిమీర (పెద్దకట్ట) 25, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాల కూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 80, కర్రపెండలం 20, మామిడి అల్లం 64, బొప్పాయి 34, జామకాయలు (కిలో) 70.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	640
విజయనగరం	644
శ్రీకాకుళం	644

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	118
లైవ్ ధర	138
విత్ స్కిన్	246
స్కిన్‌లెస్	256

నిరుపయోగంగా బస్‌షెల్టర్లు

- షెల్టర్‌కు 100 మీటర్ల దూరంలో ఆగుతున్న బస్సులు
- ముందు చూపు లేకుండా నిర్మించారని అధికారులపై విమర్శలు
- పెందుర్తి పాత పీహెచ్‌సీ వద్ద బస్సులు ఆపాలని విజ్ఞప్తి



ప్రయాణికులు లేకపోవడంతో ఖాళీ ఉన్న బస్‌షెల్టర్


బస్సు కోసం హైవేపై వేచి ఉన్న ప్రయాణికులు

అగనంపూడి, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి అగనంపూడి డొంకాడ, ఆర్టీవో కార్యాలయాల వద్ద నిర్మించిన బస్‌షెల్టర్లు నిరుపయోగంగా మారాయి. ఎంపీ నిధులు వెచ్చించి ఆరేళ్ల క్రితం వీటిని నిర్మించారు. అధికారులు ముందు చూపు లేకుండా బస్టాప్‌లను దూరంగా నిర్మించారు. ఇప్పుడు అవి నిరుపయోగంగా మారాయి. ప్రజా దనం వృథా చేశారని స్థానికులు మండిపడుతున్నారు. బస్సుల కోసం ఎండలోనే వేచి ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని వాపోతున్నారు. ముఖ్యంగా డొంకాడ కాలనీ బస్టాప్ దగ్గర నిర్మించాల్సిన షెల్టర్‌ను సమారు 100 మీటర్ల దూరంగా ఏర్పాటు చేశారు. దీంతో ప్రయాణికులకు ఉపయోగం లేకుండాపోయింది. ప్రస్తుతం ఈ షెల్టరు యాచకులకు నిలయంగా మారింది. ఊరికి దూరంగా షెల్టర్ ఉండడంతో బస్సులను అక్కడ నిలపడం లేదు. దీంతో షెల్టర్ ఉన్నా ప్రయోజనం లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు.

బస్టాప్‌లకు దూరంగా షెల్టర్లు



ప్రయాణికుల కోసం ఎంపీ నిధులు వెచ్చించి ఆరేళ్ల క్రితం అగనంపూడి కూడలి, డొంకాడ, ఆర్టీవో కార్యాలయం సమీపంలో మూడు బస్ షెల్టర్లు నిర్మించారు. ప్రధాన కూడలిలో తప్ప మిగిలిన రెండు చోట్ల ఏర్పాటు చేసిన షెల్టర్లు ఎందుకూ పనికి రాకుండా ఉన్నాయి. బస్టాప్‌లకు దూరంగా ఈ షెల్టర్లు ఉండడంతో ప్రయాణికులు అక్కడికి వెళ్లడం లేదు. అధికారులు తమకు నచ్చినట్లు వీటిని ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఇవి నిరుపయోగంగా మారాయి.

-అండిబోయిన మంగరాజు, పినమడక

పాత పీహెచ్‌సీ వద్ద బస్సులు ఆపరూ!

పెందుర్తి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): స్థానిక పాత పీహెచ్‌సీ కూడలి వద్ద ఆర్టీసీ బస్సులు ఆపకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఈ ఆస్పత్రి కూడలి సమీపంలో అనేక కాలనీలు, విద్యా సంస్థలు ఉన్నాయి. ప్రశాంతినగర్, పులగాలిపాలెం, నగరవానిపాలెం ఇలా పలు కాలనీలకు ప్రధాన రహదారి మార్గం ఈ కూడలి నుంచే రాకపోకలు సాగించాలి. పెందుర్తి, పులగాలిపాలెం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు కూడా ఈ రహదారిలోనే రాకపోకలు సాగిస్తుంటారు. ఇక్కడ రిక్వెస్ట్ బస్టాప్ ఉన్నా బస్సులు ఆపకపోవడంతో ఆర్టీసీ అధికారుల వైఖరిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ బస్టాప్ ఉన్నా నగరం నుంచి వచ్చిన సిటీ బస్సులు ఆపకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాత పీహెచ్‌సీ సమీపంలో ఉన్న కాలనీల్లో జనాభా ఎక్కువ ఉండడంతో ఈ ప్రాంతంలో బస్సులను ఆపాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి ఈ కూడలిలో బస్సులు ఆగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

స్టీల్‌ప్లాంటును సెయిల్‌లో విలీనం చేయండి

- గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు టీఎన్‌టీయూసీ నాయకుల వినతి



గాజువాక ఎమ్మెల్యే పల్లాకు వినతి పత్రం అందజేస్తున్న కార్మిక నాయకులు

గాజువాక, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు స్టీల్ టీఎన్‌టీయూసీ నా యకులు గురువారం వినతి పత్రం అందజేశారు. కార్మిక చట్టాలను ఉల్లంఘించి ఉక్కు ఉద్యోగులకు ఉత్పత్తి ఆధారిత వేతనాలు ఇచ్చారని, ఈ విషయంలో తగు చర్యలు తీసుకుని, పూర్తి వేతనాలు ఇచ్చే దిశగా కృషి చేయాలని కోరారు. ప్లాంట్ కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు నేటి వరకు పూర్తి స్థాయిలో ఉపాధి కల్పించలేదని, దీంతో నిర్వాసితులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల తొలగించిన కాంట్రాక్టు కార్మికుల్లో అధికంగా నిర్వాసితులే ఉన్నారని, వారికి తిరిగి ఉపాధి కల్పించే విధంగా కృషి చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్మిక నాయకులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

అగనంపూడి: జీవీఎంసీ 79వ వార్డు శ్రీనివాసనగర్‌కు చెందిన గవర వెంకటలక్ష్మి అనే మహిళకు ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధిలో భాగంగా రూ.1.75 లక్షలు మంజూరయ్యాయి. ఈమేరకు ఈ చెక్కును ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు బాధిత కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరు పేదలకు రాష్ట్రం ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఇన్‌చార్జి ప్రసాదుల శ్రీనివాసరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

క్రీడాభివృద్ధికి అధిక ప్రాధాన్యం

అక్కిరెడ్డిపాలెం: రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధితో పాటు క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్య ఇస్తోందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌లో కోకో, టెన్నిస్, షటిల్, డ్రాయింగ్ పోటీల్లో విజయం సాధించిన అక్కిరెడ్డిపాలెం హైస్కూల్ విద్యార్థులను ఆయన గురువారం గాజువాక పార్టీ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ చూపి రాష్ట్రానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా ఆదుకుంటున్నాం

- పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు


చెక్కు అందజేస్తున్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

మల్కాపురం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి ద్వారా అనేక మందిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటోందని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో పలుచోట్ల బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులను గురువారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య పరంగా ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం పార్టీలకు అతీతంగా సహాయనిధిని అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

'సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలి'

ఉక్కుటౌన్‌షిప్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలని స్టీల్‌ప్లాంట్ జీఎం ఎం.మధుసూదనరావు అన్నారు. ప్లాంట్ సీడబ్ల్యూసీలో నిర్వహించిన చేనేత వస్త్ర ప్రదర్శనను ఆయన గురువారం ప్రారంభించారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడి దేశీయ సంస్కృతిని విస్మరిస్తున్నారని అన్నారు. ప్రాచీన కళలు, చేనేత కళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉక్కు గుర్తింపు యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమమే పార్టీ పరమావధి

- కార్పొరేటర్ బొండా జగన్

కూర్మన్నపాలెం,డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తల సంక్షేమమే పరమావ ధిగా పార్టీ భావిస్తోందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్ అన్నారు. 87 వార్డు వడ్లపూడిలో గవర వీధికి చెందని టీడీపీ కార్యకర్త కాండ్రేకుల శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందు తున్నారు. ఈ నేపథ్యంలో ఆ కుటుంబానికి సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.41వేలు చెక్కును గురువారం ఆయన అందజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా తోడుంటానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు.

7న పోర్టు స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాఖపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): విశాఖ పోర్టు స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని శివాజీ పార్కు వేదికగా ఈనెల 7న నిర్వహించనున్నారు. ఈ మేరకు పూర్వవిద్యార్థుల సంక్షేమ సంఘం ఏర్పాట్లు చేస్తోంది. ఈ పాఠశాలలో చదివి అంతర్జాతీయ క్రీడాకారిణిగా ఎదిగిన జ్యోతియర్రాజీ స్నేహితులను కలుసుకునేందుకు వస్తున్నారని సంఘం అధ్యక్షుడు నాగనబోయిన నాగేశ్వరరావు, కార్యదర్శి ఆర్.అనిల్‌కుమార్ తెలిపారు.

బాలాజీ దివ్యక్షేత్రంలో పల్లకి సేవ

అక్కిరెడ్డిపాలెం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మార్గశిర మాసం పౌర్ణమి సంద ర్భంగా షీలానగర్‌లోని బాలాజీ దివ్యక్షేత్రంలో గురువారం నిర్వహించిన శ్రీవారి పల్లకి సేవ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గురువారం ఉదయం శ్రీవారిని వేదపండితులు పంచామృతాలతో అభిషేకించారు. సాయంత్రం శ్రీవారిని పల్లకిపై ఊరేగించారు.

ఆర్గానిక్ ఉత్పత్తులతో ఆరోగ్యం

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్
- ఏయూలో ఆర్గానిక్ మేళా ప్రారంభం


ఆర్గానిక్ ఉత్పత్తులను పరిశీలిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

మద్దిలపాలెం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): సంపూర్ణ ఆరోగ్యానికి ఆర్గానిక్ ఉత్పత్తులు మేలు చేస్తాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఆర్గానిక్ మేళాను గురువారం ఆయన ప్రారంభించారు. దీనిని ఏపీ వ్యవసాయ, ఉద్యానవన శాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, వారాహి ఫెడరేషన్, హలో వైజాగ్, టెర్రస్‌గార్డెన్ గ్రూప్‌లు, గ్రీన్ క్లైమేట్, అగ్రి డీఎన్‌ఏ వెంచర్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ప్రకృతి ఆధారంగా పండే పంటలు ఆరోగ్యానికి మేలు చేస్తాయన్నారు. ప్రతి ఒక్కరు మిద్దె తోటలు పెంచాలని పిలుపునిచ్చారు. రైతు సాధికారిత సంస్థ ఉత్తరాంధ్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబూరావునాయుడు మాట్లాడుతూ తమ సంస్థ ప్రకృతి ఆధారంగా పంటలు పండించడానికి రైతులతో కలిసి పనిచేస్తోందన్నారు. మేళాలో ఏర్పాటు చేసిన కట్టెగానుగ, బుద్ధుడు, అల్లూరి సీతారామరాజు, బిర్సా ముండా విగ్రహాలు, పుంగపూరు ఆవులు, కుమ్మరి సారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గిరిజనుల థింసా నృత్యం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ రమణమూర్తి, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పేరి రామకృష్ణ, భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ కార్యదర్శి జలగం కుమారస్వామి, నిర్వాహకులు దాట్ల సుబ్రహ్మణ్యవర్మ, జేవీ రత్నం, రైతులు పాల్గొన్నారు.

'గీత కులాల అభివృద్ధికి ఐక్యత అవసరం'


వనసమారాధన పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

ఎంవీపీ కాలనీ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : గీత కులాల అభివృద్ధి కోసం అంతా ఐక్యంగా కలిసి ముందుకు సాగాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. ఎంవీపీ కాలనీలోని గురువారం వీఏమ్మార్డీఏ కల్యాణ మండపంలో విశాఖ అర్బన్ గీత కులాల సంఘం ఏర్పాటు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 శాతం గీత కులాల వారు ఉన్నారని, అయితే మరింత ఐక్యత కోసం అందరూ కలసి నడవాల్సిన అవసరం ఉందన్నారు. జనవరి నాలుగున ముడసర్లోవలో నిర్వహించనున్న గీత కులాల వన సమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంత్రి సుభాష్ విడుదల చేశారు. కార్యక్రమంలో కార్పొరేటరు అప్పారి శ్రీవిద్య, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో కణితి విద్యార్థులకు పతకాలు


హ్యాండ్‌బాల్, జూడో పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులు

కూర్మన్నపాలెం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గత నెల సత్యసాయి జిల్లా బిగిచెర్లలో జరిగిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి అండర్-19 జూడో పోటీల్లో కణితి జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి కె.ప్రేమ్ సాగర్ 90 ప్లస్ విభాగంలో, 6వ తరగతి చదువుతున్న మోహిని కుమారి 36 ప్లస్ విభాగంలో కాంస్య పతకాలు సాధించారు. అలాగే అన్నమయ్య జిల్లా కలికిరిలో జరిగిన 69వ స్కూల్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయిల అండర్-14 బాలురు, బాలికల హ్యాండ్‌బాల్ పోటీల్లో 9వ తరగతి చదువుతున్న ఎస్. వినయ్, 8వ తరగతి చదువుతున్న ఎస్.ఫణీంద్ర ద్వితీయ స్థానంలో పతకాలు సాధించారు. ఈ సందర్భంగా హెచ్ఎం నరసింగరావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్రీడల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులను జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న వ్యాయామ ఉపాధ్యాయులు నారాయణరావు, దాసు, శారదలను అభినందించారు. కార్యక్రమలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'విలువలతో కూడిన విద్యతోనే ప్రయోజనాలు'

ఉక్కుటౌన్‌షిప్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): విలువలతో కూడిన విద్యతోనే ప్రయోజనాలు ఉన్నాయని స్టీల్‌ప్లాంట్ డీపాల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనీస్‌మ్యాథ్యూ అన్నారు. పాఠశాలలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యతోపాటు ఇతర అంశాలూ ముఖ్యమన్నారు. తమ పాఠశాలలో చదివిన వారు నేడు ప్రపంచ వ్యాప్తంగా స్థిరపడ్డారన్నారు. అదే విధంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేయడంలో పాఠశాల ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌కు వినతి పత్రం అందజేస్తున్న నిర్వాసితులు

న్యాయం చేయండి : ఉక్కు నిర్వాసితులు

గాజువాక/ఆటోనగర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆర్ కార్డులు ఉండి కాంట్రాక్టు కార్మికులుగా పని చేస్తున్న వేల మంది ఉక్కు నిర్వాసితులను తొలగించి యాజమాన్యం తీవ్ర అన్యాయం చేసిందని, తమకు న్యాయం చేయాలని ఉక్కు నిర్వాసితులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఉక్కు కర్మాగారం కోసం చవకగా భూములిస్తే, ఆర్ కార్డులు కలిగి ఉండి సుమారు 8 వేల మందికి నేటి వరకూ న్యాయం చేయలేదని, తమకు అన్యాయం చేయడంతో రోడ్డున పడ్డామని, న్యాయం చేయాలని వినతిలో భాగంగా వారు కోరారు. స్పందించిన మాధవ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నిర్వాసితుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గాజువాక బీజేపీ ఇన్‌చార్జి కరణం రెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో మాధవ్‌ను కలిసిన వారిలో పలువురు నిర్వాసితులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా సీఐటీయూ

ఉక్కుటౌన్‌షిప్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కుల సాధన, వాటిని అమలు పరిచే విధంగా చర్యలు తీసుకోవడంలో సీఐటీయూ కీలకపాత్ర పోషిస్తుందని స్టీల్ జోన్ సీఐటీయూ అధ్యక్షుడు వీవీ.రమణ అన్నారు. ఈ నెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖలో జరగనున్న అఖిల భారత మహాసభల పోస్టర్‌ను గురువారం ఆయన ఉక్కునగరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ 1970కి ముందు కార్మిక వర్గంపై దాడులు జరిగిన సమయంలో కామ్రేడ్ బీటీ.రమాదేవ్ నాయకత్వంలో యూనియన్ ఆవిర్భవించిందన్నారు. నేడు కార్మిక వర్గానికి ఏ సమస్య వచ్చినా సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. జనవరి 4న ఆర్కే బీచ్‌లో జరగనున్న బహిరంగ సభలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

జోనల్ కార్యాలయాన్ని త్వరగా అందుబాటులోకి తీసుకురావాలి

- జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్


జోనల్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

అగనంపూడి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జోన్- 9 కార్యాలయాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సూచించారు. జోనల్ కార్యాలయానికి కేటాయించిన స్థానిక రాజీవ్ గాంధీ కల్యాణమండపాన్ని ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. మెట్ల మార్గంలో వర్షపునీరు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే భవనం మొత్తం ఎలాంటి మరమ్మతులు ఉన్నా వెంటనే పూర్తి చేయాలని, పెయింటింగ్ పనులు కూడా చేపట్టాలన్నారు. డిసెంబరు 15 నాటికి కార్యాలయంలో విభాగాల వారీగా ఫర్నిచర్, కంప్యూటర్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. జోన్ కార్యాయాన్ని త్వరగా పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శేషాద్రి, కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లపై అవగాహన

ఆటోనగర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆటోనగర్ వాసీవాలో బుధవారం రాత్రి స్మార్ట్ మీటర్లపై ఏపీఈపీడీసీఎల్ అధికారులు పారిశ్రామిక వేత్తలకు అవగాహ కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఈ శ్యామ్‌బాబు, డైరెక్టర్ ఆపరేషన్స్ సూర్య ప్రకాశ్, వాసీవా అధ్యక్షుడు సజ్జా పాండురంగ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లపై ఎవరూ అపోహలు పడొద్దన్నారు. నూతన స్మార్ట్ ఎనర్జీ మీటర్లు లక్షణాలు, వాటి వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. అనంతరం పారిశ్రామిక వేత్తలు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేశాక గతంలో కంటే ఎక్కువ బిల్లులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్లపై పూర్తి స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించిన తరువాత ఏర్పాటు చేస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అనంతరం పారిశ్రామిక వేత్తలకు పలు సలహాలు, సూచనలు అందించారు. అధికారులు చెప్పిన సూచనలుకు పారిశ్రామిక వేత్తలు సంతృప్తి చెందలేదు. మరోసారి అవగాహ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కర్యాక్రమంలో వాసీవా ప్రతినిధులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ తప్పనిసరి

- ప్రాంతీయ ఆస్పత్రి సూపరింటెండెంట్ గోపీకృష్ణ

అగనంపూడి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): 'డిస్ట్రిక్ట్ మెంటల్ హెల్త్ ప్రోగ్రామ్ (డీఎంహెచ్‌పీ)' కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాంతీయ ఆస్పత్రిలో మానసిక ఆరోగ్యంపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోపీకృష్ణ మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు ఉంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రోగులు మానసికంగా ధృడంగా ఉండాలని సూచించారు. అన్ని రకాల జబ్బులకు వైద్యం అందుబాటులో ఉందన్నారు. ప్రతి మంగళ, గురువారాల్లో ప్రాంతీయ ఆస్పత్రిలో మానసిక వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. అనంతరం డీఎంహెచ్‌పీ సిబ్బంది మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. మరిన్ని వివరాలకు 14416 హెల్ప్‌లైన్‌కు సంప్రదించాలని కోరారు.

గౌ॥ శ్రీ గంధం శ్రీనివాసరావు గార్కి జన్మదిన శుభాకాంక్షలు

ఓటమి ఎరుగని తెలుగుదేశం పార్టీ నాయకుడు గంధం

» నేడు పుట్టినరోజు వేడుకలకు సర్వం సిద్ధం

పెదగంట్యాడ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఓటమి ఎరుగని తెలుగుదేశం పార్టీ నాయకుడిగా జీవీఎంసీ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ గంధం శ్రీనివాసరావుకు వినుతికెక్కారు. గాజువాక మునిసిపాలిటీగా ఉన్న సమయంలో రెండు సార్లు కౌన్సిలర్‌గా ఎన్నికైన ఆయన జీవీఎంసీగా రూపాంతరం చెందిన తరువాత కూడా రెండు సార్లు కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. ఏ వార్డులో పోటీచేసినా ఆయనను విజయమే వరించింది. గాజువాక మునిసిపాలిటీకి మొదటిసారిగా 1995లో జరిగిన ఎన్నికల్లో 12వ వార్డు కౌన్సిలర్‌స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి ఎన్నికయ్యారు. 2000లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ భ్యర్థిగా పోటీచేసి 25వవార్డు కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. గాజువాక మునిసిపాలిటీ గ్రేటర్ విశాఖలో విలీనమైన తరువాత 2007లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి 52వ వార్డు కార్పొరేటర్‌గాను, 2021లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా 76వవార్డుకార్పొరేటర్‌గాను ఎన్నికయ్యారు. ప్రస్తుతం జీవీఎంసీ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్‌గా వ్యవహరిస్తూనే ఫ్లోర్‌లీడర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఏ వార్డుకు ప్రాతినిధ్యం వహించినా తన చాతుర్యంతో ఆవార్డును అభివృద్ధి చేస్తారని స్థానికులు నమ్ముతారు. అందుకే ఆయన వరుసగా విజయాలు సాధించారు.





భారత్‌కు కలిసివచ్చిన ఏసీఏ-వీడీసీఏ స్టేడియం

విజయాల వేదిక

- ఇప్పటివరకు పది వన్డేల్లో ఏడింట గెలుపు
- తాజాగా 11వ వన్డే మ్యాచ్‌కు ఆతిథ్యం
- 6న భారత్‌- దక్షిణాఫ్రికా మధ్య వన్డే
- అత్యధిక పరుగులు, సెంచరీల బ్యాటర్‌ విరాట్‌ కోహ్లీ
- అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన రోహిత్‌ శర్మ
- అత్యధిక జట్టు స్కోరు, విజయాల శాతం భారత్‌దే
- అత్యల్ప స్కోరు చేసిన న్యూజిలాండ్‌

విశాఖపట్నం, స్పోర్ట్స్‌, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పీఎంపాలెంలోని ఏసీఏ వీడీసీఏ స్టేడియం భారత్‌కు విజయాల వేదికగా నిలిచింది. ఇక్కడ ఇప్పటివరకు పది అంతర్జాతీయ వన్డే మ్యాచ్‌లకు ఆతిథ్యమివ్వగా ఏడు మ్యాచ్‌లలో భారత్‌ విజయశిఖరాలను అందుకోగా, ఒకటి టైగా ముగిసింది. కేవలం రెండు మ్యాచ్‌లలోనే పరాజయం చవిచూసింది. తాజాగా ఈనెల 6న భారత్‌, దక్షిణాఫ్రికా మధ్య 11వ వన్డే మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. ఈ స్టేడియం అందుబాటులోకి వచ్చిన తర్వాత ఏప్రిల్‌ 5, 2005లో భారత్‌-పాకిస్థాన్‌ మధ్య తొలి వన్డే జరిగింది. చివరిగా మార్చి 19, 2023న భారత్‌-ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్‌ నిర్వహించారు. సుమారు రెండేళ్ల తర్వాత అంతర్జాతీయ వన్డే మ్యాచ్‌ జరగనున్న నేపథ్యంలో క్రీడాభిమానుల్లో ఆసక్తి పెరిగింది. విరాట్‌, రోహిత్‌ వంటి అభిమాన క్రికెటర్లు మరోసారి విశాఖలో ఆడనుండడంతో మరింత ఉత్సుకతతో ఎదురుచూస్తున్నారు.



కోహ్లీ రికార్డు

విశాఖలో ఇప్పటివరకు జరిగిన పది వన్డేల్లో ఏసీఏ వీడీసీఏ స్టేడియం పిచ్‌పై అత్యధిక పరుగులు, వ్యక్తిగత స్కోరు, సెంచరీలు సాధించిన రికార్డు విరాట్‌ కోహ్లీ పేరిట ఉంది. 2010 నుంచి 2023 వరకు ఇక్కడ ఏడు వన్డేలు ఆడిన విరాట్‌, ఏడు ఇన్నింగ్స్‌లలో 587 పరుగులు సాధించాడు. వీటిలో మూడు సెంచరీలు, రెండు అర్ధ సెంచరీలున్నాయి. అలాగే వ్యక్తిగత అత్యధిక స్కోరులో కూడా ప్రతిభ చూపాడు. అక్టోబరు 24, 2018లో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో అజేయ సెంచరీ (157నాటౌట్‌) వ్యక్తిగత అత్యధిక స్కోరు నమోదుచేసిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు.

రోహిత్‌ అత్యధిక వ్యక్తిగత స్కోరు

ఈ పిచ్‌పై అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన రికార్డు రోహిత్‌ శర్మ పేరిట ఉంది. డిసెంబరు 18, 2019న వెస్టిండీస్‌తో జరిగిన వన్డేలో చేసిన భారీ సెంచరీ (159) రికార్డుగా నిలిచింది. కాగా 2011 నుంచి 2023 వరకు ఏడు మ్యాచ్‌లు ఆడిన రోహిత్‌ శర్మ...ఏడు ఇన్నింగ్స్‌లలో 355 పరుగులు సాధించి కోహ్లీ తర్వాత రెండోస్థానంలో నిలిచాడు. ఇక వ్యక్తిగత అత్యధిక స్కోరు చేసిన వారిలో మహేందర్‌ సింగ్‌ ధోనీ (148) మూడో స్థానంలో ఉన్నాడు. ఏప్రిల్‌ 5, 2005లో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ధోనీ ఈ ఘనత సాధించాడు.

ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో ఇప్పటివరకు జరిగిన వన్డేలు...ఫలితాలు

తేది	తలపడిన జట్లు	గెలిచిన జట్టు
ఏప్రిల్‌ 5, 2005	భారత్‌-పాకిస్థాన్‌	భారత్‌
ఫిబ్రవరి 17, 2007	భారత్‌-శ్రీలంక	భారత్‌
అక్టోబరు 20, 2010	భారత్‌-ఆస్ట్రేలియా	భారత్‌
డిసెంబరు 2, 2011	భారత్‌-వెస్టిండీస్‌	భారత్‌
నవంబరు 24, 2013	భారత్‌-వెస్టిండీస్‌	వెస్టిండీస్‌
అక్టోబరు 29, 201	భారత్‌-న్యూజిలాండ్‌	భారత్‌
డిసెంబరు 17, 2017	భారత్‌-శ్రీలంక	భారత్‌
అక్టోబరు 24, 2018	భారత్‌-వెస్టిండీస్‌	టై
డిసెంబరు 18, 2019	భారత్‌-వెస్టిండీస్‌	భారత్‌
మార్చి 19, 2023	భారత్‌-ఆస్ట్రేలియా	ఆస్ట్రేలియా



అత్యధిక స్కోరు భారత్‌దే

ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో ఇప్పటివరకు జరిగిన పది వన్డేలలో అత్యధిక స్కోరు నమోదు చేసిన జట్టు భారత్‌ కావడం విశేషం. డిసెంబరు 18, 2019న వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్లకు 387 పరుగులు చేసి రికార్డు నెలకొల్పింది. ఈ మ్యాచ్‌లో రోహిత్‌ శర్మ భారీ సెంచరీ (159), కేఎల్‌ రాహుల్‌ సెంచరీ (102), శ్రియాస్‌ అయ్యర్‌ అర్ధ సెంచరీ (53) చేశారు. అలాగే ఏప్రిల్‌ 5, 2005న పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో నిర్ణీత 50 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 356 పరుగులు చేసి క్రీడాభిమానులకు క్రికెట్‌ విందునందించింది. ఈ మ్యాచ్‌లో ధోనీ భారీ సెంచరీ (148), వీరేంద్ర సెహ్వాగ్‌ (74), రాహుల్‌ ద్రావిడ్‌ (52) హాఫ్‌ సెంచరీలు చేశారు.

న్యూజిలాండ్‌ పేరిట అత్యల్ప స్కోరు

భారత్‌తో అక్టోబరు 29, 2016న జరిగిన వన్డేలో న్యూజిలాండ్‌ 23.1 ఓవర్లలో కేవలం 79 పరుగులకు కుప్పకూలి ఈ స్టేడియంలో అత్యల్ప స్కోరు నమోదు చేసిన జట్టుగా నిలిచింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌ చేసిన భారత్‌ నిర్ణీత 50 ఓవర్లలో ఆరు వికెట్లకు 269 పరుగులు చేయగా.... న్యూజిలాండ్‌ 79 పరుగులకు ఆలౌటై 190 పరుగుల భారీ తేడాతో ఘోర పరాజయం పాలైంది. భారత్‌ బౌలర్‌ అమిత్‌మిశ్రా ఐదు వికెట్లు పడగొట్టాడు.

క్రికెటర్లు వచ్చేశారు!

పీఎం పాలెంలోని ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో తలపడనున్న భారత్‌, దక్షిణాఫ్రికా ఆటగాళ్లు గురువారం నగరానికి చేరుకున్నారు. భారత్‌ జట్టులో విరాట్‌ కోహ్లీ, రోహిత్‌ శర్మ, కేఎల్‌ రాహుల్‌, యశశ్వి జైస్వాల్‌, రుతురాజ్‌ గైక్వాడ్‌, వాషింగ్టన్‌ సుందర్‌, రవీంద్ర జడేజా, హర్షిత్‌ రాణా, కులదీప్‌ యాదవ్‌, అర్షదీప్‌ సింగ్‌, ప్రసిద్‌ కృష్ణ, రిషబ్‌ పంత్‌, నితీష్‌కుమార్‌రెడ్డి, ధ్రువ్‌, తిలక్‌ వర్మ, కోచ్‌ గౌతమ్‌ గంభీర్‌ ఉన్నారు. దక్షిణాఫ్రికా జట్టులో మార్‌క్రమ్‌, డికాక్‌, బవుమా, మాథ్యూ బ్రిట్జికే, బ్రేవిస్‌, జోర్జి, యాన్సెన్‌, బాష్‌, మార్కో జాన్సెన్‌, కార్బిన్‌ బోస్చ్‌, కేశవ్‌ మహరాజ్‌, నంద్రే బర్గెర్‌, నిగిడి, రియాన్‌, సుబ్రయెన్‌, బార్ట్‌మేన్‌ ఉన్నారు.



విమానాశ్రయం నుంచి బయటకు వస్తున్న రిషబ్‌ పంత్‌, జడేజా, కోచ్‌ గౌతమ్‌ గంభీర్‌, హర్షిత్‌ రాణా, ప్రసిధ్‌ కృష్ణ

సైబర్‌ నేరాలపై మహిళలకు అవగాహన అవసరం



ర్యాలీలో పాల్గొన్న హోం మంత్రి అనిత, సీపీ శంఖబ్రతబాగ్చి, పోలీసు అధికారులు



బీమా సహాయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న హోం మంత్రి వంగలపూడి అనిత

- హోంమంత్రి వంగలపూడి అనిత
- బీచ్‌రోడ్డులో పోలీసుల భారీ ర్యాలీ

విశాఖపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మహిళల భద్రతకు ఆన్‌లైన్‌ నేరాల రూపంలో ముప్పు పొంచివుంద నిహోంశాఖమంత్రి వంగలపూడి అనిత ఆందోళన వ్యక్తంచేశారు. నారీ రిపోర్టు-2025లో దేశంలో మహిళలకు అత్యంత సురక్షితమైన నగరంగా విశాఖకు గుర్తింపు లభించిన నేపథ్యంలో నగర పోలీసుల ఆధ్వర్యంలో మహిళా పోలీస్‌ అధికారులు, సిబ్బంది బీచ్‌రోడ్డులో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన హోంమంత్రి అనిత కాళీమాత ఆలయం వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అక్కడి నుంచి ఏయూ కన్వెన్షన్‌ హాల్‌ వరకు ర్యాలీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన హోం మంత్రి సమాజంలో మహిళలపై దాడులు, అఘాయిత్యాలు, మోసాలు జరగకుండా శక్తిటీమ్‌లు, శక్తియాప్‌, డ్రోన్‌లు, సీసీ కెమెరాలతో నిఘా, పోలీస్‌పెట్రోలింగ్‌ ఉన్నందున భౌతికంగా ఇబ్బంది ఎదురయ్యే పరిస్థితి తగ్గిపోయిందన్నారు. ఇంటర్నెట్‌, సోషల్‌ మీడియా వినియోగంలో మహిళలు జాగ్రత్త వహించకపోతే ఇబ్బందుల్లో పడడంతోపాటు కుటుంబసభ్యులను సమస్యల్లోకి నెట్టడం ఖాయమని ఆందోళన వ్యక్తంచేశారు. ఆన్‌లైన్‌ మోసాలపై మహిళలకు అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. సీపీ మాట్లాడుతూ ఆన్‌లైన్‌ మోసాలు, ఇంటర్నెట్‌ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులు, మహిళా ఉద్యోగుల్లో అవగాహన కల్పించేందుకు వీలుగా 'నవసమాజ నిర్మాణం'పేరుతో కాలేజీలు, ఉద్యోగ సంస్థలు, కార్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని, రెట్టింపు ఇస్తామని డబ్బులు తీసుకోవడం, పార్ట్‌టైమ్‌ ఉద్యోగాల పేరుతో సైబర్‌నేరగాళ్ల మోసాలకు పాల్పడే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సీపీ హెచ్చరించారు.

పోలీసులకు బీమా తప్పనిసరి

విశాఖపట్నం: సమాజపరిరక్షణ కోసం నిరంతరం కృషిచేసే పోలీసులకు అనుకోని ఆపదల నుంచి బయటపడేందుకు బీమా తప్పనిసరనిహోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. పోలీసులు వారి కుటుంబసభ్యుల కోసం సీపీ శంఖబ్రతబాగ్చి అందుబాటులోకి తెచ్చిన 'పోలీస్‌ ఆరోగ్యబీమా' పథకంతోపాటు బీమా క్లెయిమ్‌ చేసుకునేవారికి సహాయం అందించేందుకు వీలుగా ఏర్పాటుచేసిన నిరంతర సహాయకేంద్రాన్ని ఆమె గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమిషనరేట్‌లో పనిచేసే కానిస్టేబుల్‌ నుంచి అధికారుల వరకు అందరికీ ఈ పథకం వర్తించేలా సీపీ చొరవ తీసుకోవడం అభినందనీయమన్నారు. సీపీ శంఖబ్రతబాగ్చి మాట్లాడుతూ పోలీసులు, వారి కుటుంబసభ్యులు అనారోగ్యానికి గురైనప్పుడు ఆర్థిక ఇబ్బంది ఎదుర్కొనకుండా ఈ బీమా ఎంతగానో కాపాడుతుందన్నారు. ఈ బీమా కోసం మొదటి ఏడాది ప్రీమియంను నగర పోలీస్‌ కమిషనరేట్‌ నుంచి చెల్లించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ తరహా పథకం అమలు చేయడం రాష్ట్రంలోనే ఇదే మొదటిదని సీపీ వివరించారు. అనంతరం పోలీసులకు బీమా బాండ్లను హోంమంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు మణికంఠ చందోలు, మేరీప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

కనకమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు

- పూజలు చేసిన హోం మంత్రి అనిత, దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ
- సేవకుల తీరుతో భక్తుల అసంతృప్తి

మహారాణిపేట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కనకమహాలక్ష్మి ఆలయంలో మార్గశిర రెండో గురువారం పూజలకు భక్తులు పోటెత్తారు. హోం మంత్రి వంగలపూడి అనిత అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు, ఫలాలతో పూజలు చేశారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సతీమణి శారద అమ్మవారికి హారతి ఇచ్చారు. అంతకుముందు దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌ దంపతులు అభిషేకాలు చేశారు. వారికి ఈఓ శోభారాణి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. భక్తులు అర్ధరాత్రి నుంచే అమ్మవారి దర్శనానికి క్యూలో నిల్చొన్నారు. మధ్యాహ్నానికి క్యూలైన్లు కొత్తరోడ్డు వరకు వెళ్లిపోయాయి. ఉదయం 11.30 గంటల సమయంలో ఊపిరి ఆడక ఓ భక్తురాలు స్పృహ తప్పి పడిపోవడంతో పోలీసులు, సేవకులు ఆమెను వైద్య శిబిరం వద్దకు తీసుకువెళ్లి చికిత్స అందించారు. భక్తుల కోసం తాగు నీరు, జగన్నాథ స్వామి ఆలయంలో అన్న ప్రసాదం, ఏర్పాటుచేశారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు.





ప్రత్యేక అలంకరణలో కనకమహాలక్ష్మి, అమ్మవారి దర్శనానికి బారులుతీరిన భక్తులు

సేవకుల తీరుపై విమర్శలు

భక్తులు అమ్మవారికి తమ చేతుల మీదుగా పసుపు, కుంకుమలు, క్షీరాభిషేకం చేయడం ఆనవాయితీ. గురువారం రద్దీని దృష్టిలో ఉంచుకొని అధికారులు సేవకులను ఏర్పాటు చేశారు. వారు భక్తుల నుంచి పసుపు కుంకుమలు, పాలు, గాజులు, చీర బలవంతంగా లాక్కుంటున్నారు. వాటిని అమ్మవారి మీదకు విసిరేస్తున్నారు. దాంతో గాజులు పగిలిపోతున్నాయి. చీరలు వెనక్కి ఇవ్వడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సేవకుల అతి చేష్టలతో భక్తులు అసంతృప్తితో బయటకు వస్తున్నారు. అమ్మవారి విగ్రహం చుట్టూ ఆరుగురు సేవలకు ఉన్నారు. దీంతో అమ్మ దర్శనం లభించడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రాంగణం చిన్నది కావటంతో సేవకుల సంఖ్యను తగ్గించాలని కోరుతున్నారు.

క్రైం... crime news

మహిళ మృతిపై బంధువుల ఆందోళన



ఆందోళన చేస్తున్న మృతురాలి బంధువులు

మల్కాపురం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గైనిక్‌ సమస్యతో ఈఎస్‌ఐ ఆస్పత్రిలో చేరిన మహిళ గుండెపోటుతో మృతిచెందింది. అయితే దీనికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆమె బంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. వివరాలిలా ఉన్నాయి... అనకాపల్లి జిల్లా పరవాడ మండలం బోనంగికి చెందిన భార్గవి (39) గైనిక్‌ సమస్యతో బుధవారం ఈఎస్‌ఐ ఆస్పత్రిలో చేరింది. వైద్యులు ఆమెను పరిశీలించి, గురువారం ఉదయం 10 గంటల సమయంలో శస్త్రచికిత్స చేశారు. అనంతరం అబ్జర్వేషన్‌లో భాగంగా పక్కనే ఉన్న గదిలో ఉంచారు. ఆపరేషన్‌ తరువాత ఆమె కోలుకుని, కొంతసేపు బంధువులతో మాట్లాడింది. ఇంతలోనే గుండెపోటు రావడంతో వెంటనే వైద్యులు తక్షణ వైద్యం అందించి, మెరుగైన చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో నగరంలోని ఇండస్‌ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రికి వెళ్తుండగా ఆమె మృతిచెందింది. మహిళ మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆమె బంధువులు మృతదేహంతో సహా ఈఎస్‌ఐ ఆస్పత్రికి చేరుకుని మెయిన్‌గేటు ఎదుట ఆందోళనకు దిగారు. సమాచారం మేరకు ఆస్పత్రి వద్దకు మల్కాపురం పోలీసులు చేరుకుని, ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. కాగా ఆస్పత్రిలో చేరినప్పటి నుంచి రోగి ఆరోగ్యం, అందించిన చికిత్స వివరాలను వైద్యుడు సూర్యనారాయణ మృతురాలి బంధువులకు వివరించడంతో వారు ఆందోళన విరమించారు. అయితే ఈఎస్‌ఐ పరంగా మృతురాలి కుటుంబానికి రావాల్సిన సాయం అందేలా చూడాలని కోరగా, సహకరిస్తామని వైద్యుడు హామీ ఇవ్వడంతో మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు.

బెదిరిస్తున్నారంటూ పోలీసులకు ఫిర్యాదు

గాజువాక, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): తనను ఓ వ్యక్తి బెదిరిస్తున్నాడంటూ ఏసీబీ దాడుల్లో పట్టుబడిన గాజువాక ఏఎస్‌ఓ టి.కృష్ణ భార్య కృష్ణకుమారి గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఉదయం ఎనిమిది గంటల సమయంలో తన ఇంటికి వచ్చిన కృష్ణ అసభ్య పదజాలంతో దూషించి, చంపుతానని బెదిరించాడని తెలిపింది. తమపైనా కృష్ణ అనుచిత వాఖ్యలు చేశాడని పలువురు డీలర్లు కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు. వాటిని పరిశీలించిన గాజువాక సీఐ పార్థసారధి ఫిర్యాదులో ఆధారాలు లేవని, కేసు నమోదు చేయలేదని తెలిపారు.

మోసం కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు

- ఇన్వెస్ట్‌మెంట్‌ స్కీమ్‌ పేరుతో మహిళ నుంచి రూ.1.97 కోట్లు, 75 తులాల బంగారం కాజేసిన తండ్రీ కొడుకులు

మహారాణిపేట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఇన్వెస్ట్‌మెంట్‌ స్కీమ్‌లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని మహిళను నమ్మించి ఆమె నుంచి రూ.1,97,82,000 నగదు, 75 తులాల బంగారం తీసుకొని మోసం చేసిన తండ్రీ కొడుకులను పోలీసులు అరెస్టు చేశారు. వివరాలిలా ఉన్నాయి.

వన్‌టౌన్‌ ఘోషాస్పత్రి సమీపంలో నివాసం ఉంటున్న కాండ్రేగుల రమ్యరాజు భర్త డాక్టర్‌. తమ ఇంటి సమీపంలో ఉంటున్న రిటైర్డు రైల్వే ఉద్యోగి సదరం శివ అతని కుమారుడు ప్రేమ్‌సాగర్‌ తమ వద్ద ఇన్వెస్ట్‌మెంట్‌ స్కీమ్‌ ఉందని, అధిక లాభాలు వస్తాయని ఆశ చూపించారు. పదే పదే పెట్టుబడిపెట్టేలా ఒప్పించారు. దీంతో ఆమె తన వద్ద ఉన్న రూ.1,97,82,400 డిపాజిట్‌ చేసింది. ఈ పెట్టుబడితో రూ.1.02 కోట్లు రిటర్న్స్‌ వచ్చాయని, మరింత పెట్టుబడి పెడితే ఇంకా లాభం వస్తుందని నమ్మబలికారు. అయితే తన వద్ద డబ్బు లేదని బంగారం ఉందని ఆమె చెప్పడంతో బంగారానికి బంగారం రూపంలోనే లాభాలు వస్తాయని నమ్మించారు. దీంతో ఆమె తన వద్ద ఉన్న 75 తులాల బంగారం అప్పగించింది. ఆ తరువాత వారి నుంచి స్పందన లేకపోవడంతో కొద్దికాలం తరువాత తన డబ్బు, బంగారం గురించి ఆరా తీసింది. దీనితో వారు బెదిరింపులకు దిగడంతో పాటు బ్లాక్‌మెయిల్‌ చేశారు. వాట్సాప్‌ చాటింగ్‌లతో మానసికి వేధింపులకు పాల్పడడంతో మోసపోయినట్టు గుర్తించింది. తాను ఇచ్చిన డబ్బు, బంగారానికి సంబంధించిన పూర్తి ఆధారాలతో ఈనెల ఒకటో తేదీన వన్‌టౌన్‌ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు తండ్రీ కొడుకులు సదరం శివ, ప్రేమ్‌సాగర్‌లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

నేడు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రాక


విశాఖపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మూడు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్‌ యాదవ్‌ శుక్రవారం రాత్రి నగరానికి రానున్నారు. ఆరో తేదీ ఉదయం జిల్లా కలెక్టర్‌ కార్యాలయంలో ఓటర్ల జాబితాకు సంబంధించి ఈఆర్వో, ఏఈఆర్వోలతో సమీక్షిస్తారు. ఈనెల ఏడో తేదీ ఆదివారం అల్లూరి సీతారామరాజు జిల్లాలో పోలింగ్‌ కేంద్రాలను తనిఖీ చేస్తారు. ఈనెల ఎనిమిదోతేదీన తిరిగి విజయవాడ వెళతారు.

8 నుంచి సదరన్‌ ఇండియా సైన్స్‌ ఫెయిర్‌

విశాఖపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు సదరన్‌ ఇండియా సైన్స్‌ ఫెయిర్‌ పోటీలు జరుగనున్నాయి. ఈనెల 8న పాఠశాల స్థాయి, 10న మండల స్థాయి, 12న జిల్లా స్థాయిలో పోటీలుంటాయి. సస్టైనబుల్‌ అగ్రికల్చర్‌, వేస్ట్‌ మేనేజ్‌మెంట్‌ అండ్‌ ఆల్టర్నేటివ్స్‌ టు ప్లాస్టిక్స్‌, గ్రీన్‌ఎనర్జీ,ఎమర్జింగ్‌ టెక్నాలజీస్‌, రిక్రియేషనల్‌ మేథమెటికల్‌ మోడలింగ్‌, హెల్త్‌ అండ్‌ హైజీన్‌, వాటర్‌ కన్జర్వేషన్‌ అండ్‌ మేనేజ్‌మెంట్‌ అంశాలల్లో పోటీలు ఉంటాయని జిల్లా సైన్స్‌ అధికారి పి.రాజారావు ఒక ప్రకటనలో తెలిపారు.

సంక్రాంతికి ఎన్‌ఏడీ ఆర్‌ఓబీ పూర్తిచేయాలి

- అధికారులకు వీఎంఆర్‌డీఏ కమిషనర్‌ తేజ్‌భరత్‌ ఆదేశం



ఆర్‌వోబీ మ్యాప్‌ను పరిశీలిస్తున్న తేజ్‌భరత్‌

విశాఖపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఎన్‌ఏడీ జంక్షన్‌లో ఫ్లైఓవర్‌లో భాగమైన రైల్‌ ఓవర్‌ బ్రిడ్జి(ఆర్‌ఓబీ)ని సంక్రాంతి (జనవరి 16) నాటికి పూర్తిచేయాలని వీఎంఆర్‌డీఏ మెట్రోపాలిటన్‌ కమిషనర్‌ తేజ్‌ భరత్‌ ఆదేశించారు. ఇంజనీరింగ్‌ అధికారులతో కలిసి గురువారం ఆర్‌ఓబీ పనులను పరిశీలించారు. గడువులోగా పూర్తిచేయాలని, నాణ్యతలో రాజీ పడవద్దని అధికారులకు సూచించారు. కాంట్రాక్టర్లను పిలిచి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎస్‌ఈ మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు.

క్రికెటర్‌ కరుణకుమారికి సత్కారం

- ఓపెన్‌టాప్‌ వాహనంలో ఊరేగింపు



కరుణకుమారిని సత్కరిస్తున్న కలెక్టర్‌ హరేంధిరప్రసాద్‌

విశాఖపట్నం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): అంధుల మహిళా టీ20 వరల్డ్‌ కప్‌లో భారత్‌ విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించిన మన్యం బాలిక కరుణకుమారిని గురువారం కలెక్టర్‌ ఎం.ఎన్‌.హరేంధిర ప్రసాద్‌ సత్కరించారు. వరల్డ్‌కప్‌ను గెలుచుకోవడంలో కరుణకుమారి కీలకభూమిక పోషించిందన్నారు. క్రమశిక్షణతో పెరిగి ఉన్నత స్థాయికి చేరుకుందని, అందుకు తల్లిదండ్రులు, స్కూల్‌ ప్రిన్సిపాల్‌, కోచ్‌, అధికారులు విశేషంగా కృషిచేశారని పేర్కొంటూ అభినందనలు తెలిపారు. ఎందరో విభిన్న ప్రతిభావంతులకు ఆదర్శంగా నిలిచిన కరుణకుమారి మన ప్రాంత వాసి కావడం గర్వకారణమన్నారు. అనంతరం కరుణకుమారికి రూ.లక్ష చెక్‌ను, రాష్ట్రపతి పంపిన జ్ఞాపికను కలెక్టర్‌ అందజేశారు. ప్రాక్టీస్‌ కోసం రెండు క్రికెట్‌ కిట్లు, రూ.50 వేలు అందజేశారు. ఇంకా 'క్రికెట్‌ ఫర్‌ ది బ్లైండ్‌ ఏపీ' రాష్ట్ర ప్రెసిడెంట్‌ శరత్‌ కూడా రూ.లక్ష చెక్కు అందజేశారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ ఎ.కవిత, పారా స్పోర్ట్స్‌ అసోసియేషన్‌ ప్రతినిధి పీతల్‌, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ జంక్షన్‌ నుంచి కరుణకుమారిని ఓపెన్‌టాప్‌ వాహనంలో కలెక్టరేట్‌ వరకూ ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఊరేగింపులో విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.